



# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com





సంపుటి : 19 | సంచిక : 201 | వెల : 4 | మంగళవారం 08 జూలై 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12

## భారత్, పాక్‌ను ఒకే త్రాసులో తూకం వేయలేం

• ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ



**జమ్ము కశ్మీర్, జులై 07:** జమ్ము కశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు పొరుగుదేశం పాకిస్థాన్ పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. బ్రెజిల్‌లో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీ పాల్గొని ప్రసంగించారు. పాక్ ఉగ్రవాద

మిగతావి 2లో

## రెండు మొక్కలు నాటాలి





## ప్రతి ఒక్కరూ రెండు మొక్కలు నాటాలి

● వనం పెంచితేనే మనం క్షేమంగా ఉంటాం ● వనమహోత్సవ కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,జూలై7:** ప్రతి ఒక్కరూ విధిగా రెండు మొక్కలు నాటాలని, తల్లిలా వాటిని కాపాడడం వల్ల రాష్ట్రం పచ్చదనం సంతరించుకుం టుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వనం పెంచితేనే మనం క్షేమంగా ఉండగలుగుతామని చెప్పారు. రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం బొటానికల్ గార్డెన్స్‌లో రుద్రాక్ష మొక్కనాటి వనమహోత్సవం కార్యక్రమాన్ని సిఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ రెండు మొక్కల చొప్పున నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ప్రధానంగా తల్లులు మొక్కలు నాటితే తమ పిల్లలను చూసుకున్నట్లే జాగ్రత్తగా చూసుకుంటారని చెప్పారు. పిల్లలు కూడా తమ తల్లుల పేరుమీద మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే కార్యక్రమం చేపట్టామని తెలిపారు. వెనుకబడిన తరగతులకు మహిళలను ఆర్థికంగా ఎదగడమే తమ లక్ష్యమన్నారు. మహిళలు ఆర్థికంగా రాణిస్తేనే వారికి ఇంటితోపాటు రాష్ట్రంలో, దేశంలో ప్రాధాన్యత ఉంటుందని వెల్లడించారు. వారు ఆత్మ గౌరవంతో రాణిస్తే రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలో ప్రతి తల్లి తమ ఇంట్లో రెండు మొక్కలు పెంచాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. వనం పెంచితేనే మనం క్షేమంగా ఉంటామన్నారు. తల్లులు మొక్కలు నాటితే పిల్లలను చూసుకున్నట్లే జాగ్రత్తగా సంరక్షిస్తారని చెప్పారు. పిల్లలు కూడా తమ తల్లుల పేరు మీదుగా మొక్కలు నాటి రక్షించాలని పేర్కొన్నారు. మహిళా సంఘాలతో బస్సులు కొనుగోలు చేయించి..

మిగతావి 2లో

## ట్రంప్ హెచ్చరిక..

- బ్రిక్స్ దేశాలపై 10శాతం

## అదనపు సుంకం



**వాషింగ్టన్ :జులై 07:** భారత్, చైనా, రష్యా, బ్రెజిల్ ఇతర దేశాలతో కూడిన బ్రిక్స్ వేదికపై అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ విరుచుకుపడ్డారు. బ్రిక్స్ అమెరికా వ్యతిరేకతను ప్రదర్శించింది. దీనిని పరిగణనలోకి తీసుకుంటున్నాం, ఇక బ్రిక్స్ అనుకూల దేశాలన్నింటిపైనా 10 శాతం అదనపు సుంకాలు విధిస్తామని

మిగతావి 2లో



## ఉమ్మడి జిల్లాలకు పార్టీ ఇన్‌చార్జీల నియామకం

పేర్లను ప్రకటించిన పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్

**హైదరాబాద్,జూలై7:** సంస్థాగత నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసేందుకు ఉమ్మడి జిల్లాల వారీగా ఇంఛార్జ్‌లను టీ-పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నియ మించారు. సోమవారం జిల్లా ఇంఛార్జ్‌లతో జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, టీ-పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, 10 ఉమ్మడి జిల్లాల ఇంఛార్జ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విధి విధానాలను మీనాక్షి వెల్లడించారు. త్వరలో

మిగతావి 2లో

## ఢిల్లీ పర్యటనలో బిజీగా సిఎం రేవంత్

● కేంద్రమంత్రి మన్సూఖ్‌తో భేటీ

● క్రీడా యూనివర్సిటీ తదితర అంశాలపై చర్చ



**న్యూఢిల్లీ, జులై 07:** ఢిల్లీ పర్య టనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిజీబిజీగా ఉన్నారు. కేంద్ర క్రీడలు, కార్మికశాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయతో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అభివృద్ధి అంశాలపై చర్చించారు. తెలంగాణలో క్రీడా యూనివర్సిటీ-, ఖేలో ఇండియాపై చర్చించి నట్లు- సమాచారం. తెలంగాణ వేదికగా అనేక క్రీడలు నిర్వహించాలని కేంద్ర క్రీడా శాఖ మం త్రికి వినతి చేశారు. రాష్ట్రంలో క్రీడలకు ఏ విధంగా ప్రాచుర్యం కల్పిస్తున్నా మనే విషయాన్ని తెలిపారు. క్రీడలు సంబంధించి అనేక స్టేడియ ంలతో పాటు వివిధ రకాల ఏర్పాట్లు- చేస్తున్న ట్లు- కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గతంలో కూడా పలు అంశాలపై కేంద్రమంత్రికి ముఖ్య మంత్రి పలు వినతి పత్రాలను అందజేశారు. జాతీయ, అంతర్జాతీయ క్రీడల నిర్వహణకు తెలంగాణలో మౌలికంగా వసతులు ఉన్నాయని.. అలాగే

మిగతావి 2లో

## కెసిఆర్... తెలంగాణ జాగీరా..?

☛ఎందుకీ అహంకారం అంటే బండి ప్రశ్న

☛మీడియాపై దాడి చేస్తే సహించమని హెచ్చరిక



**జగిత్యాల,జూలై7:** తెలంగాణ కేసీఆర్ జాగీరా అంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. కేసీఆర్ కొడుకు కెటిఆర్‌కు అహంకారం తగ్గలేదన్నారు. అధికారం పోయినా నిజాలు గుర్తించకుండా ఇంకా అహంకారం ప్రదర్శిస్తే కుదరదని అన్నారు. వాడు వీడు అని తిడితే కేసీఆర్ కుటు ంబం కార్లను కూడా తిరగనివ్వమన్నారు. రాధాకృష్ణ రాసింది ముమ్మాటికీ వాస్తవమని బండి సంజయ్ స్పష్టం చేశారు. ఆంధ్రజ్యోతి సంస్థలపై బీఆర్ఎస్ శ్రేణులు దాడులు చేసే అవకాశం ఉన్నట్లు వచ్చిన వార్తలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు. సోమ వారం మీడియాతో మాట్లాడుతూ.. ఆంధ్రజ్యోతి రాసిన కథనం వాస్తవమని.. అన్నా రు. తెలంగాణకు ముందు తెలంగాణ తరువాత కేసీఆర్ కుటుంబ ఆస్తులు ఎంత అని ప్రశ్నిం చారు. కేసీఆర్ కుటుంబానికి వేలకోట్ల ఆస్తులు ఎక్కడి నుంచి వచ్చాయన్నారు.

మిగతావి 2లో

## అబద్దాలతో సిఎం కాలక్షేపం

☛ఆరు గ్యారెంటీలను మరచిన ప్రభుత్వం

☛ఇటువంటి సిఎంను గతంలో ఎప్పుడూ చూడలే

☛బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్






**/హైదరాబాద్,జూలై7:** సీఎం రేవంత్ రెడ్డి అన్నీ అబద్ధాలే మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మరోమారు విమర్శించారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పారని.. అవి చేయ లేదని చెప్పారు. సోమవారం తెలంగాణ భవన్‌లో ఉమ్మడి మెదక్ జిల్లాలకు చెందిన పలు పార్టీల నేతలు.. బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డికి కోతలు సరిపోవని.. కర్రు కాల్చి వాతలు పెట్టాలన్నారు. ఆ విధంగా మీరందరూ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. గతంలో

మిగతావి 2లో

## పేదల సంక్షేమం లక్ష్యంగా పథకాలు

- పదేళ్లలో పేదలను విస్మరించిన కెసిఆర్
- సొంత ప్రయోజనాలు కాపాడుకున్న నేత
- జుక్కల్ పర్యటనలో మంత్రి కోమటిరెడ్డి



**నిజామాబాద్,జూలై7:** తెలంగాణ లో అమలు చేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శమని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.

మిగతావి 2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# భారత్, పాక్‌ను ఒకే త్రాసులో తూకం వేయలేం

(మొదటి పేజీ తరువాయి)

మద్దతుదారని, భారత్ ఉగ్రవాద బాధిత దేశమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ రెండింటినీ ఒకే త్రాసులో తూకం వేయలేమన్నారు. 'పాకిస్థాన్ ఉగ్రవాదులకు మద్దతుగా నిలుస్తోంది. భారత్ మాత్రం ఉగ్రవాద బాధితురాలిగా ఉంది. ఈ రెండింటినీ ఒకే త్రాసులో తూకం వేయలేం' అని ప్రధాని పేర్కొన్నారు. ఉగ్రవాదులకు మౌనంగా మద్దతు ఇవ్వడం కూడా ఆమోదయోగ్యం కాదని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడిని ఖండించడంలో భారతదేశానికి మద్దతుగా నిలిచిన దేశాలకు ప్రధాని కృతజ్ఞతలు తెలిపారు. **పహల్గాం ఉగ్ర దాడిని ఖండించిన బ్రిక్స్..** బ్రెజిల్‌లోని రియో డీ జెనీరలో బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు జరుగుతోంది. ఈ సదస్సుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరయ్యారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్ర దాడిని బ్రిక్స్ దేశాలు తీవ్రంగా ఖండించాయి. ఉగ్రదాడులు ఎక్కడ జరిగినా ముక్త కంఠంతో ఖండిస్తున్నామని, టెర్రరిజం ఏ రూపంలో ఉన్న వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశాయి. ఐక్యరాజ్య సమితి గుర్తించిన ఉగ్రవాదులు, ఉగ్ర సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాయి. ఈ మేరకు 'రియో డీ జెనీరో డిక్లరేషన్'ను సభ్యదేశాలు విడుదల చేశాయి.'ఏప్రిల్ 22న జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా వ్యతిరేకిస్తున్నాం. క్రాస్ బార్డర్ టెర్రరిజంతోపాటు ఉగ్రమూకలకు నిధులు అందిస్తూ, ఆశ్రయం కల్పించడాన్ని ఖండిస్తున్నారు. ఉగ్రవాదంపై పోరాటంలో కలిసికట్టుగా ముందుకు వెళ్తాం. ఐక్యరాజ్య సమితి గుర్తించిన ఉగ్రవాదులు, ఉగ్ర సంస్థల పట్ల కఠినంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం' అని అందులో పేర్కొన్నాయి. అయితే ఈ తీర్మానంలో ఎక్కడా పాకిస్థాన్ పేరు ప్రస్థావించలేదు.

# ట్రంప్ హెచ్చరిక..

(మొదటి పేజీ తరువాయి)

ట్రంప్ హెచ్చరించారు. అమెరికా వ్యతిరేకతను ప్రదర్శించే ఏ దేశంతో కలిసి తిరిగే ఏ దేశం అయినా అమెరికా వ్యతిరేక దేశంగానే భావించి తాము తగు కఠిన చర్యలు తీసుకుంటామని ట్రంప్ హెచ్చరించారు. తమ ట్రూత్ సోషల్ మీడియా ద్వారా ట్రంప్ స్పందించారు.బ్రిక్స్ సంయుక్త తీర్మానం వెలువడిన తక్షణమే ట్రంప్ తీవ్రస్థాయి స్పందన వెలుగులోకి వచ్చింది. బ్రిక్స్‌లో భారతదేశం కూడా ఉండటం, బ్రెజిల్‌లో జరిగిన సదస్సులో ప్రధాని మోడీ ఆలోచనలకు అనుగుణంగానే సంయుక్త తీర్మానం వెలువడటం, అమెరికా సుంకాల జోరును ఇందులో తప్పుపట్టడం జరిగింది. ఈ దశలో అదనపు పది శాతం టారిఫ్‌ల జాబితాలో భారతదేశం కూడా ఉంటుందా? త్వరలో కుదిరే భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందం భవిత ఏమిటనేది ఇప్పుడు కీలకం అయింది.

## ఉమ్మడి జిల్లాలకు పార్టీ ఇన్‌చార్జీల నియామకం

(మొదటి పేజీ తరువాయి)

గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కమిటీల నిర్మాణం ఉంటుందని చెప్పారు. వెంటనే రంగంలోకి దిగాలని ఏఐసీసీ ఇంఛార్జ్ ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులను టీ-పీసీసీ చీఫ్ నియమించిన విషయం తెలిసిందే. ఇప్పుడు తాజాగా ఉమ్మడి జిల్లా ఇంఛార్జ్‌లను టీ-పీసీసీ చీఫ్ ప్రకటించారు. ఉమ్మడి జిల్లాల ఇంఛార్జ్‌లుగా వంశీచంద్ రెడ్డి - ఖమ్మం, సంపత్ కుమార్ - నల్లగొండ, అడ్లూరి లక్ష్మణ్ - వరంగల్,పొన్నం ప్రభాకర్ - మెదక్, జగ్గారెడ్డి - హైదరాబాద్, కుసుమ కుమార్ - మహబూబ్‌నగర్, అనీల్ యాదవ్ - ఆదిలాబాద్, అద్దంకి దయాకర్ - కరీంనగర్, అజ్మతుల్లా హుస్సేన్ - నిజామాబాద్‌కు నియమితులయ్యారు.

# నాకు కేటాయించిన శాఖలన్నీ ఆగమైనవే

- **గత పదేళ్లలో అవినీతితో దోచుకున్నారు**
- **మంత్రి వాకిటి శ్రీహరి అసక్తికర వ్యాఖ్యలు**

**కరీంనగర్,జూలై7:** తనకు కేటాయించిన శాఖలపై మంత్రి వాకిటి శ్రీహరి ఆశ్చర్యర వ్యాఖ్యలు చేశారు. గత పదేళ్ల బిఆర్‌ఎస్ పాలనలో ఆగమైన శాఖలను తనకు ఇచ్చారని అన్నారు. ఐదు శాఖలూ ఆగమాగంగానే ఉన్నాయన్నారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. 'ఇది అదృష్టమో.. దురదృష్టమో తెలియదు. పశుసంవర్ధక శాఖ గందరగోళంగా ఉంది. యువజన సర్వీసులు ఇస్తే నేనేం చేసుకోవాలి? గొర్రెలు, బర్రెలు ఇస్తే ఏం చేసుకోవాలి?అని అన్నారు. ఈ శాఖల్లో ఎంతగా అవినీతి జరిగిందో ప్రజలకు తెలియంది కాదు. ఇప్పుడీ శాఖలను సంస్కరించాలా లేక..అభివృద్ధి చేయాలా అన్నది కూడా సమస్యగానే ఉందన్నారు. అయితే ఇవి సంస్కరించుకుంటూనే ముందుకు వెళ్లాల్సిఉందన్నారు. ఆయన ఈ వ్యాఖ్యలుచేస్తున్నప్పుడు మంత్రి పొన్నం కూడా వేదికపైనే ఉన్నారు. అంతకు ముందు కరీంనగర్‌లో క్రీడా పాఠశాలలో ఏర్పాటు- చేసిన సభలో

# ప్రతి ఒక్కరూ రెండు మొక్కలు నాటాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆర్టీసీలో అద్దెకు తీసుకున్నాం. స్వయం సహాయక సంఘాల్లో కోటి మందిని చేర్చాలని లక్ష్యం పెట్టుకున్నాం. ఒకప్పుడు సోలార్ పవర్ ప్రాజెక్టులు అంబానీ, అదానీ వంటి వారే ఏర్పాటు చేసేవారు. రాష్ట్రంలో మహిళలు ఈ ప్రాజెక్టులు ఏర్పాటు చేసే అవకాశం కల్పిస్తున్నాం. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం మహిళలను చిన్నచూపు చూసింది. ఐదేళ్ల పాటు రాష్ట్ర మంత్రివర్గంలో ఒక్క మహిళకు కూడా చోటు- ఇవ్వలేదు. రాజీవ్‌గాంధీ తెచ్చిన మహిళా రిజర్వేషన్ల బిల్లు వల్లే మహిళలు అవకాశాలు అందిపుచ్చుకుంటున్నారని అన్నారు. భవిష్యత్తులో వారికి ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చి గెలిపించే బాధ్యత కూడా తీసుకుంటామని రేవంత్‌రెడ్డి తెలిపారు. జీవ వైవిధ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని మంత్రి కొండా సురేఖ అన్నారు. మొక్కలు నాటి వాటిని రక్షిస్తేనే మానవాళికి మనుగడ ఉంటుందని చెప్పారు. దీంతో తర్వాత తరాలకు కూడా ఉపయోగం ఉంటు-ందని తెలిపారు. వన మహోత్సవాన్ని ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో మంత్రి కొండ సురేఖ, స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, నాగర్ కర్నూల్‌ఎంపీ మల్లు రవి తదితరులు పాల్గొని మొక్కలు నాటారు. యూనివర్సిటీలోని అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని ఇతర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున మహిళలను తరలించారు.

# కెసిఆర్... తెలంగాణ జాగీరా..?

(మొదటి పేజీ తరువాయి)

కేసీఆర్ కుటుంబం తెలంగాణ ఉద్యమంలో ఎన్ని లాఠీ దెబ్బలు తిన్నదంటూ కేంద్రమంత్రి ప్రశ్నల వర్షం కురిపించారు. నా కుమారుడు కాస్ట్లీ బట్టలు వేసుకుంటే కేటీ-ఆర్ ఓర్వలేక పోయారు. నా కుమారుడు స్థాయి కంటే కేటీఆర్‌ది తక్కువ స్థాయి. కేసీఆర్ ఉద్యమం చేయకపోయినా ఆంధ్రజ్యోతి రాసింది. కేసీఆర్ తాగి ఫామ్‌హౌస్‌లో పడుకుంటే ఉద్యమాన్ని మీడియా నడిపింది. అప్పుడు ఆంధ్రజ్యోతి మంచిది అయింది. ఇప్పుడు చెడ్డది అయిందా. తెలంగాణ రావాలని కేసీఆర్‌కు మద్దతు తెలిపిన ఏబీఎన్ మీద దాడి చేసి చూడు నీ బీఆర్‌ఎస్ భవన్‌ను ఏం చేస్తామో తెలుస్తుంది' అంటూ మాస్ వార్నింగ్ ఇచ్చారు. దాడి చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. బీఆర్‌ఎస్‌కు ఛానల్ ఉందని.. ఆ ఛానల్‌కు చుక్కలు చూపిస్తామంటూ వార్నింగ్ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేతగాని స్థాయిలో ఉందని కేంద్రమంత్రి బండి విరుచుకుపడ్డారు. కాంగ్రెస్‌కు కేసీఆర్ కుటుంబం మీద ఎందుకు అంత ప్రేమ ఉందని నిలదీశారు. కేసీఆర్ కుటుంబాన్ని ఎందుకు అరెస్టు చేయడం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు ఈ వ్యవహారంపై బీజేపీ నూతన అధ్యక్షులు రామచందర్ రావు కూడా స్పందించారు. బీఆర్‌ఎస్ నేతలు బరితెగించి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మీడియా సంస్థలపై దాడి చేశారో ఖబడ్దార్.. టీ- న్యూస్ అంతు చూస్తామంటూ హెచ్చరించారు.

# అబద్ధాలతో సిఎం కాలక్షేపం

(మొదటి పేజీ తరువాయి)

చాలా మంది ముఖ్యమంత్రులను చూశామని.. కానీ ఇలాంటి ముఖ్యమంత్రిని తాను చూడలేదంటూ రేవంత్ రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డిది నోరా లేకుంటే మోరీనా అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ముందు పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. రుణ మాఫీ లేదు.. రైతు బంధు లేదంటూ రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డికి పాలన చేతకావడం లేదని ఎద్దేవా చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 100 సీట్లు-గెలుస్తామని సీఎం రేవంత్ రెడ్డి అంటు-న్నారని.. అందుకే వందనా నీ బొందనా అని తాను స్పందించానని కేటీ-ఆర్ చెప్పారు. ఇది కోతల ప్రభుత్వమంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అభివర్ణించారు. తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డి ఆ కుర్చీలో కూర్చున్నారంటేనే.. అందుకు కేసీఆరే కారణమన్నారు. కేసీఆర్, టీఆర్‌ఎస్ లేకపోతే.. గులాబీ జెండా ఎగరకుంటే.. తెలంగాణ వస్తుండేనా అని కేటీ-ఆర్ ప్రశ్నించారు. ఆ విషయం రేవంత్ రెడ్డికి తెలియదా అంటూ సందేహం వ్యక్తం చేశారు. పదేళ్ల పాటు-తాము సైతం అధికారంలో ఉన్నామన్నారు. కానీ తాము ఈ విధంగా ఎగిరెగిరి పడలేదన్నారు. రేవంత్ రెడ్డి పాలనలో ఆరాచకాలను ఈ సందర్భంగా కేటీఆర్ వివరించారు. ఇదేనా ఇందిరమ్మ రాజ్యం అంటూ సీఎం రేవంత్ రెడ్డిని కేటీ-ఆర్ సూటిగా ప్రశ్నించారు. సిద్ధిపేట అంటే పందులు గుర్తుకు వచ్చేవి.. మెదక్ అంటే గాడిదలు గుర్తుకు వస్తాయని హరీష్ రావు చెప్పారు.. సిద్ధిపేటలో పందులు మాయం అయ్యాయి కానీ మెదక్‌లో మాత్రం ఇంకా కొన్ని గాడిదలు ఉన్నాయి.. వాటి సంగతిని బీఆర్‌ఎస్ కార్యకర్తలు చూసుకుంటారు.. రేవంత్ రెడ్డికి కర్రు కాల్చి వాత పెట్టాల్సిన సమయం వచ్చింది. రేవంత్ రెడ్డి లాంటి లేకి ముఖ్యమంత్రిని ఇప్పటివరకు చూడలేదు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గ్రామాల్లో తిడుతున్న తిట్లు- ఇప్పటిదాకా చరిత్రలో ఏ ముఖ్యమంత్రిని తిట్టలేదు. సిగ్గు శరం ఉన్నోడు అయితే ఈపాటికి బకెట్ నీళ్లలో మునిగి ఆత్మహత్య చేసుకునేవాడు. రేవంత్ రెడ్డికి సిగ్గు,శరం, మానం, ఇజ్జత్ లేదు కాబట్టే పట్టించుకోవడం లేదు.. రెండు లక్షల వరకు రుణాలను మాఫీ చేస్తానని ఎన్నికల ప్రచారంలో చెప్పి అధికారంలోకి రాగానే రేవంత్ రెడ్డి ప్లేటు-ఫిరాయించాడు. రూ. 50 వేల కోట్ల రూపాయల రుణమాఫీని రూ. 12 వేల కోట్లకు మాత్రమే పరిమితం చేసిండు. కానీ మొత్తం రుణమాఫీ చేశానని గప్పాల్ కొట్టు-కుంటు-న్నాడు.. కెసిఆర్ బిచ్చమేసినట్టు- ఒక్క పంటకే ఎకరాకు పదివేలు ఇస్తున్నాడని.. నేను అధికారంలోకి వస్తే రెండు పంటలకు ఎకరాకి 15000 రైతు భరోసా ఇస్తానని చెప్పి అన్నదాతలను రేవంత్ నిలువునా మోసం చేశాడు.. అత్తకు నెలకు 4000, కోడలకు నెలకు 2500 ఇస్తానని మాటతప్పిండు.. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఇప్పుడు 100 సీట్లు- గెలుస్తామని చెప్పుకుంటున్నాడు.. అందుకే వంద కాదు వాని బొంద అన్నా.. ఢిల్లీకి పోతే దొంగల్లాగా చూస్తున్నారు, చెప్పులు ఎత్తుకుపోయే దొంగల్లాగా చూస్తున్నారని ఎవరైనా ముఖ్యమంత్రి చెప్పుకుంటాడా?.. ఎన్టీఆర్ ,చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డి ,రోశయ్య, కేసీఆర్ లాంటి ముఖ్యమంత్రులను చూసిన ప్రజలు రేవంత్ రెడ్డిని చూసి ఛీ అనుకుంటున్నారు.. రేవంత్ రెడ్డి నోరు విప్పితే డ్రైనేజీ కంపు, గబ్బు మాటలు, గబ్బు వ్యవహారాలు.. తెలంగాణ తెచ్చిన కేసీఆర్ గురించి ఇష్టం వచ్చినట్టు- మాట్లాడడం న్యాయమా?.. తెలంగాణ సీఎం కుర్చీలో కూర్చునే భాగ్యం రేవంత్ రెడ్డికి రావడానికి కారణం కేసీఆర్ కాదా?అన్నారు. కెసిఆర్, బీఆర్‌ఎస్ లేకపోతే గులాబీ జెండా ఎగరకపోతే ఇవాళ తెలంగాణ వచ్చేదా?.. హరీష్ రావు దగ్గర రేవంత్ రెడ్డి శిష్యరికం చేసిండు. హరీష్ రావు మంత్రి అయినప్పుడు ఇదే తెలంగాణ భవన్ ముందు రేవంత్ డ్యాన్సులు కూడా చేశాడు. మేము అధికారంలో ఉన్న పదేళ్లు రేవంత్ రెడ్డి లాగా లేకి పనులు చేయలేదు. ప్రతిపక్షాల మీద అడ్డమైన కేసులు పెట్టలేదు. ప్రతిపక్ష పార్టీ కార్యకర్తలను పోలీసులతో కొట్టియ్యలేదు.. నర్సింగ్ అనే బీఆర్‌ఎస్ కార్యకర్త ప్రభుత్వానికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెడితే పోలీసులు అక్రమంగా తీసుకెళ్లి తీవ్రంగా హింసించారు. ఇందిరమ్మ రాజ్యమంటే ఇదేనా ?కేసులు పెట్టు-డు, రోకలిబండ ఎక్కించుడు, ఇష్టం వచ్చినట్టు- కొట్టు-డు, భావ ప్రకటన స్వేచ్ఛ లేకుండా ముఖ్యమంత్రిని పొగడమే పనిగా పెట్టు-కోవాలా? ఇదేనా ఇందిరమ్మ రాజ్యం?.. ఇచ్చిన హామీలను అమలు చేసినప్పుడు ముఖ్యమంత్రిని కచ్చితంగా ప్రజలే పొగుడుతారు.. తెలంగాణ మీద కక్ష చూపించకుండా, ప్రతిరోజు తెలంగాణ జాతిని అవమానించకుండా, కేసీఆర్ గారి కంటే తెలంగాణకు ఎక్కువ మంచి చేస్తే తప్పకుండా రేవంత్ రెడ్డి గురించి నాలుగు మంచి మాటలు ప్రజలు చెబుతారు.. లేకుంటే బరాబర్ రేవంత్ రెడ్డిని నిలదీస్తారు. తెలంగాణ రక్తంలోనే తిరుగుబాటు- స్వభావం ఉంటు-ంది. మూడున్నర సంవత్సరాలు ఇంకా అధికారంలో ఉండే పార్టీని ఛీ కొట్టి ప్రతిపక్ష పార్టీలోకి రావడం అంటే మామూలు విషయం కాదు.పూర్వ మెదక్ జిల్లా నుంచి పెద్ద ఎత్తున బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్న అందరికి హృదయపూర్వక స్వాగతం.. పూర్వ మెదక్ జిల్లాలోని 10 నియోజకవర్గాలు, అన్ని పార్లమెంట్ స్థానాలు, మూడు జిల్లా పరిషత్ లను బీఆర్‌ఎస్ కచ్చితంగా గెలుస్తుందన్న విశ్వాసం నాకు ఉంది.. బీఆర్‌ఎస్ కార్యకర్తలకు నేను, హరీష్ రావు గారు అండగా ఉంటాం.. హరీష్ రావు గారి నాయకత్వంలో తిరిగి జిల్లాలో బీఆర్‌ఎస్ జెండా సగర్వంగా ఎగురుతుంది. మళ్లీ కెసిఆర్ గారు ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టే వరకు మనమందరం కష్టపడదామని' కేటీ-ఆర్ తెలిపారు.

# పేదల సంక్షేమం లక్ష్యంగా పథకాలు

(మొదటి పేజీ తరువాయి)

ఈ పథకాలు పేదలకు చేరడంతో వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని అన్నారు. గతంలో లాగా కాకుండా పేదలకు నేరుగా పథకాలు అందుతున్నాయని అన్నారు. నిజామాబాద్ జిల్లా కామారెడ్డి జుక్కల్ నియోజక వర్గంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన..పక్కనే కేసీఆర్ ఫార్మ్ హౌస్ ఉన్నా ఈ ప్రాంతం అభివృద్ధి జరగలేదని విమర్శించారు. డబుల్ బెడ్ రూంలు..దళితుణ్ణి సీఎం చేస్తానని నమ్మించి కేసీఆర్ పదేళు మోసం చేశారని ఫైర్ అయ్యారు. సొంత కుటుంబం బాగు చూసుకున్న కెసిఆర్,ప్రజల బాగోగులను విస్మరించారని అన్నారు. ఉద్యోగాలు ఇస్తానన్న కేసీఆర్ గత పదేళ్లు.. తన కుటుంబ సభ్యులకు మాత్రమే కొలువులు ఇచ్చుకున్నారని అన్నారు. రేవంత్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ సంవత్సరంలోపే 60 వేల ఉద్యోగాలు ఇచ్చింది. రానున్న రెండేళ్లలో 2 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మిస్తాం. తెలంగాణ స్కీంలు దేశానికి ఆదర్శం. హరీష్ రావువి తప్పుడు ప్రచారాలు. ఇది పేదల ప్రభుత్వం అన్నారు. వెనుకబడ్డ జుక్కల్ నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తాం. జుక్కల్ నియోజక వర్గంలో రూ.165 కోట్లతో పూర్తి స్థాయి రోడ్లు నిర్మిస్తాం. వెనుకబడ్డ జుక్కల్ నియోజక వర్గం అభివృద్ధి అయితేనే నిజమైన అభివృద్ధి జరిగినట్లు అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి భాగోలేకపోయినా అభివృద్ధి పనులు చేస్తున్నాం. విద్యా, వైద్యంపై దృష్టిపెట్టాం. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం పని చేస్తుంది. సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ సహకారంతో లెండి, నాగమడుగు ప్రాజెక్టుల పనులు పూర్తి చేస్తాం. 9 రోజుల్లో 9 వేల కోట్ల రైతు భరోసా ఇచ్చాం. నియోజక వర్గంలో వారం రోజుల్లో రూ. 20 కోట్ల వ్యయంతో 6 సబ్ స్టేషన్లు మంజూరు చేస్తామని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పారు. బిఆర్‌ఎస్ నేతలు విమర్శలుమానాలని లేకుంటే ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. అదేపనిగా విమర్శలు చేస్తే వారి అరాచకాలు ప్రజలు మరచిపోరని అన్నారు. అందుకే వారు ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిదన్నారు. వివిధ స్కామ్‌లు చేసి ప్రజలను, తెలంగాణను దగా చేశారని అన్నారు.

# ఢిల్లీ పర్యటనలో బిజీగా సిఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)



2002- 2003లో జరిగి ఏషియన్ గేమ్స్‌కు సంబంధించి ఆనాడు ఏ విధంగా హైదరాబాద్ వేదికగా మారిందనే విషయాన్ని కేంద్రమంత్రికి తెలియజేశారు. క్రీడా పరంగా రాష్ట్రాన్ని ఏ విధంగా ముందుకు తీసుకెళుతున్నామనే విషయాన్ని కేంద్రమంత్రి మన్సుఖ్ మాండవీయకు సీఎం వివరించినట్లు- తెలుస్తోంది. ఢిల్లీలోని తెలంగాణ భవన్ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి జితేందర్ రెడ్డి, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి పలువురు అధికా రులు పాల్గొన్నారు. ఈ సమావేశం అనంతరం మరికొంత మంది కేంద్ర మంత్రులతో కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అవనున్నట్లు- తెలుస్తోంది.

# ఆస్పత్రుల ఆధునీకరణకు నిర్ణయం

- **అధికారులతో సమీక్షలో మంత్రి దామోదర**



**/హైదరాబాద్, జులై 07:** తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేయడంపై మరింత దృష్టి సారించింది. ముఖ్యంగా కొత్తగా నిర్మితమవుతున్న టిమ్స్ హాస్పిటల్స్‌తో పాటు- వరంగల్ సూపర్ స్పెషాలిటీ- హాస్పిటల్‌కి అత్యాధునిక వైద్య పరికరాలు, డయాగ్నస్టిక్ ఎక్విప్‌మెంట్, ఫర్నీచర్ కొనుగోలుకు సంబంధించి ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ కీలక ఆదేశాలు జారీ చేశారు. సోమవారం సచివాలయంలో వైద్యశాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి, భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టు-కొని కొత్త -టె-క్నాలజీతో కూడిన ఎక్విప్‌మెంట్ కొనుగోలు చేయాలని సూచించారు. పేషెంట్లు- అధిక సంఖ్యలో వచ్చే నేపథ్యంలో, వారి అవసరాలకు తగ్గట్లు-గా ఫర్నీచర్, మెడికల్ పరికరాలు సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ఎక్కువగా వ్యాపిస్తున్న తరుణంలో, పేషెంట్ల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున, మెడిసిన్ నిల్వలు ముందుగానే సిద్ధంగా ఉంచాలని మంత్రి అధికారులకు స్పష్టంగా చెప్పారు. కనీసం మూడు నెలలకు సరిపడా మందులు సెంట్రల్ మెడిసినల్ స్టోర్లలో నిల్వ ఉండేలా చూడాలని టీ-జీఎంఎస్ఐడీసీ అధికారులకు సూచించారు.ప్రతి పీహెచ్‌సీలో పేషెంట్ల నుంచి శాంపిల్స్ సేకరించి, 24 గంటల్లోగా రిపోర్టులు అందించే విధంగా -టె-స్టింగ్ వ్యవస్థను బలో పేతం చేయాలని మంత్రి ఆదేశించారు. ఒక్కో పరీక్ష కోసం పేషెంట్లు- బయటికి వెళ్లాల్సిన పరిస్థితి ఉండకూడదన్నారు. డయాగ్నస్టిక్స్ హబ్‌లలో అన్నిరకాల -టె-స్టులు, స్కాన్ల సౌకర్యం అందుబాటులో ఉండాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి మెడికల్ కాలేజీలో సీటీ- స్కాన్ యంత్రాలు ఇప్పటికే అందు బాటు-లోకి తీసుకురాగలిగామని, ఇప్పుడు ఎంఆర్ఐ యంత్రాల ఏర్పాటు- కోసం ప్రభుత్వం నిధులు

# ఇందిరమ్మ నువ్వు కనపడవా



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ప్రధానమంత్రి దివంగత నేత స్వర్గీయ ఇందిరాగాంధీ విగ్రహానికి కూడా చూసే భాగ్యాన్ని కొందరు వ్యక్తులు ఆక్రమణకు గురి చేశారు. మండలంలోని గాదెవారిపల్లె గ్రామంలో రోడ్డు పక్కనే ఉన్న ఇందిరమ్మ విగ్రహానికి కొందరు వ్యక్తులు తమ అవసరాలకు తమ అవసరాల కోసం కమ్మేశారు. ఆమె ప్రజలకు కూడా కనపడకుండా అక్రమార్కులు చేశారు. దీంతో ఆమె కూడా రోడ్డు పక్కల ప్రజలు చూసే భాగ్యానికి కనుమరుగైంది. అధికారులు మాత్రం విగ్రహాన్ని వాళ్ళ నిదర్శనానికి నిదర్శనం. ఇప్పటికైనా జాతీయ నాయకులను గుర్తించుకోవాల్సిన ఆవశ్యకత అధికారులపై ఉందని పలువురు వ్యక్తం చేస్తున్నారు.

# ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి

**- అక్రమ ఇసుక దందా రవాణా దారులకు తీవ్రమైన హెచ్చరికలు జారీ చేసిన మిర్యాలగూడ రూరల్ పోలీస్ సిబ్బంది.**

**మిర్యాలగూడ 07 జూలై ( న్యూస్ : 9 )**
సోమవారం ఉదయం ముందస్తు సమాచారంతో నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం ఆలగడప గ్రామ శివారులో అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారనే సమాచారం మేరకు ఆలగడప గ్రామ శివారులో మిర్యాలగూడ రూరల్ పోలీస్ పెట్రోలింగ్ సిబ్బంది వెళ్లగా ఒక ట్రాక్టర్ లో ఇసుకలోడుతో వస్తూ పోలీస్ సిబ్బందిని చూసి ట్రాక్టర్ డ్రైవర్ ఆ ట్రాక్టర్ ట్రాలీ ని అక్కడే వదిలి ఇంజన్ తో పాటుగా పారిపోయాడని ట్రాక్టర్ ట్రాలీ కి ఎటువంటి నెంబర్ కూడి లేదని తెలిచేస్తూ సమీపంలోగల స్థానికులను నుండి ట్రాక్టర్ డ్రైవరు మరియు యాజమాని వివరాలను ఆరా తీయగా, ఆ వాహన ట్రాలీ ఆలగడప గ్రామానికి చెందిన డ్రైవరు కత్తుల జగన్ మరియు యాజమాని కూడా అతనే అనే సమాచారం ఇవ్వడం జరిగిందని, వెంటనే ఆ ట్రాక్టర్ ట్రాలీ ని మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ కు తరలించి ట్రాక్టర్ డ్రైవర్ మరియు యాజమాని అయిన అతనిపై కేసు నమోదు చేసినట్లు తెలియజేస్తూ,ఎటువంటి ఇసుక రవాణా అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే అక్రమార్కులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోనబడతా



యని సంబంధిత పోలీస్ సిబ్బంది పరిసర ప్రాంత అక్రమ ఇసుక రవాణా దారులకు హెచ్చరిక జారీ చేయడం జరిగింది.

# ఘనంగా మొహర్రం



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**కుల మతాలకు అతీతంగా మొహరం పండుగను మండలంలో ప్రజలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. కారంపూడి గాదె వారిపల్లి, పెద్దకొదమగుండ్ల, చింతపల్లి, పెట్టశాన్నిగండ్ల, కారంపూడి గ్రామాలలో జరుపుకున్నారు. వివిధ వేషధారణలతో పలువురుని ఆకట్టుకున్నారు. పిర్లను గత రాత్రి నుండి గ్రామంలో ఊరేగింపు నిర్వహించి పిర్ల చావిడికి తరలించారు. మొహరం సందర్భంగా పిర్లను గ్రామాలలో గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ముస్లిం పెద్దలు, గ్రామస్తులు, అధికంగా పాల్గొన్నారు.

# ఇర్కిగూడెం గ్రామంలో మొహరం పర్వదిన వేడుకలు

**- ప్రశాంత వాతావరణంలో ఘనంగా నిర్వహించిన గ్రామ ప్రజలు.**

**దామరచర్ల 07 జూలై( న్యూస్ : 9 )**
నల్గొండ జిల్లా దామరచర్ల మండలం ఇర్కిగూడ గ్రామంలో కుల మతాలకు అతీతంగా శాంతియుతమైన ప్రశాంత వాతావరణంలో మొహరం వేడుకలను జూన్ మాసం నెల వంక ప్రారంభమైన పర్వదినం నుండి జూలై 7న,సోమవారం వరకు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు పలువురు మాట్లాడుతూ ఈ వేడుకను హిందువులమైన మేము మా



పూర్వీకుల హిందువులమైన మేమునుండి ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా నిర్వహిస్తూ వస్తున్నామని తెలియజేయడం జరిగింది. ఈ పండుగ వేడుకలను నిర్వహిఒచడం వల్ల గ్రామంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో పాటుగా ఎటువంటి అనారో గ్యాలకు గురికా కుండా ఉంటారని అలాగే పాడిపంటలతో రైతులు సుభిక్షంగా ఉంటారని ఆత్మవిశ్వాసంతో ఈ వేడుకలను నిర్వహిస్తుంటామని తెలియజేయడం జరిగింది.

# గొర్రెలు, బర్రెలు ఇస్తే నేనేం చేసుకోవాలి

ఇటీవల మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన మంత్రి వాకిటి శ్రీహరి తనకు కేటాయించిన శాఖలపై తీవ్ర అసంతృప్తిని వెలిబుచ్చారు. గత పదేళ్లలో ఆగమైన శాఖలను తనకు అప్పగించారని.. తనకు ఇచ్చిన ఐదుశాఖలు ఆగమాగంగానే ఉన్నాయన్నారు. ఇది అదృష్టమో.. దురదృష్టమో తెలియడం లేదని నిటూర్చారు. పశుసంవర్ధక శాఖ గందరగో ళంగా ఉందని.. యువజన సర్వీసులశాఖ ఇస్తే తానేం చేసుకోవాలి? గొర్రెలు, బర్రెలు ఇస్తే నేనేం చేసుకోవాలని ఆయన ప్రశ్నించారు. కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. పదేళ్లుగా నిర్వీర్యంగా మారిన మత్స్యశాఖను తనకు అప్పగించారన్న ఆయన.. దాన్ని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు.పశుసంవర్ధక శాఖను గాడిలో పెట్టేందుకు ప్రయత్నిస్తానన్నారు. యువజన సర్వీస్ శాఖను తనకు కేటాయించారని, ఆ శాఖను ఎలా నడపాలో ఇప్పటికీ తనకు స్పష్టంగా తెలియడం లేదని చెప్పుకొచ్చారు. తనకు ఇచ్చిన శాఖలు చాలా సంక్లిష్టంగా ఉన్నాయని.. అయినా తాను భయపడకుండా ముందుకెళ్తానన్నారు. ఎంత కష్టమైనా ఆయా శాఖలను అద్భుతంగా తీర్చిదిద్దుతానని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ పాలనలో శాఖల మధ్య సమన్వయం లేకపోతే సమస్యలు




తప్పవన్న యన.. తన అనుభవంతో వాటిని అధిగమిస్తానని తెలిపారు. అంతకు ముందు క్రీడా పాఠశాలలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ క్రీడా పాఠశాల లకు ఇంటర్నల్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో సింథటిక్ ట్రాక్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కబడ్డీ, హ్యాండ్ బాల్ కోర్టుల ఏర్పాటుకు సైతం చర్యలు తీసుకుంటామని, హకీంపేట్, కరీంనగర్, ఆదిలాబాద్‌లో క్రీడా పాఠశాలలు ఏర్పాటు చేస్తామన్నారు. కరీంనగర్ స్పోర్ట్స్ స్కూల్‌ను ఇంటర్ వరకు అప్‌గ్రేడ్ చేస్తామని చెప్పారు.

# జనాభా లెక్కలు వెబ్ పోర్టల్ ద్వారా స్వీయ గణన

**న్యూఢిల్లీ:** వచ్చే ఏడాది నుంచి దేశవ్యాప్తంగా జనాభా లెక్కింపు ప్రక్రియ ప్రారంభంకానున్న విషయం తెలిసిందే. జన గణన కోసం ఈసారి కొత్తగా వెబ్ పోర్టల్ ఆవిష్కరిస్తున్నారు. అయితే ఆ పోర్టల్ ద్వార పౌరులు స్వయంగా జనగణనలో పాల్గొనవచ్చు. రెండు దశల్లో జరిగే జనాభా లెక్కింపులో ఆ ప్రక్రియ అందుబాటులో ఉండనున్నది. దేశవ్యాప్తంగా తొలిసారి డిజిటల్ పద్ధతిలో జనాభా లెక్కలు జరగనున్నాయి. ఆండ్రాయిడ్, యాపిల్ ఫోన్లలో మొబైల్ అప్లికేషన్స్ ద్వారా లెక్కింపు అధికారులు పౌరుల డేటాను సేకరించనున్నారని అధికారులు తెలిపారు. దేశంలో తొలిసారి స్వీయ గణను విధానాన్ని కూడా ప్రవేశపెట్టనున్నారు. దీని కోసం ప్రత్యేకమైన వెబ్ పోర్టల్‌ను ఏర్పాటు చేశామన్నారు. రెండు దశల లెక్కింపులో స్వీయ గణన ఉంటుంది. హౌజింగ్ సెన్సెస్, పాపులేషన్ ఎన్యుమరేషన్ వేళ ఆ డిజిటల్ ప్రక్రియ అందుబాటులో ఉండనున్నది.జనాభా లెక్కల ప్రక్రియను ఆధునీకరించేందుకు డిజిటల్ సెన్సెస్ నిర్వహించనున్నారు. టెక్నాలజీ ద్వారా తొలిసారి డేటాను సేకరించనున్నారు. దాన్ని ఎలక్ట్రానిక్ పద్ధతిలో సెంట్రల్ సర్వర్‌కు చేరవేస్తారు. దీని వల్ల జనాభా లెక్కలకు చెందిన సమగ్ర డేటా తొందరగా అందుబాటులోకి వస్తుందని ఓ అధికారి తెలిపారు. డేటా సెక్యూర్టీ కోసం అన్ని ఏర్పాట్లు చేశారు. డేటా సేకరణ, ట్రాన్స్‌మిషన్, స్టోరేజ్ వేళ ఎటువంటి భద్రతా లోపం జరగకుండా చూస్తున్నారు.



హౌజ్‌లిస్టింగ్, హౌజింగ్ డేటాను ఏప్రిల్ ఒకటి, 2026 నుంచి సేకరించనున్నారు. ఆ తర్వాత రెండో దశ ఫిబ్రవరి 1, 2027న ప్రారంభం అవుతుంది. రెండో దశలో జనాభా గణన జరుగుతుంది. వచ్చే ఏడాది సేకరించబోయే జనాభా లెక్కల్లో కులగణన కూడా జరగనున్నట్లు అధికారులు చెప్పారు. దేశంలో జనాభా లెక్కలు చేపట్టడం ఇది 16వ సారి అవుతుంది. స్వాతంత్ర్యం తర్వాత 8వ సారి లెక్కిస్తున్నారు. జూన్ 16వ తేదీన గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే.జన గణన కోసం రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా మూడు అంచెల విధానాన్ని అవలంబిస్తున్నారు. ప్రతిదశలో జాతీయ శిక్షకుడు, మాస్టర్ శిక్షకుడు, ఫీల్డ్ ట్రైనర్ ఉంటారు. ఫీల్డ్ ట్రైనర్లు సుమారు 34 లక్షల మంది ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లకు శిక్షణ ఇస్తాడు. జనాభా లెక్కల వేళ కౌంట్ మళ్లీ జరగకుండా ఉండేందుకు ప్రతి బ్లాక్‌కు ఓ ఎన్యుమరేటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు సెన్సస్ కమీషనర్ ఆఫ్ ఇండియా మృత్యుంజయ్ కుమార్ నారాయణ్ తెలిపారు. జిల్లాలు, సబ్ జిల్లాలు, తహసిల్, తాలూకాలు, పోలీస్ స్టేషన్ల యూనిట్లను ఏర్పాటు చేసిన మూడు నెలల తర్వాత సెన్సెస్ ప్రక్రియ మొదలవుతుందని ఆయన తెలిపారు.

# బీఆర్ఎస్ హయాంలో పండుగ సాయన్నకు సముచిత గౌరవం : మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

**మహబూబ్‌నగర్ :** బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పండుగ సాయన్నకు సముచిత గౌరవం లభించిందని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పండుగ సాయన్న జయంతి కార్యక్రమంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ బడుగుబలహీన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసిన వ్యక్తి పండుగ సాయన్న అని కొనియాడారు. 2014 ఎన్నికల ప్రచారంలో భాగంగా వీరన్నపేటకు వచ్చినప్పుడు సాయన్న సమాధిని తొలిసారి సందర్శించి నివాళులర్పించామని గుర్తు చేశారు. ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత ఆయన సమాధిని అభివృద్ధి చేశామన్నారు. సాయన్న వారసులను గుర్తించి డబుల్‌బెడ్రూం ఇండ్లను కేటాయించామన్నారు. భవిష్యత్ తరాలకు పండుగ సాయన్న చరిత్ర తెలియాలని మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఆయన విగ్రహం ఏర్పాటు చేశామని వివరించారు. ప్రభుత్వ పాలనలో శాఖల మధ్య సమన్వయం లేకపోతే సమస్యలు తప్పవన్న యన.. తన అనుభవంతో వాటిని అధిగమిస్తానని తెలిపారు. అంతకు ముందు క్రీడా పాఠశాలలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ క్రీడా పాఠశాల లకు ఇంటర్నల్ పోటీలుపాటు పండుగ సాయన్న జీవిత చరిత్రపై ప్రచురించిన




పుస్తకాన్ని సచివాలయంలో ఆవిష్కరించామన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్లు రవి సాగర్, పల్లె రవి, ఆంజనేయులు గౌడ్, బీసీ కమిషన్ మాజీ సభ్యులు కిషోర్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మఎజిల్లా కేంద్రంలో ఆయన విగ్రహం ఏర్పాటు చేశామని వివరించారు. ప్రభుత్వ పాలనల్ రాజేశ్వర్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, మాజీ వైస్ చైర్మన్ గణేశ్, ముడా మాజీ చైర్మన్ వెంకన్న, పార్టీ సీనియర్ నాయకులు బెక్కం జనార్దన్, పార్టీ పట్టణ అధ్యక్షులు శివరాజ్, పార్టీ నాయకులు అనంత రెడ్డి, నవకాంత్, సాయిలు, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# నాట్ల కోసం కేసీఆర్ రైతు బంధు ఇస్తే

**కురవి, జూలై 07 :** నాడు బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులు నాట్లు వేసుకునే సమయంలో రైతుబంధు ఇచ్చి ఆదుకుంటే..ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల ఓట్లను దృష్టిలో పెట్టుకుని రైతు భరోసా నిధులను వేసిందని మాజీ మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. 18 నెలలుగా మాటలకే పరిమితమైన కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన రీతిలో బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కురవి మండల కేంద్రంలోని భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో మోకాలి శస్త్ర చికిత్స అనంతరం సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. ప్రజలు అసమర్థ ముఖ్యమంత్రిని, పాలనపై పట్టులేని మంత్రులను, వారి మాటలను పట్టించుకోవడం మానేసారన్నారు. ప్రజలను మాటలతో మోసం చేస్తున్న పాలకులకు గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. డోర్నకల్, మహబూబాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచిన ప్రజాప్రతినిధులు ఒక్క అభివృద్ధి చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణ మాఫీ సగం మందికి కూడా చేయలేదని, రైతు బంధు ఎగ్గొట్టారని ఆరోపించారు. కేసీఆర్ రైతులకు రెండు పంటలకు టంచనుగా రైతు బంధు జమచేశారని గుర్తు చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు ఏడాదిన్నర కాలంలో ఎంతమందికి రైతు బంధు జమచేశారని, వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. మహబూబాద్ జిల్లాలో జరుగుతున్న అభివృద్ధిపై మంత్రి, ఎమ్మెల్యేలు సమీక్ష



చేయడంలేదన్నారు.మహబూబాబాద్ జిల్లా అనాథగా మారిందని, పట్టించుకున్న నాధుడే కరువయ్యారని విమర్శించారు. 3500 మందికి ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామని గొప్పలు చెబుతున్నారని, కురవి మండలంలో మోడల్ గ్రామంగా ఎంపికైన కొత్తూరు (జీ) గ్రామంలో ఎంతమందికి అర్హులకు ఇచ్చారో వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పేరిట కాంగ్రెస్ పార్టీ నాయకులు అవినీతికి తెరలేపారన్నారు. సాగునీటి కోసం బీఆర్ఎస్ మరో యుద్ధం చేయనుందని, మరోవారం రోజుల పాటు ప్రభుత్వానికి అవకాశం ఇచ్చామని అన్నారు. ప్రభుత్వం ప్రాజెక్టుల గేట్లు ఎత్తి సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో బీఆర్ఎస్ నాయకులు, రైతులతో కలిసి కదం తొక్కుతారన్నారు. అలాగే కేసీఆర్‌కు ఆయురారోగ్యాలు ప్రసాదించమని దేవుడిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, నూతక్కి నర్సింహారావు, గుగులోతు రవి నాయక్, గుగులోత్ పద్మ, బోడ శ్రీను, అల్లూరి కిషోర్ వర్మ, బాదె నాగయ్య, యానాల గంగాధర్ రెడ్డి, కిన్నెర మల్లయ్య, బిక్షం రెడ్డి, చిన్నం భాస్కర్, దిడ్డి శ్రీను, బోజ్యా నాయక్, రాజు నాయక్, గుండెబోయిన సూరయ్య, కళ్లెపు శ్రీను, అర్జున్ చౌహాన్, రవి, పాల్గొన్నారు.

న్యూస్ 9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఆ హైదరాబాదీ వైద్యుడిని మెచ్చుకున్న ఆర్మీ చీఫ్



హైదరాబాద్ అయిన ఆర్మీ డాక్టర్ రోహిత్ బచ్‌వాలాను ఇండియన్ ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేదిమెచ్చుకున్నారు. రోహిత్ బచ్‌వాలా వృత్తికి సంబంధించి సమయస్ఫూర్తిని ప్రదర్శించారని, విధి నిర్వహణపట్ల తనకున్న నిస్వార్థమైన నిబద్ధతను చాటుకున్నారని కొనియాడారు.రోహిత్ బచ్‌వాలా ఈ నెల 5న ఝాన్సీలోని మిలిటరీ ఆస్పత్రిలో విధులు ముగించుకుని తన స్వస్థలం హైదరాబాద్‌కు వచ్చేందుకు ఝాన్సీ రైల్వేస్టేషన్‌కు చేరుకున్నారు. అక్కడ హైదరాబాద్ కు వెళ్లే రైలు కోసం వేచి ఉండగా.. ఓ మహిళ పురిటి నొప్పులు భరించలేక అల్లాడుతుండటాన్ని గమనించి డెలివరీ చేశారు. ఎలాంటి పరికరాలు లేకున్నా కేవలం హెయిర్ క్లిప్, పాకెట్ నైఫ్‌తో డెలివరీ చేసి తల్లీబిడ్డల ప్రాణాలు కాపాడారు. దాంతో వైద్యుడిపై ప్రశంసల ఝల్లు కురుస్తోంది.అసలేమైందంటే గత శనివారం ఓ గర్భిణి పాన్వెల్-ఘోరఖ్‌పూర్ రైలులో ప్రయాణిస్తుండగా ఆమెకు తీవ్రమైన పురిటి నొప్పులు వచ్చాయి. దాంతో ఆస్పత్రికి తరలించడం కోసం ఝాన్సీ రైల్వేస్టేషన్‌లో ఆమెను కిందకు దించారు. రైలు దిగగానే వీల్‌చైర్‌లో లిఫ్ట్ దగ్గరకు తీసుకెళ్లగా నొప్పి తీవ్రమై విలవిల్లాడుతూ ఆమె కింద పడిపోయింది. అది చూసి అక్కడే హైదరాబాద్ వెళ్లే రైలు కోసం వేచిచూస్తున్న ఆర్మీ వైద్యుడు మేజర్ డాక్టర్ రోహిత్ బచ్‌వాలా (31) స్పందించాడు.రైల్వే సిబ్బంది సాయంతో ఆమెకు ప్లాట్‌ఫామ్‌పైనే అత్యవసరంగా డెలివరీ చేసేందుకు సిద్ధమయ్యాడు. రైల్వే సిబ్బంది తమ దగ్గరున్న సామాగ్రితో చాటు ఏర్పాటు చేయగా.. వైద్యుడు కేవలం హెయిర్ క్లిప్, పాకెట్ నైఫ్‌తో డెలివరీ చేశాడు. డెలివరీ అనంతరం తల్లీబిడ్డ క్షేమం అని నిర్ధారించుకున్న తర్వాత హెయిర్ క్లిప్‌తో బొడ్డుతాడును లాక్ చేసి, పాకెట్ నైఫ్‌తో దాన్ని కత్తిరించాడు. సదరు గర్భిణి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం తల్లీబిడ్డను అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. తర్వాత తన రైలు రావడంతో డాక్టర్ రోహిత్ బచ్‌వాలా హైదరాబాద్‌కు బయలుదేరాడు. సమయానికి స్పందించి తల్లీబిడ్డల ప్రాణాలు నిలబెట్టిన ఆర్మీ డాక్టర్‌పై రైల్వే సిబ్బంది, ప్రయాణికులు ప్రశంసలు కురిపించారు. ఈ విషయం తెలుసుకున్న ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది కూడా తాజాగా ఆయనను మెచ్చుకున్నారు.

## నిజాయితీ చాటుకున్న మధిర డిపో ఆర్టీసీ డ్రైవర్



మధిర, జూలై 07: మధిర ఆర్టీసీ డిపో బస్ డ్రైవంమధిర ఏ. వెంకటేశ్వర్లు తన నిజాయితీని చాటుకున్నారు. మధిర డిపోకు చెందిన బస్సు టీఎస్04జెడ్0309 సూపర్ లెగ్జరీ హైదరాబాదులోని బీహెచ్ఈఎల్ నుంచి మధిరకు వస్తున్నది. ఈ క్రమంలో బోనకల్లు మండలం నారాయణపురం గ్రామానికి చెందిన సీహెచ్ హనుమంతరావు హైదరాబాద్‌లోని జేఎన్టీయూ వద్ద బస్సు ఎక్కారు. బోనకల్లు ఎక్స్ రోడ్డు వరకు వెళ్తున్న ఆయన విలువైన వస్తువులు, డబ్బుతో కూడిన బ్యాగుతో ప్రయాణిస్తున్నారు. తన గమ్యస్థానం రావడంతో ఆ బ్యాగును కూర్చున్న సీట్లో మర్చిపోయి బస్సు దిగిపోయారు.అయితే బస్సు మధిర డిపోకి వెళ్లిన తర్వాత ఆ బస్సులో బ్యాగ్ ఉండటాన్ని గమనించిన డ్రైవర్.. దానిని పరిశీలించారు. దీంతో అందులో రూ.2000 నగదు, బంగారపు నక్లేస్, బంగారపు చైన్, బంగారపు చెవి దిద్దులు, మొబైల్ ఫోన్ ఉన్నట్లు గుర్తించారు. కాగా, తన బ్యాగ్‌ని మర్చిపోయినట్లు గ్రహించిన బాధితుడు.. మధిర ఆర్టీసీ డిపో వద్దుకు చేరుకున్నారు. బ్యాగులో సుమారు రూ.10 లక్షల విలువ చేసే వస్తువులు ఉన్నాయని చెప్పారు. దీంతో దానిని ట్రాఫిక్ ఇన్‌చార్జ్ బీ. వెంకటేశ్వర్లు, మధిర బస్టాండ్ కంట్రోలర్ ఎస్‌కే. కాలేషా, సెక్యూరిటీ సిబ్బంది సమక్షంలో ప్రయాణికుడికి అప్పగించారు. పోయిన బ్యాగ్‌ని తిరిగి అందజేసిన డ్రైవర్ వెంకటేశ్వర్లు, డిపో అధికారులకు హనుమంతరావు కృతజ్ఞతలు తెలిపారు.

# పచ్చదనం పెంపులో మహిళల భాగస్వామ్యం



జగిత్యాల, జూలై 07 : పట్టణ ప్రాంతాల్లో పచ్చదనం పెంపుపై కేంద్ర గృహనిర్మాణ, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. అమృత్ మిత్ర కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘాల సభ్యుల ద్వారా మొక్కలు నాటించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అమ్మ పేరిట ఒక మొక్క నాటండి (ఏక్ పేడ్ మాకా నామ్ పే)నినాదంతో ముందుకు సాగుతుంది. ఇందులో భాగంగా జగిత్యాల మున్సిపల్ పరిధిలో మెప్మా అధ్వర్యంలో రెండు స్వయం సహాయక సంఘాలను ఎంపిక చేశారు. వీటి కోసం రెండు స్థలాలను పరిశీలించారు. జూన్ 5 నుంచి ఆయా ప్రాంతాల్లో మొక్కలు నాటుతున్నారు. చెరువు పరిసరాల్లో పచ్చదనం ఉట్టిపడేలా..పచ్చదనం క్రమేణ కనుమరుగవుతుండటంతో పట్టణ ప్రాంతాల్లో ఎండతీవ్రత అధికమవుతుంది. ముఖ్యంగా వేసవిలో వీచే వడగాలులతో జనం తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి. సమస్యను గుర్తించిన కేంద్రం పట్టణాల్లో విరివిగా మొక్కలు నాటాలని సంకల్పించింది. అమృతమిత్రలో భాగంగా మున్సిపల్ పరిధిలోని చెరువుల వద్ద ఉమెన్స్ ఫర్ ట్రీస్ కార్యక్రమాన్ని అమలు చేసేందుకు సన్నద్ధమవుతోంది. ఇందుకోసం పట్టణ పరిధిలోని రెండు స్వయం సహాయక సంఘాలను ఎంపిక చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని చింతకుంట చెరువు, మోతె చెరువు కట్టలపై మొక్కలను నాటేందుకు నాలుగు గ్రూపులకు సంబంధించి 12 మంది సభ్యులను ఎంపిక చేశారు. వీరికి మొక్కలు నాటి సంరక్షించే బాధ్యతలు అప్పగిస్తారు. ఇందుకోసం వారికి కొంత మొత్తం కూడా అందజేయనున్నారు. ఎంత నగదు చెల్లిస్తారనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది. చెరువు కట్టల వద్ద భారీ వృక్షాలుగా ఎదిగే తబిబుయా, వేప, రాగి, కదంబ, మర్రి వంటి వివిధ రకాల మొక్కలు నాటి సంరక్షించనున్నారు. చెరువుల రక్షణతో పాటు మొక్కలను సంరక్షించి హరితవనాలుగా వాటిని తీర్చదిద్దనున్నారుజగిత్యాల జిల్లాలో పలు చెరువులను మొక్కలు నాటేందుకు ఎంపిక చేశారు. జిల్లా కేంద్రంలో చింతకుంట చెరువు, మోతె చెరువును ఎంపిక చేయగా, ప్రతి చెరువుకు రెండు స్వయం సహాయక సంఘాల నుంచి 6గురు చొప్పున 12 మందిని మొక్కల పర్యవేక్షణకు ఎంపిక చేశారు. అలాగే కోరుట్లలో తాళ్ళ చెరువును ఎంపిక చేసి సర్వర్ నగర్ స్వయం సహాయక సంఘం నుండి 10 మంది సభ్యులను ఎంపిక చేశారు. ధర్మపురిలో కరండ్లపల్లి చెరువు కోసం కరండ్లపల్లి స్వయం సహాయక సంఘాల నుండి 4గురు సభ్యులను ఎన్నుకున్నారు. మెట్‌పల్లి మున్సిపాలిటీలో పెద్ద చెరువును ఎంపిక చేసి వెంకటరావుపేట 4 స్వయం సహాయక సంఘాల నుండి 8 మంది సభ్యులను, రాయికల్ పెద్ద చెరువును ఎంపిక చేసి, కేశవనగర్ స్వయం సహాయక సంఘాంలోని 5 గురు సభ్యులను మొక్కల సంరక్షణకు ఎంపిక చేశారు. చెరువు కట్ట చుట్టూ మొక్కలు నాటేందుకు వీలుగా ఎంపిక చేసిన సంఘాల సభ్యులతో కలిసి స్థలాలను మెప్మా డీఎంసీ దుర్గపు శ్రీనివాస్ గౌడ్ ఇటీవల పరిశీలించారు. ప్రాంతాల్లోని బతుకమ్మ మాట్లను పరిశీలించి వాటిని ఎంపికచేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా జూన్ 5న ఈ మొక్కలు నాటే ప్రక్రియ ప్రారంభిస్తారు. ఆగస్టు 31వరకు గడువు విధించారు. నాటిన ప్రతీ మొక్కకు జియో ట్యాగింగ్ చేయనున్నారు. మొక్కల సంరక్షణ తీరును నేరుగా కేంద్ర మంత్రిత్వ శాఖ నుంచి ఆన్‌లైన్ కాల్ ద్వారా పర్యవేక్షించనున్నారు. మొక్కలు నాటిన నుంచి వృక్షాలుగా ఎదిగేలా సంరక్షించాల్సిన బాధ్యత ఎంపిక చేసిన సంఘ సభ్యులపైనే ఉంటుంది.స్థలాలను గుర్తించాం..అమృత్ మిత్ర 2.0లో భాగంగా స్వయం సహాయక సంఘం సభ్యుల ద్వారా మొక్కలు నాటి సంరక్షించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిందని మెప్మా ఏఓ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఇందుకోసం మున్సిపల్ పరిధిలో ప్రాంతాలను గుర్తించడంతో పాటు మొక్కలు నాటే రెండు సంఘాల సభ్యులను ఎంపిక చేశాం. వారికి నీలంరంగు చీరలు, టోపి, పెన్ను, హ్యాండ్ బ్యాగ్, నోట్‌బుక్, వాటర్ బాటిల్‌తో కూడిన కిట్‌ను అందజేస్తాం. లక్ష్యం మేరకు మొక్కలు నాటి సంరక్షించేలా వాటికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం. ఆయా సభ్యులతో పరిశీలించాము. త్వరలోనే టార్గెట్‌ను పూర్తి చేస్తాం.

# మహారాష్ట్ర తీరంలో

## అనుమానాస్పద బోటు కలకలం



మహారాష్ట్ర సముద్రతీరంలో ఓ విదేశీ బోటు కలకలం రేపుతోంది. రాయ్‌గఢ్ జిల్లాలోని రేవ్‌దండాలో గల కొర్లై తీరం సమీపంలో అనుమానాస్పద బోటును భద్రతా సిబ్బంది గుర్తించారు. దీంతో అలర్ట్ అయిన అధికారులు తీర ప్రాంతంలో భద్రతను పెంచారు.రేవ్‌దండాలోని కొర్లై తీరానికిరెండు నాటికల్ మైళ్ల దూరంలో ఈ పడవను భద్రతా సిబ్బంది గుర్తించింది. పడవకు పాకిస్థాన్ గుర్తులు ఉన్నట్లు సమాచారం. అది తీరానికి కొట్టుకొచ్చి ఉండొచ్చని అనుమానిస్తున్నారు. అనుమానాస్పద పడవ గురించి సమాచారం అందుకున్న రాయ్‌గఢ్ పోలీసులు బాంబ్ స్క్వాడ్ బృందంతో అక్కడికి చేరుకొన్నారు. నేవీ, కోస్ట్‌గార్డ్ సిబ్బంది కూడా తీరానికి చేరుకున్నట్లు రాయ్‌గఢ్ పోలీసులు తెలిపారు.ఈ అనుమానాస్పద పడవ ఘటన ముంబై ఉగ్రదాడి ఘటనను గుర్తు చేస్తుండటంతో పోలీసులు, భద్రతా సిబ్బంది హై అలర్ట్ అయ్యారు. తీర ప్రాంతంతోపాటు రాయ్‌గఢ్ జిల్లా వ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేశారు. అంతేకాదు ముందుజాగ్రత్త చర్యగా తీరంలో భారీగా పోలీసులను మోహరించారు. మరోవైపు అనుమానాస్పద పడవ నుంచి రెడ్‌లైట్ వస్తున్నట్లు గుర్తించారు. భారీ వర్షం, బలమైన ఈదురుగాలుల కారణంగా పడవ ఉన్న ప్రాంతానికి చేరుకునేందుకు ఆటంకం ఎదురవుతోందని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## రాయపోల్ ఎస్ఐగా మానస బాధ్యతల స్వీకరణ




రాయపోల్, జులై 07 : రాయపోల్ ఎస్ఐగా మానస సోమవారం పోలీస్ స్టేషన్‌లో బాధ్యతలను స్వీకరించారు. గతంలో ఈ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహించిన విక్కుర్తి రఘుపతి బదిలీపై గజ్వేల్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. తొగుట పోలీస్ స్టేషన్‌లో ట్రైనీ ఎస్ఐగా విధులు నిర్వహించిన మానస రాయపోల్ ఎస్సైగా బదిలీపై వచ్చారు. ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన మానసను వివిధ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు సన్మానించారు. ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన మానస మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతీ ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని పేర్కొన్నారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే సహించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. శాంతి భద్రతల కోసం మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు నాయకులు. ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది ఉన్న పోలీస్ స్టేషన్‌కు వచ్చి సమస్యలను పరిష్కరించుకోవాలని ఆమె పేర్కొన్నారు.

# పెంచిన పని గంటలను రద్దు చేయాలని కార్మిక సంఘాల నిరసన




కొత్తగూడెం అర్బన్, జులై 07 : రాష్ట్ర ప్రభుత్వం షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్ చట్టం కింద పని గంటలను పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పలు కార్మిక సంఘాల నాయకులు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి జీఓ కాపీలను తగులబెట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. కేంద్రంలోని మోదీ సర్కార్ కార్మికుల హక్కులను హరించే విధంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను, రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన పని గంటల పెంపును తక్షణమే ఉపసంహరించుకోవాలని హెచ్చరించారు .వాణిజ్య సంస్థలో పనిచేసే ఉద్యోగులతో, కార్మికులతో 10 గంటలు పని చేయించుకోవచ్చని, వారానికి 48 గంటలు మాత్రమే పని కల్పించాలని, అది దాటితే ఓటి చెల్లించాలని ఉందన్నారు. ఈ జీఓ వల్ల వాణిజ్య సంస్థలు లాభం పొందుతాయి కానీ అందులో పని చేసే కార్మికులకు ప్రయోజనం లేదన్నారు. పైగా మరింత శ్రమదోపిడికి గురవుతారనీ ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని మోదీని ఒకవైపు విమర్శిస్తూనే మరో వైపు కేంద్రం తీసుకువచ్చిన కార్మిక చట్టాలను అమలు చేయడంలో భాగంగానే పని గంటల పెంపు విధానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించడంపై బడే భాయ్ చోటే బాయ్ ఇద్దరు ఒకటేనని తేలిపోయిందని ధ్వజమెత్తారు.పని గంటల పెంపు వల్ల కార్మికులు ఒత్తిడికి గురవుతారని, దీనివల్ల అనేక మానసిక శారీరక సమస్యలు వస్తాయనీ కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి ఈ నిర్ణయాన్ని ఉపసంహరించాలని లేనిపక్షంలో దశల వారీగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలకు శ్రీకారం చూడతామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐటీయూసీ, బీఆర్‌టీయూ, సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు ఐ.కృష్ణ, బండి నాగేశ్వరరావు, శంకర్ రెడ్డి, ఏ జే.రమేశ్, జిల్లా నాయకులు సారంగపాణి, గౌని నాగేశ్వరరావు, నమిళ్ల సంజీవ్, దొడ్డా రవికుమార్, సత్య, గెద్దాడి నగేశ్, నారాయణ, మల్లికార్జున్, లక్ష్మి, శ్రీమన్నారాయణ, పావని, విజయ పాల్గొన్నారు

# పలు కుటుంబాలకు మాజీ

## ఎమ్మెల్యే నోముల భగత్ పరామర్శ




త్రిపురారం, జూలై 07 : త్రిపురారం మండలంలోని మాటూరు గ్రామానికి చెందిన కళాకారుడు కలకొండ శ్రీనివాస్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ సోమవారం శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం దుగ్గేపల్లి గ్రామానికి చెందిన కందుల రమేశ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. చెన్నాయిపాలెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు కొనకంచి సత్యనారాయణ కంటి ఆపరేషన్ చేయించుకుని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆయన నివాసానికి చేరుకుని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పామోజు వెంకటాచారి, మాజీ మార్కెట్ ఛైర్మన్ కామర్ల జానయ్య, పీఏసీఎస్ వైస్ ఛైర్మన్ గుండెబోయిన వెంకన్న, బైరం కృష్ణ, అనుముల శ్యామ్‌సుందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ మజ్జిగపు వెంకట్‌రెడ్డి, జంగిలి శ్రీను, పొలగాని నరసింహాగౌడ్, చింతకాయల యాదయ్య, వెంకటయ్య, మడుపు వెంకటేశ్వర్లు, ధనావత్ రవి, కొండలు, రామలింగయ్య, సందీప్, గోపి, ఇసాక్ పాల్గొన్నారు.

# గంజాయి, ఇసుక మాఫియాకు అడ్డాగా కోదాడ



కోదాడ, జులై 07 : గంజాయి, ఇసుక మాఫియాకు కోదాడ అడ్డాగా మారిందని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. సోమవారం కోదాడలోని తన నివాసంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. తెలంగాణ, ఆంధ్రా సరిహద్దుల నుండి గంజాయి కోదాడ డివిజన్‌లోని మండలాలతో పాటు గ్రామాలకు విస్తరించడంతో యువత మత్తులో మునిగి నిర్వీర్యం అవుతున్నట్లు తెలిపారు. ఇటీవల కోదాడ మండలం దొరకుంట, అనంతగిరి మండలంలోని పలు గ్రామాల్లో గంజాయి పట్టుబడ్డ విషయాన్ని ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. గతంలో గంజాయి, ఇసుక అక్రమ రవాణా జరుగుతోందని గగ్గోలు పెట్టిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఉత్తమ్ పద్మావతి ఇప్పుడేం ఏం సమాధానం చెప్తారని ఆయన ప్రశ్నించారు.అస్తవ్యస్తంగా పట్టణ, గ్రామీణ వ్యవస్థ అధికార యంత్రాంగం మద్దతుతో గంజాయి, ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా జరుగుతున్నప్పటికీ, నియోజకవర్గ ప్రజల అభివృద్ధే లక్ష్యమని గొప్పలు చెప్పుకునే మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి దంపతులు నిలువరించలేకపోయారని, పాలన గాడి తప్పిందన్నారు. పైలట్ ప్రాజెక్ట్ గ్రామాల పేరిట పాలేరు వాగు పరివాహక ప్రాంతం నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తూ ఎక్కువ రేటుకు అమ్ముతున్నప్పటికీ పట్టించుకునే దిక్కేలేదని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పట్టణాలు, పల్లెలు పచ్చదనంతో కళకళలాడితే, నేడు గ్రామాల్లో ట్రాక్టర్ డీజిల్‌కు డబ్బులు లేక పారిశుధ్యం లోపంతో కంపు కొడుతున్నాయని విమర్శించారు. ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి ఎన్ని సమీక్షలు చేసినా ఆచరణలో మాత్రం ఒక్క అడుగు కూడా ముందుకు సాగడం లేదన్నారు. కోదాడ ప్రభుత్వ దవాఖానాలో రెండేడ్లుగా ప్రసూతి వైద్యురాలు లేక నిరుపేదలు ప్రైవేట్ దవాఖానాలను ఆశ్రయించాల్సి వస్తుందన్నారు.బీసీ రిజర్వేషన్‌కు చట్టబద్ధత తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో పాటు రైతులకు అవసరమైన యూరియాను కూడా సకాలంలో సరఫరా చేయకపోవడం దురదృష్టకరమన్నారు. సంబంధిత శాఖల అధికారులను అప్రమత్తం చేసి సమస్యలు పరిష్కరించకపోతే ప్రజలతో కలిసి ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని ఆయన హెచ్చరించారు. సమస్యలు పరిష్కరించకపోతే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పరాభవం తప్పదన్నారు. స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత చేసిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు సుంకర అజయ్ కుమార్, కవిత, రమేశ్, నర్సిరెడ్డి, భూపాల్ రెడ్డి, సురేశ్, నయీమ్, మధుసూదన్ రెడ్డి, కర్ల సుందర్ బాబు, లలితా రామారావు, వెంకట్, చంద్రశేఖర్, ఇమ్రాన్ ఖాన్, ఉపేందర్, నాయకులు పాల్గొన్నారు.

## బోగస్ ఓట్లు తొలగించాలి : తాసీల్దార్ అనిత




రాజాపేట, జులై 07 : రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా బోగస్ ఓట్లను గుర్తించి తొలగించాలని రాజాపేట తాసీల్దార్ అనిత బీఎల్‌ఓలకు సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్‌లో ఏర్పాటు చేసిన బూత్ స్థాయి అధికారుల శిక్షణా కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. అర్హత ఉండి, స్థానికంగా నివాసం ఉండే ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆడపిల్లల తల్లిదండ్రులు తమ పిల్లలకు ఓటు హక్కు నమోదు చేయించడంలో నిర్లక్ష్యంగా ఉంటున్నారని, అలాంటి వారికి ఓటు హక్కుపై అవగాహన కల్పించి జాబితాలో నమోదు చేసుకునే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసీల్దార్ అశోక్, వెంకటేశ్వరరెడ్డి, మాస్టర్ ట్రైనర్స్ హరనాథ్ రెడ్డి, దూడల వెంకటేశ్, రాజు, దినేశ్, ఉమాశేఖర్, ఉదయకుమార్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాల కల్పనకు ప్రత్యేక చర్యలు



చర్లపల్లి, జూలై 7 : నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. కాప్రా సర్కిల్, చర్లపల్లి డివిజన్ పరిధిలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో జిల్లా వాసవి మిత్ర మండలి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నోట్‌బుక్స్, వివిధ సామాగ్రిని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా వాసవి మిత్ర మండలి పలు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని, పేదల సంక్షేమానికి కృషి చేయడం హర్షణీయమన్నారు. అనంతరం వాసవి మిత్ర మండలి ప్రతినిధులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో వాసవివాత్ర మండలి అధ్యక్ష, కార్యదర్శులు పెద్ది నాగరాజుగుప్తా. రెబిల్లి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయురాలు నందిని, ప్రతినిధులు రాముని తిరుమల్లేశ్, గంప కృష్ణ, అమర కృష్ణ, అనుముల నర్సింగ్‌రావు, నగేశ్, శ్రావణ్‌కమార్, ముత్యాలు, శ్రీనివాస్, చందా సంతోష్, కూర శ్రీనివాస్, మురళి, వీబీవీ.కృష్ణ, నాగేశ్వర్‌రావ, హనుమంత్‌రావు, రామచంద్రా, తారకేశ్వర్, భగవాన్, కైలాసం, సంతోష్, శ్రీనివాస్, జగదీష్, నాగరాజు, తాటి శ్రీనివాస్, నవీన్, అరుణ్, శివ, గిరిబాబు, నేమూరి మహేశ్‌గౌడ్, ఎంకిరాల నర్సింహ్మ, లక్ష్మినారాయణ, బాల్‌రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

# న్యూ వియర్ వెల్ దుస్తుల షోరూమ్ ముందే ఓనర్ కాల్చివేత



**న్యూఢిల్లీ:** పంజాబ్‌లో ఇవాళ షాకింగ్ మర్డర్ ఘటన జరిగింది. అబోహర్ సిటీలో న్యూ వియర్ వెల్ షోరూమ్ ఓనర్ సంజయ్ వర్మను కాల్చి చంపారుల. ఉత్తర భారతంలో న్యూ వియర్ వెల్ కంపెనీ దుస్తులకు పేరున్నది. అయితే ఇవాళ పట్టపగలే ఈ ఘటన చోటుచేసుకున్నది. స్వంత షోరూమ్ ముందే అతన్ని హతమార్చారు. ప్రత్యక్ష సాక్షుల ప్రకారం ముగ్గురు వ్యక్తులు మోటర్‌బైక్‌పై వచ్చి .. షోరూమ్ ముందే వర్మపై ఫైరింగ్‌కు పాల్పడ్డారు. ఆ తర్వాత అక్కడ నుంచి పరారీ అయ్యారు.పరారీ అయిన దుండగులు కొంత దూరం పరుగు తీసి ఆ తర్వాత ఓ మోటర్‌సైకిల్‌ను ఎత్తుకెళ్లారు. షాపు నుంచి బయటకు రాగానే వర్మపై కాల్పులు చోటుచేసుకున్నాయి. కాల్పుల శబ్దం వినబడగానే.. స్థానిక షాపుఓనర్లు, పాదచారులు భయంతో పరుగులు తీశారు. క్రిటికల్ కండీషన్‌లో వర్మను ఆస్పత్రికి తరలించారు. కానీ అతను మృతిచెందినట్లు డాక్టర్లు చెప్పారు. షూటింగ్‌కు పాల్పడి పరారీ అయిన అనుమానితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు.నిందితులను పట్టుకునేందుకు సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు నిందితుల్ని పట్టుకోనున్నట్లు చెప్పారు. ఏ ఉద్దేశంతో హత్య చేశారో ఇంకా తెలియరాలేదు. ఉత్తర భారత దేశంలో న్యూ వియర్ వెల్ కంపెనీకి ప్రత్యేక పేరున్నది. ఆ షాపు కస్టమర్లలో ఎక్కువగా సివిల్, పోలీస్, జుడిషియల్ ఆఫీసర్లు ఉన్నారు. వర్మహత్య నేపథ్యంలో స్థానిక మార్కెట్‌ను ఇవాళ బంద్ చేశారు.

# నల్లబెల్లిలో యూరియా కోసం బారులు తీరిన రైతులు



**నల్లబెల్లి, జూలై 07:** నల్లబెల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ఎదుట యూరియా కోసం రైతులు బారులు తీరారు. మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్ ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో పాటు రైతులకు సకాలంలో యూరియా పంపిణీ చేయకపోవడం ఏమైనా చర్య అని రైతులు వాపోతున్నారు. ఒక్కో బస్తాకు ఒక నానో యూరియాను కట్టబెడుతూ రైతులను ముప్పతిప్పలు పెడుతున్నారని దుమ్మెత్తి పోస్తున్నారు.కేసీఆర్ ప్రభుత్వంలో ఏనాడు యూరియా కొరత రాలేదని నేడు వ్యవసాయ పనులన్నీ పక్కనపెట్టి ఎరువుల దుకాణాల ఎదుట నిలబడిన ఒక్క బస్తా యూరియా కూడా లభించడం లేదని చిన్న తండా కు చెందిన మహిళ రైతు అజ్మీర విజయ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించకపోవడంతో పాటు కనీసం అప్పులు తెచ్చి వ్యవసాయం చేస్తున్న తమకు యూరియా అందించకపోవడం పట్ల రేవంత్ సర్కారు పై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# మిషన్ భగీరథ నీటిలో వానపాములు.



**నర్సాపూర్:** గత ప్రభుత్వ పథకాల కొనసాగింపులో కాంగ్రెస్ సర్కార్ చెప్పేదొకటి చేస్తున్నది మరొకటి. బీఆర్ఎస్ హయాంలో ప్రారంభించిన ప్రతి పనిని నిర్లక్ష్యం చేస్తూ వస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటికీ మంచినీటిని సరఫరా చేసే మిషన్ భగీరథను కూడా గాలికొదిలేసింది. ఉన్నతాధికారుల అజమాయిషీ లేకపోవడంతో క్షేత్రస్థాయి సిబ్బంది పనితీరు ఆడిందే ఆట పాడిందే పాట అన్నట్లుగా కొనసాగుతున్నది. నర్సాపూర్ మున్సిపాలిటీలో ని రెండో వార్డులో సరఫరా చేసిన భగీరథ నీటిలో వానపాములు (ఎర్రలు) దర్శనమిస్తున్నాయి. వానపాములతోపాటు ఇసుక రావడంతో కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వర్షాకాలంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రభుత్వం, అధికారులు ఓవైపు అవగాహన కల్పిస్తుంటే, మిషన్ భగీరథ తాగునీటిలో వానపాములు రావడం విడ్డూరంగా ఉందంటున్నారు కాలనీవాసులు. శుభ్రమైన నీటిని అందివ్వకుండా ప్రజారోగ్యాలతో చెలగాటం ఆడుతున్నారని పలువురు మండిపడుతున్నారు. కలుషితమైన నీటిని తాగడం వలన రోగాల బారిన పడే అవకాశాలు ఉన్నాయని, ఇప్పటికైనా మిషన్ భగీరథ ద్వారా శుభ్రమైన నీటిని అందివ్వాలని కాలనీవాసులు చెన్నయ్య తదితరులు కోరుతున్నారు.

# దారుణం.. రైలు బోగీలో మహిళపై సామూహిక అత్యాచారం ఆపై రైలు పట్టాలపై పడేసి..!



**హర్యానా** ఆమె వివాహిత మహిళ. భర్తతో గొడవపడి బయటికి వెళ్లింది. రాత్రి రైల్వేస్టేషన్‌లో ఒంటరిగా కూర్చున్న ఆమెను ఓ వ్యక్తి రైలు బోగీలోకి తీసుకెళ్లి అత్యాచారం చేశాడు. ఆ తర్వాత అతని ఇద్దరు స్నేహితులు అక్కడికి వచ్చి వాళ్లు కూడా అత్యాచారానికి పాల్పడ్డారు. ఆ తర్వాత నిస్సహాయ స్థితిలోకి వెళ్లిన మహిళను సోనిపట్‌కు తీసుకెళ్లి రైలు పట్టాలపై పడేసి పారిపోయారు. రైలు కాలు పైనుంచి పోవడంతో ఆమె కాలు తెగిపోయింది. హర్యానా లోని పానిపట్ లో ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళ్తే.. పానిపట్‌కు చెందిన మహిళ ఈ నెల 24న భర్తతో గొడవ పెట్టుకుని బయటికి వెళ్లింది. గతంలో కూడా ఇలాగే వెళ్లి మరుసటి రోజు తిరిగి రావడంతో అతడు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయలేదు. అయితే రెండు రోజులైనా రాకపోవడంతో జూన్ 26న ఖ్విల్లా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు సదరు మహిళ కోసం గాలింపు చేపట్టారు. ఎట్టకేలకు జూలై 6న (ఆదివారం) పోలీసులకు ఆమె ఆచూకీ లభ్యమైంది. కాలు కోల్పోయి సోనిపట్‌లోని ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆమె ఆదివారం స్పృహలోకి వచ్చి జరిగిన దారుణం గురించి వెల్లడించింది.తాను భర్తతో గొడవ తర్వాత పానిపట్ రైల్వేస్టేషన్‌కు వెళ్లి కూర్చున్నానని, అక్కడికి ఓ వ్యక్తి మీ భర్త పంపించాడని చెప్పి వచ్చాడని, ఇంటికి తీసుకెళ్తానని చెప్పి ఓ ఖాళీ రైలుబోగీలోకి తీసుకెళ్లాడని, అక్కడ తనపై అత్యాచారానికి పాల్పడ్డాడని, ఆపై మరో ఇద్దరిని పిలిపించి అత్యాచారానికి పాల్పడ్డారని, వాళ్లతో పెనుగులాడి తాను అలసిపోయానని, నిస్సహాయ స్థితిలో తనను సోనిపట్‌కు తీసుకెళ్లి రైలుపట్టాలపై పడేసి పారిపోయారని, రైలు కాలుపై నుంచి వెళ్లడంతో తను కాలు కోల్పోయానని, ఆ తర్వాత ఏం జరిగిందో తనకు తెలియదని, స్పృహ వచ్చేసరికి ఆస్పత్రిలో ఉన్నానని ఆమె చెప్పారు.ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సామూహిక అత్యాచారానికి పాల్పడిన నిందితుల కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.

# త్రిపురలోని బీజేపీ సంకీర్ణ ప్రభుత్వంలో టెన్షన్



**అగర్తల:** త్రిపురలోని బీజేపీ సంకీర్ణ ప్రభుత్వంలో టెన్షన్ పరిస్థితులు కనిపిస్తున్నాయి. కూటమి ప్రభుత్వానికి తమ మద్దతు ఉపసంహరిస్తామని తిప్రా మోథా పార్టీ (టీఎంపీ) ఎమ్మెల్యే రంజిత్ దేవ్‌బర్మ శనివారం హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ఆ పార్టీ చీఫ్ ప్రద్యోత్ కిషోర్ మాణిక్య దేవ్‌బర్మ గవర్నర్ ఇంద్రసేన రెడ్డితో ఆదివారం సమావేశం కావడం కలకలం రేపింది. మాజీ సీఎం, బీజేపీ ఎంపీ బిప్లావ్ కుమార్ దేబ్ టీఎంపీ చీఫ్‌ను కలిసిన తర్వాత ఈ పరిణామం జరిగింది. దీంతో సీఎం మాణిక్ సాహా నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంలో చీలికలపై ఊహాగానాలు వెల్లువెత్తాయి.కాగా, 2024 మార్చిలో సంతకం చేసిన త్రైపాక్షిక ఒప్పందాన్ని అమలు చేయడంలో పురోగతి లేకపోవడం, అక్రమ చొరబాట్లపై తగిన చర్యలు తీసుకోకపోవడం, రాష్ట్రంలో రోహింగ్యాలు, బంగ్లాదేశ్ వలసదారులకు సంబంధించి హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ మే నెలలో జారీ చేసిన నోటిఫికేషన్ తర్వాత టీఎంపీలో అసంతృప్తి పెరిగింది. ఈ నేపథ్యంలో బీజేపీ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వానికి మద్దతు వెనక్కి తీసుకోవాలని యోచిస్తున్నది.మరోవైపు 2023 అసెంబ్లీ ఎన్నికల్లో 60 సీట్లకుగాను టీఎంపీ తొలిసారి ఒంటరిగా 42 స్థానాల్లో పోటీ చేసింది. 13 సీట్లు గెలిచింది. బీజేపీ, ఐపీఎఫ్‌టీ కూటమి కలిసి పోటీ చేశాయి. అయితే మ్యాజిక్ ఫిగర్ 31 కంటే ఒక స్థానం అదనంగా 32 సీట్లలో బీజేపీ, ఐపీఎఫ్‌టీ ఒక స్థానంలో విజయం సాధించాయి.

# నాలుగు సార్లు ఓడిపోయాడు




**హైదరాబాద్** ఏటా ఆషాఢ మాసంలో వచ్చే బోనాల పండుగ అంటే హైదరాబాద్ నగర ప్రజలకు సంబరమే. నెల రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో నగర ప్రజలు పెద్దఎత్తున పాల్గొని అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించి.. కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి వేడుకల్లో పాల్గొంటారు. అంగరంగ వైభవంగా నిర్వహించే బోనాల పండుగ వేడుకల్లో అమ్మవారికి నైవేద్యాలు, జాతరలు, రథం బండ్ల ఊరేగింపులు.. ఇలా చెప్పుకుంటూ పోతే ఈ ఆషాఢ మాసం అంతా ఎటు చూసినా పండుగ వాతావరణమే. ఈ నేపథ్యంలో హైదరాబాద్–నాంపల్లి నియోజకవర్గంలోని 81 మందిర్ కమిటీలకు బోనాలు పండుగ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సమావేశంలో పలు ఆసక్తికర సంఘటనలు కూడా చోటు చేసుకున్నాయి. ఆ పూర్తి వివరాలు తెలుసుకుందాం..నాంపల్లి నియోజకవర్గంలో బోనాలు పండుగ వేడుకల్లో భాగంగా ఎమ్మెల్సీ దయానంద్, నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్, కాంగ్రెస్ నేత ఫిరోజ్ ఖాన్ నాయకత్వంలో 81 మందిర్ కమిటీలకు చెక్కులను పంపిణీ చేశారు. కాంగ్రెస్, పార్టీల సహకారంతో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం అట్టడుగు స్థాయిలో సాంస్కృతిక సామరస్యం, పండుగ వాతావరణాన్ని పెంపొందించే దిశగా సాగుతోందని నేతలు అభిప్రాయపడ్డారు. హైదరాబాద్ నగరం సంప్రదాయాన్ని, ప్రజల సంక్షేమాన్ని పరిరక్షించే విధంగా ఈ బోనాల పండుగ వేడుకలు నిర్వహించే క్రమంలో నగర ప్రజలకు ఎలాంటి అవసరాల్లోనైనా పార్టీల పరంగా కాకుండా పాలనాపరంగా అండగా నిలిచేలా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలియజేశారు.ఇదంతా ఇలా ఉండగా.. బోనాల పండుగ సందర్భంగా అమ్మవారి చెక్కుల పంపిణీ కార్యక్రమం ఇద్దరి నేతలను ఒకటి చేసినట్లుగా కనిపించింది. చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆసక్తికర సంఘటనలు చోటు చేసుకున్నాయి. నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్, కాంగ్రెస్ నేత ఫిరోజ్ ఖాన్ నాంపల్లి నియోజకవర్గంలో ఎక్కడ, ఎప్పుడు ఎదురుపడినా గొడవలు చోటు చేసుకునేవి. ఇద్దరు నేతలకు ఒకరిపై మరొకరికి విమర్శలు చేసుకునే పరిణామాలే కనిపించేవి. అలాంటిది తాజా సంఘటనలో ఇద్దరూ నేతలు ఒకే వేదికని పంచుకోవడం, పక్కపక్కనే ఉన్నా ఎలాంటి విమర్శలకు తావు ఇవ్వకుండా పరస్పరం ఒకరినొకరు సామరస్యంగా ఉండడం కొత్తగా అనిపించింది.నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ చెక్కులు పంపిణీ చేస్తున్న క్రమంలో తనతో పాటుగా ఫిరోజ్ ఖాన్ చేతుల మీదుగా కావాలనే ఇప్పించడం విశేషం.

# నేను పాక్ సైన్యానికి నమ్మకమైన ఏజెంట్‌ను



**ముంబై** 26/11 పేలుళ్ల కేసులో ప్రధాన నిందితుడు తహవ్వుర్ హుస్సేన్ రాణా అరెస్టైన విషయం తెలిసిందే. ప్రస్తుతం అతను ఎన్ఐఏ కస్టడీలో ఉన్నారు. ఈ సందర్భంగా తహవ్వుర్‌ను ఎన్ఐఏ అధికారులు విచారిస్తున్నారు. విచారణ సందర్భంగా అతడు ముంబై ఉగ్రదాడి వెనుక తన పాత్రను అంగీకరించినట్లు తెలిసింది. ఈ మేరకు సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా ఇండియా టుడే నివేదించింది.ఢిల్లీలోని తీహార్ జైలు లో ఎన్ఐఏ కస్టడీలో ఉన్న తహవ్వుర్ విచారణలో.. తాను పాకిస్థాన్ సైన్యానికి నమ్మకమైన ఏజెంట్‌ను అని చెప్పినట్లు సదరు నివేదిక వెల్లడించింది. అంతేకాదు తాను, తన స్నేహితుడైన డేవిడ్ హెడ్లీకి పాక్‌కు చెందిన లష్కరే తోయిబాతో సంబంధాలు ఉన్నట్లు కూడా అంగీకరించినట్లు సదరు వర్గాలు తెలిపాయి. ఈ ఉగ్ర సంస్థ ప్రధానంగా గూఢచారి నెట్‌వర్క్‌గా పనిచేస్తుందని కూడా రాణా ఎన్ఐఏకి చెప్పినట్లు సమాచారం. ముంబై పేలుళ్ల కేసులో రాణా ప్రధాన నిందితుడు. అతడు పాకిస్థాన్ సంతతికి చెందిన కెనడా పౌరుడు. ముంబై ఉగ్రదాడి కుట్రదారు డేవిడ్ కోల్‌మాన్ హెడ్లీతో తహవూర్ రాణాకు సన్నిహిత సంబంధాలున్నాయి. ఇద్దరూ కలిసి ఉగ్రదాడికి ప్రణాళిక రచించారు. దాడి అనంతరం అమెరికాకు పారిపోయాడు. 2009లో రాణాను అక్కడి అధికారులు అరెస్ట్ చేశారు. అప్పటి నుంచి అమెరికాలోని జైలులో శిక్ష అనుభవిస్తున్న రాణాను అగ్రరాజ్యం ఇటీవలే భారత్‌కు అప్పగించింది. ప్రస్తుతం అతడు ఎన్ఐఏ కస్టడీ లో ఉన్నారు.కాగా భారత్‌లో అక్రమంగా చొరబడిన 10 ఉగ్రవాదులు 2008 నవంబర్ 26న తమ నరమేధం మొదలుపెట్టారు. రెండు లగ్జరీ హోటళ్లు, రైల్వేస్టేషన్, జెవిస్ సెంటర్ ఇలా నాలుగు వేర్వేరు ప్రాంతాల్లో ఏకంగా 60 గంటలపాటు సాగిన నరమేధంలో 166 మంది ప్రాణాలు కోల్పోయారు. వారిలో పలువురు భద్రతాసిబ్బంది కూడా ఉన్నారు. భద్రతా బలగాల దాడిలో 9 మంది ఉగ్రవాదులు హతమయ్యారు. మరో ఉగ్రవాది కసబ్‌ను ప్రాణాలతో పట్టుకున్నారు. ఆ తర్వాత అతడికి ఉరిశిక్ష విధించారు.

# కేంద్ర మంత్రిని కాదు, నా వద్ద నిధులు కూడా లేవు : హిమాచల్‌లో వరదలపై కంగనా రనౌత్ వ్యాఖ్యలు



**హిల్‌స్టేట్ హిమాచల్ ప్రదేశ్ ః** గత కొన్ని రోజులుగా కుండపోత వర్షాలు అతలాకుతలం చేస్తున్న విషయం తెలిసిందే. ఈ వర్షాల కారణంగా జనజీవనం స్తంభించిపోయింది. భారీగా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించింది. ఈ వర్షాలకు మండి జిల్లా తీవ్రంగా ప్రభావితమైంది.ఈ సందర్భంగా మండి జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాన్ని బాలీవుడ్ నటి, మండి నియోజకవర్గ బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ సందర్శించారు. జిల్లాలోని తునాగ్‌లో వరద బాధితులతో మాట్లాడారు. అనంతరం జిల్లాలో తాజా పరిస్థితిపై అధికారులను ఆరా తీశారు. ఈ సందర్భంగా విపత్తు సహాయక చర్యలను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. తాను కేంద్ర కేబినెట్‌లో లేనని, తన వద్ద నిధులు కూడా లేవని పేర్కొన్నారు.'నేను కేంద్ర మంత్రివర్గంలో లేను. నా దగ్గర విపత్తు సహాయానికి నిధులుకూడా లేవు' అంటూ కంగన వ్యాఖ్యానించారు. కేంద్రం నుంచి ఆర్థిక సహాయం అందించేందుకు తాను అన్ని ప్రయత్నాలు చేస్తున్నానని ఈ సందర్భంగా కంగన తెలిపారు. విపత్తుల సమయంలో మండి ప్రజలకు ఎంపీ అందుబాటులో లేరంటూ కాంగ్రెస్ నేతలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎంపీ పర్యటన ఆసక్తికరంగా మారింది. భారీ వర్షాలకు హిమాచల్ అతలాకుతలం..భారీ వర్షాలు, విరిగి పడుతున్న కొండ చరియలు, ఆకస్మిక వరదలతో హిల్ స్టేట్ హిమాచల్‌ప్రదేశ్ అతలాకుతలమవుతోంది. జూన్ 20న రుతుపవనాలు ప్రారంభమైనప్పటి నుంచి జులై 6 నాటికి దాదాపు 23 ఆకస్మిక వరదలు సంభవించాయి. 19 క్లౌడ్ బరస్ట్‌లు 16 చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి . ఈ ప్రకృతి విపత్తులో భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించింది.వర్షాల కారణంగా సంభవించిన ప్రమాదాల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకూ మరణించిన వారి సంఖ్య 78కి పెరిగినట్లు అధికారులు తాజాగా వెల్లడించారు. ఇందులో వర్ష సంబంధిత ఘటనల్లో 50 మంది ప్రాణాలు కోల్పోగా.. రోడ్డు ప్రమాదాల్లో 28 మంది మరణించినట్లు రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ తెలిపింది. 'హిమాచల్ ప్రదేశ్‌లో వర్షాల కారణంగా సంభవించిన ఘటనల్లో జులై 6 నాటికి మొత్తం మరణించిన వారి సంఖ్య 78కి చేరుకుంది' అని వెల్లడించింది. ఇక ఈ వర్షాలు, వరదల కారణంగా 37 మంది గల్లంతయ్యారు. వారి కోసం సహాయ బృందాలు తీవ్రంగా గాలిస్తున్నాయి. మరోవైపు 115 మంది గాయపడ్డారు. ఈ విపత్తు కారణంగా దాదాపు రూ.500 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు ప్రభుత్వం అంచాన వేస్తోంది. భారీ వర్ష సూచనమరోవైపు నేడు రాష్ట్ర వ్యాప్తంగా ఉరుములు, మెరుపులతో కూడి భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. అదేవిధంగా జులై 8, 9 తేదీల్లోనూ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. ఈ మేరకు పలు జిల్లాలకు అలర్ట్ జారీ చేసింది. సిర్మౌర్, కాంగ్రా, మండి.. ఈ మూడు జిల్లాలకు రెడ్ అలర్ట్ ఇచ్చింది. సిమ్లా, సోలన్, హమీర్‌పూర్, బిలాస్‌పూర్, ఉనా, కులు, చంబా.. ఈ ఏడు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

# బ్రిక్స్ అనుకూల దేశాలపై 10 శాతం అదనపు టారిఫ్‌లు




**అమెరికా** టారిఫ్‌ల విషయంలో కఠిన వైఖరి అవలంభిస్తోన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. తాజాగా కీలక ప్రకటన చేశారు. బ్రిక్స్ సదస్సు వేళ కీలక హెచ్చరికలు చేశారు. బ్రిక్స్ అనుకూల దేశాలపై 10 శాతం అదనపు సుంకాలు తప్పవని హెచ్చరిం చారు. బ్రిక్స్ దేశాలు అమెరికా వ్యతిరేక విధానాలను అవలంబి స్తున్నాయని ఈ సందర్భంగా ట్రంప్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు ట్రూత్‌లో పోస్టు పెట్టారు. 'అమెరికా వ్యతిరేక విధానా లను అవలంభిస్తున్న బ్రిక్స్ అనుకూలంగా ఉన్న ఏదేశానికైనా అదనంగా 10 శాతం సుంకాలు విధిస్తాం. ఇందులో ఎలాంటి మినహాయింపులూ ఉండవు' అని ట్రంప్ తన పోస్టులో రాసుకొచ్చారు. బ్రెజిల్ వేదికగా జరుగుతున్న బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు వేళ ట్రంప్ నుంచి ఈ హెచ్చిరకలు రావడం సంచలన ంగా మారింది.బ్రెజిల్‌లోని రియో డీ జెనీరలో బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు జరుగుతోంది. ఈ సదస్సుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరయ్యారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్ర దాడిని బ్రిక్స్ దేశాలు తీవ్రంగా ఖండించాయి. ఉగ్రదాడులు ఎక్కడ జరిగినా ముక్త కంఠంతో ఖండిస్తున్నామని, టెర్రరిజం ఏ రూపంలో ఉన్న వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశాయి. ఐక్యరాజ్య సమితి గుర్తించిన ఉగ్రవాదులు, ఉగ్ర సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాయి. ఈ మేరకు 'రియో డీ జెనీరో డిక్లరేషన్'ను సభ్యదేశాలు విడుదల చేశాయి.'ఏప్రిల్ 22న జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా వ్యతిరేకిస్తున్నాం. క్రాస్ బార్డర్ టెర్రరిజంతోపాటు ఉగ్రమూకలకు నిధులు అందిస్తూ, ఆశ్రయం కల్పించడాన్ని ఖండిస్తున్నారు. ఉగ్రవాదంపై పోరాటంలో కలిసికట్టుగా ముందుకు వెళ్తాం. ఐక్యరాజ్య సమితి గుర్తించిన ఉగ్రవాదులు, ఉగ్ర సంస్థల పట్ల కఠినంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం' అని అందులో పేర్కొన్నాయి. అయితే ఈ తీర్మానంలో ఎక్కడా పాకిస్థాన్ పేరు ప్రస్తావించలేదు.

న్యూస్-9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# మొక్కల పెంపకం మన బాధ్యత కాదా

ఇమొక్కలు నాటడం, సంరక్షించడం నిత్యకృత్యంగా కావాల్సిన కార్యక్రమాన్ని ప్రజలు మరిచి పోయారు. గతంలో చెరువుల,పొలంగట్లు, ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటడం విధిగా భావించేవారు. రైతులు నిత్యం ఏదో ఒక మొక్కను నాటుతూపచ్చదనానికి పాటుపడేవారు. కానీ కాలం మారింది. ప్రజల జీవన విధానం మారింది. దీంతో పర్యావరణ రక్షణకు అవసరమైన మొక్కలను పెంచడం మానేశారు. దీనికితోడు వెనకటికి పెంచిన మొక్కలను తెగనమ్ముతున్నారు. దీంతో గ్రామాలన్నీ ఎడారులుగా మారుతు న్నాయి. మొక్కలు పెంచడం కూడా ప్రభుత్వానిదే బాధ్యత అన్నట్లుగా తయారయ్యింది. ఇందులో తమ ప్రమేయం లేదన్నట్లుగా ప్రజలు మిన్నకుండిపోతున్నారు. వాతవరణ ప్రతికూలతలు అనుభవంలోకి వస్తున్నా..మొక్కలను పెంచడం, చెరువులను సంరక్షించడం వంటి పనులు మానేశారు. సముద్రతీరంలో ఉండే మడ అడవులను కూడా ధ్వంసం చేసిన చరిత్రకొందరిది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రజలు మొక్కల పెంపకంపై పెద్దగా శ్రద్ద చూపడం లేదు. అడవుల నరికివేత కారణంగా గ్రామాల్లో కోతులు స్వైర విహారం చేస్తున్నాయి. పంటలను నాశనం చేస్తున్నాయి. దీంతో పంటలను కాపాడుకునేందుకు రైతులు నానా తంటాలు పడుతున్నారు. మొక్కలు పెంచితే కొతులు వస్తాయని కొత్త సిద్దాంతం ఇప్పుడు వల్లె వేస్తున్నారు. దీంతో పొలంగట్ల వద్ద కూడా ఉన్నచెట్లు మాయం అవుతున్నాయి. అడవులతో పాటు, కొండలు,గుట్టలను కూడా నేలమట్టం చేసేస్తున్నారు. దీంతో పర్యావరణ విధ్వంసం జరుగుతున్నా పట్టించుకోవడం లేదు. ఈ కక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం సోమవారం నుంచి మొదలు అయ్యింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అటవీశాఖ మంత్రి కొండా సురేఖతో కలిసి హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో అధికారికంగా ప్రారంభించారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలోనూ హరితహారం విరివిగా చేపట్టారు. ఎవు కార్యక్రమం చేపట్టినా మార్పు రావడం లేదు. ఎందుకంటే ఉద్యమంగా మొక్కల పెంపకం సాగితే తప్ప మార్పు కనిపించదు. ఇకపోతే వన మహోత్సవానికి అటవీశాఖ అధికారులు నెల రోజుల నుంచి తీవ్ర కసరత్తు చేస్తున్నారు. ఇతర శాఖల ఉన్నతాధికారుల సమన్వయంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయ వంతంగా పూర్తిచేయాలని ప్రణాళికలు రూపొందించారు. వర్షాలు కురుస్తున్న ప్రాంతాల్లో మొక్కలు నాటే నాటేందుకు సిద్ధమయ్యారు. ఈ ఏడాదిలో వనమహోత్సవంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 18.02 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. గతంలో మాదిరిగా కాకుండా నాటిన ప్రతి మొక్కను బతికించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ముందస్తు ప్రణాళికలు తయారు చేశారు. ముఖ్యంగా నాటిన మొక్కలకు నీటి సదుపాయం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని భావిస్తున్నారు. గతంలో నాటిన మొక్కలు చనిపోతే వాటి స్థానంలో కొత్త మొక్కలు నాటేవారు. ఒకప్పుడు ఎక్కడ చూసినా వేప, తుమ్మ, మామిడి, మద్రి,రావి ఈత వంటి చెట్లు ఎక్కడపడితే అక్కడ దర్శనం ఇచ్చేవి. కానీ కాలక్రమంలో ఉన్నవి నరికివేయగా, కొత్తగా మొక్కలునాటే పద్దతని ప్రజలు మరచిపోయారు. ఇరు తెలుగు రాష్ట్రాల్లో అను వృక్ష జాతులకు చోటు లేకుండా చేశాయి. కలుపు మొక్కలు, విదేశీ జాతులను తొలగించి, కొత్తగా మళ్లీ మన నేలలలకు అనువైన మనజాతి మొక్కలను నాటాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సాంప్రదాయ స్థానిక మొక్కలను పునరుద్ధరించడానికి, బదులు ఏటా నిర్లక్ష్యం చేస్తున్నారు. కలప, అటవీ పండ్లు, అటవీ పూల జాతులు, వివిధ రకాల వెదురు జాతులను నాటాలని ప్రణాళిక రూపొందించినా అమలు కావడం లేదు. ఇకపోతే తెలంగాణలో రైతులకు వ్యక్తిగత ఆదాయానిచ్చే పండ్ల మొక్కలు పెద్ద ఎత్తున నాటేందుకు పంపిణీ చేస్తున్నారు. ఇంటి ఆవరణంలో పెంచే మొక్కలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ప్రధానంగా పండ్ల మొక్కలను ఎక్కువగా పంపిణీ చేయనున్నారు. ప్రభుత్వ స్థలాల్లో పూల మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకో నున్నారు. జూలై, ఆగస్టు మాసాల్లో మొక్కలు నాటే లక్ష్యం పూర్తి చేస్తేనే, వర్షాకాలం పూర్తయ్యేనాటికి నాటిన మొక్కలు దాదాపు 90 శాతంకు పైగా బతుకుతాయని అటవీ అధికారులు అంచన వేస్తున్నారు. ఈ సారి వంద శాతం మొక్కలు నాటాలని టార్గెట్ పెట్టుకున్నట్లు



అధికారులు పేర్కొంటున్నారు. నాటే మొక్కలను ఇతర ప్రాంతాల నుంచి తీసుకొచ్చి నాటకుండా అదే గ్రామంలో వన నర్సరీల ద్వారా పెంచిన మొక్కలు నాటే అలవాటును ప్రజల్లో ప్రోత్సహించడం అవసరం. మొక్కలు నాటే కార్యక్రమం, వాటిని పెంచేందుకు స్థానిక ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రకృతి ప్రేమికులను భాగస్వాములుగా కాలవాల్సి ఉంది. ప్రతి ఒక్కరు మొక్కలు నాటే విధంగా ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలి. ఇంటి పేరట్లో గులాబీ, మందార, సీతాఫలం, జామ, ఉసిరి, అల్లనేరేడు, మునగ, కానుగ, తులసి, ఈత మొక్కలతో పాటు– పలు ఔషద మొక్కలు, పూల మొక్కలను పంపిణీ చేసి ప్రజలు పెంచేలా చేయాలి. పూల మొక్కలను ప్రభుత్వ స్థలాలు, రహదారులకు ఇరువైపులా, పొలం, చెరువు గట్లు–, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థలు, పరిశ్రమలు, కమ్యూనిటీ కేంద్రాలు, వైద్య శాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు–పాఠశాలలు, కళాశాలల ఆవరణల్లో వివరివిగా నాటాలి. ముఖ్యంగా విద్యార్థులను మొక్కలు నాటేలా కార్యక్రమం చేపట్టాలి. ఈత, తాటి, వేప, చింత, కుంకుడు మొక్కలు నాటించేందుకు ఏటా చర్యలు చేపట్టాలి. పెద్ద ఎత్తున మొక్కలు నాటిన వారిని గుర్తించి ప్రోత్సాహకాలు ఇవ్వడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేయవచ్చు. ఇకపోతే తెలంగాణలో వనమహోత్సవంలో గ్రామీణాభివృద్ధి శాఖ ఇతర శాఖల కంటే ఎక్కువ మొక్కలు నాటనుంది. ఈ శాఖ పరిధిలో 7 కోట్ల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటి వరకు 2.30 కోట్ల మొక్కలు నాటేందుకు కావాల్సిన గుంతలను సిద్ధం చేసి ఉంచారు. ఇంటింటికి ఆరు మొక్కల చొప్పున మొక్కలు పంపిణీ చేయనున్నారు. ఆగస్టు చివరి నాటికి మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఆ శాఖ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. ఈ సారి తాటి, ఈత మొక్కలు నాటేందుకు పెద్దపీట వేశారు. అత్యధికంగా ఈ సంవత్సరం 25 లక్షల మొక్కలు తాటి, ఈత మొక్కలు నాటనున్నారు. అంతే కాకుండా రైతులకు వ్యక్తిగతంగా ఆదాయాన్ని సమకూర్చే పండ్లతోటల మొక్కలు నాటేందుకు తొలి ప్రాధన్యత కల్పించారు. 22 వేల ఎకరాల విస్తీర్ణంలో మొక్కలు పెంచనున్నారు. ప్రజల్లో చైతన్యం తీసుకుని వచ్చేందుకు గ్రామాల వారీగా కార్యక్రమలు చేపడితే మంచి ఫలితం ఉంటుంది. తెలుగు రాష్ట్రాల్లో ఇందుకు కార్యచారణ తో ముందుకు సాగాలి.

# అమెరికాకు తల ఒగ్గితే భవిత అయోమయం



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 2025 జులై 8వ తేదీ నాటికి అమెరికాతో వాణిజ్య ఒప్పందానికి భారతదేశానికి గడువు విధించిన నేపథ్యంలో వాణిజ్యమంత్రి పీయూష్ గోయల్ నేతృత్వంలోని భారత బృందం, జేమీసన్ గ్రియర్ నేతృత్వంలోని అమెరికా బృందంతో వాషింగ్టన్‌లో 2 రోజుల చర్చలు జరిపింది. గోయల్ రెండు రోజుల క్రితం తిరిగి భారత దేశానికి వచ్చినప్పటికీ, వాణిజ్య కార్యదర్శి ఇంకా అమెరికాలో ఉన్నసమయంలో ట్రంప్ ఏకపక్షంగా భారతదేశంతో ఒక పెద్ద వాణిజ్య ఒప్పందాన్ని ప్రకటించాడు. ఇందులో భారతదేశాన్ని మరింత తెరవాలని స్పష్టమైన సందేశం ఉంది. అయితే వివరాలు ఇంకా వెల్లడించలేదు. ఇది ట్రంప్ 2025 మే 10న ప్రకటించిన అమెరికా –మధ్యవర్తిగా ఇండో –పాక్ కాల్పుల విరమణ, దానితో అనుసంధానించిన అమెరికా– భారత వాణిజ్య ఒప్పంద ప్రకటన కొనసాగింపే.ఇది మరోసారి ఆర్‌ఎస్‌ఎస్ ప్రేరేపించిన మోడీ పాలన అమెరికా సామ్రాజ్యవాదానికి చేసిన దౌర్భాగ్యకర నయా వలసవాదానికి తలవంచే విధానాన్ని బయటపెడుతోంది. 2025 ఏప్రిల్ 2న ట్రంప్ ప్రపంచవ్యాప్తంగా రక్షణాత్మక షరతులు, పరిమితులు విధిస్తూ జారీ చేసిన కార్యనిర్వాహక ఆదేశంలో భాగంగా ఉక్కు, అల్యూమినియంలపై 26% పన్నులు విధించడమే కాకుండా, భారత్‌లో తమ మార్కెట్‌కు అడ్డంకులు లేని ప్రవేశం కోసం డిమాండ్ చేశారు. ప్రపంచంలోని తూర్పున చైనా నుండి పశ్చిమ యూరప్, కెనడా వరకు పలు దేశాలు వెంటనే ప్రతిచర్యలు ప్రకటించాయి.లాటిన్ అమెరికా దేశాలు, ఆఫ్రికా దేశాలు కూడా ఈ ఏకపక్ష ట్రంప్ పన్నుల విధింపునకు వ్యతిరేకంగా గళమెత్తాయి. చైనా కౌంటర్ (ప్రత్యర్థిగా పన్నులుగా విధానానికి) టారిఫ్‌లకు ప్రతిచర్యగా ట్రంప్ చైనాతో రెండు దఫాల చర్చలతర్వాత వాణిజ్య ఒప్పందానికి వెళ్లాల్సి వచ్చింది.మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ వంటి మాటలు పలికే మోడీ మాత్రం ట్రంప్ ఏకపక్షంగా బెదిరించే పద్ధతిలో పన్నులను విధించటం గురించి ఏమీ మాట్లాడకపోవడం ఆశ్చర్యకరంగా ఉంది. ఇప్పుడు ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందంలో భారతదేశంలో తక్కువ వేతనంతో పని చేసే రంగాలైన టెక్స్‌టైల్, రత్నాభరణాలు, చర్మవస్తువులు, వస్త్రాలు, ప్లాస్టిక్, రసాయనాలు, రొయ్యలు, నూనెగింజలు, ద్రాక్ష, అరటిపండ్లపై అదనపు 26% పన్నుల నుండి పూర్తి మినహాయింపు కోసం వేడుకుంటుంటే, అమెరికా మాత్రం అధునాతన సాఫ్ట్‌వేర్‌లు, పరిశ్రమల వస్తువులు, ఆటో లు, ముఖ్యంగా ఎలక్ట్రిక్ వాహనాలు, పెట్రో రసాయన ఉత్పత్తులు, వైన్, పాల ఉత్పత్తులు, ఆపిల్స్, ఇంతటితోనే కాకుండా జన్యుపరిణామం చేసిన పంటలపై డ్యూటీ మినహాయింపులు కోరుతోంది.ఈ ఒప్పందం ద్వారా 2025లో 191 బిలియన్ డాలర్లుగా ఉన్న ఇరు దేశాల వాణిజ్యాన్ని 2030 నాటికి 500 బిలియన్ డాలర్లకు పెంచాలన్నది లక్ష్యం. ఈ కొత్త ఒప్పందాన్ని 2025 జులై 8న ప్రకటించే అవకాశం ఉంది. స్వతంత్ర పరిశీలకుల ప్రకారం ట్రంప్ భారతదేశాన్ని మరింతగా తెరవాలి 'ఓపెన్ అప్ ఇండియా' అనేది 'స్టార్టప్ ఇండియా' చొరవను సూచిస్తుంది. ఇది స్టార్టప్‌లు, ఆవిష్కరణలకు మద్దతు ఇచ్చే పర్యావరణ వ్యవస్థను పెంపొందించే లక్ష్యంతో భారత ప్రభుత్వం ప్రధాన కార్యక్రమం. వ్యవస్థాపకత, ఆవిష్కరణలను ప్రోత్సహించడం ద్వారా భారతదేశాన్ని ఉద్యోగ సృష్టికర్తల దేశంగా మార్చడం దీని లక్ష్యం. ఈ చొరవ పన్ను మినహాయింపులు, నిధులకు సులభమైన ప్రాప్యత, మేధో సంపత్తి రక్షణకు మద్దతు వంటి వివిధ ప్రయోజనాలను అందిస్తుంది. కొత్తప్రకటన ఆధారంగా మోడీ పాలన అమెరికా ఉత్పత్తుల కోసం ఎర్రతివాచి పరచడానికి సిద్ధమవుతోంది.2020 నివేదిక ప్రకారం ప్రపంచ బ్యాంకు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఇండెక్స్‌లో భారతదేశం 190 దేశాలలో 63వ స్థానంలో ఉంది. 2014లో 142వ స్థానం నుండి ఇది గణనీయమైన మెరుగుదల. 2021లో ప్రపంచ బ్యాంకు ఈ నివేదికను నిలిపివేసింది. కానీ అప్పటి వరకు భారతదేశం సాధించిన పురోగతి నియంత్రణ సంస్కరణలకు, మరింత వ్యాపార అనుకూల వాతావరణాన్ని సృష్టించడంలో దాని నిబద్ధతను హైలైట్ చేసింది. ఫలితంగా భారత ఔషధ పరిశ్రమపై తీవ్ర ప్రభావంపడడం, డిజిటలైజేషన్, కృత్రిమ మేధ (ఎఐ)వంటి సాంకేతిక విధానాలలో భారత్ కష్టపడి సాధించిన పురోగతిని దెబ్బతీసే పరిస్థితులు ఏర్పడుతాయి. సోయాబీన్, మొక్కజొన్న, ఆపిల్స్, పాలు మొదలైన వాటిపై అమెరికా ఒత్తిడి వల్ల వచ్చే కొత్త పన్ను మినహాయింపుల మొదటగా నష్టపోయేది,బలిపశువులు అయ్యేది రైతాంగమే.అమెరికా వ్యవసాయ ఉత్పత్తులపై తక్కువ పన్నులు, జిపి –(జెనిటికల్లి మాడిఫైడ్ –జన్యుపరంగా మార్పిడి చేయబడింది– ఉదాహరణకు బిటి విత్తనాలు విత్తనాల స్వేచ్ఛా ప్రవేశం, అమెరికా అగ్రిబిజినెస్, బహుళజాతి కంపెనీల (ఎంఎన్‌సిల) స్వేచ్ఛా విస్తరణ భారత వ్యవసాయానికి ఘోర విపత్తుకావడం ఖాయం. ఇది 2020 సెప్టెంబర్‌లో ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఒ) ఆదేశాల ప్రకారం కొవిడ్ సమయంలో నరేంద్ర మోడీ తీసుకొచ్చిన మూడు రైతు చట్టాలను గుర్తుకు తెస్తోంది. అదే విధంగా రెండు దేశాల వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు అమెరికా –భారత పౌర అణు ఒప్పందాన్ని (సివిల్ న్యూక్లియర్ ఒప్పందాన్ని)కూడా ఈ వాణిజ్య ఒప్పందానికి అనుబంధంగా కలిపారు.దీనిలో భాగంగా అణుశక్తి చట్టాన్ని( అటామిక్ ఎనర్జీ చట్టం) సవరించడం, ప్రైవేట్ పెట్టుబడులకు అనుమతులు ఇవ్వడం, న్యూక్లియర్ ప్రమాదం జరిగితే కంపెనీల బాధ్యతను తగ్గించేలా సివిల్ లయబిలిటీ ఫర్ న్యూక్లియర్ డ్యామేజ్ (అణు నష్టానికి పౌర బాధ్యత చట్టాన్ని–) చట్టాన్ని సవరించడం మోడీ ప్రభుత్వం ప్రతిజ్ఞాబద్ధమైంది. 2025 బడ్జెట్‌లో విదేశీ న్యూక్లియర్ సంస్థలకు చిన్న మాడ్యులర్ రియాక్టర్లు నిర్మించడానికి మార్గం ఇచ్చినది. సారాంశంగా చెప్పాలంటే మోడీ పాలనకు ఉన్న అమెరికా సామ్రాజ్యవాద విధేయతే ఈ ట్రంప్ విధానాలకు లొంగిపోవడంలో ప్రతిబింబిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ట్రంప్ విధానాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్న సమయంలో రైతులు, కార్మికులు, అశేష భారత ప్రజల జీవనాధారాలను తృణప్రాయంగా విస్మరించి అమెరికా సామ్రాజ్యవాదానికి బానిసగా మారటం అత్యంత దురదృష్టకరం.–



## మీడియాపై దాడుల జోరు... పార్టీల దారులు వేర్వేరు!

ప్రతిపక్షం బలంగా ఉన్నా, బలహీనపడిపోయినా, అసలు ప్రతిపక్షం లేకపోయినా ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పాత్ర నిర్వహించేది మీడియా. ప్రజా సమస్యల మీద గొంతెత్తే విషయంలో ప్రతిపక్షాలు, మీడియా రెండిటి బాధ్యత, పాత్ర ఒక్కటే. అందుకే ప్రముఖ పత్రికా సంపాదకుడు నార్ల వెంకటేశ్వరరావు 'పత్రికొక్కటున్న పదివేల సైన్యంబు, పత్రికొక్కటున్న మిత్రకోటి' అన్నారు. ఒక పత్రిక పదివేల సైన్యంతో సమానం అంటాడు. అలాగే ఒక పత్రిక ఉంటే కోటిమంది మిత్రులున్నంత బలం అంటాడు. ఆ పదివేల సైన్యం ప్రజల సమస్యలను పరిష్కరించడానికీ, ఆ కోటిమంది మిత్రులూ ప్రజల తరఫున నిలబడి పోరాడటానికీ అని నార్ల వారి అభిప్రాయం, అభిమతం కూడా.మామూలుగా ప్రభుత్వ వ్యవహార శైలిని మీడియా విమర్శనాత్మకంగా చూస్తుంది. తప్పొప్పులను బేరీజు వేస్తుంది. ప్రభుత్వాలు సరైన బాటలో నడిచే విధంగా సలహాలు, సూచనలు ఇస్తుంది. సహజంగానే అధికారంలో ఉన్నప్పుడు రాజకీయ పక్షాలకు మీడియా అవసరం పెద్దగా రాదు.ప్రతిపక్షంలో ఉన్నప్పుడే మీడియా గుర్తుకొస్తుంది. ఇదంతా ఒకప్పటి మాటేమో అనిపిస్తుంది. ఇప్పుడు అన్ని మారిపోయాయి. రాజకీయ పార్టీలు మీడియాను వేలుపట్టుకుని నడిపించే పరిస్థితి వచ్చింది. మీడియా ఏం చేయాలో రాజకీయ పక్షాలు చెప్పే పరిస్థితి దాపురించింది. అన్నీ తారుమారు, కలగాపులగం. రాజకీయాలకు, మీడియాకు మధ్య ఉండవలసిన సన్నటిగీత ఎప్పుడో చెరిగిపోయింది. ప్రతిపక్షం వైపు.. అంటే ప్రజల పక్షాన నిలబడవలసిన మీడియా అధికార పక్షాల తరఫున వకాల్తా తీసుకుంటున్న పరిస్థితి. అలాగే తమకు ఇష్టమైన మీడియా మీద ఈగ వాలితే కూడా సహించలేని స్థితి కొన్ని అధికార పక్షాలది. మొత్తానికి పరిస్థితి విచిత్రంగా తయారైంది.ప్రస్తుత పరిస్థితికొస్తే, 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక, అప్పటివరకూ ఉద్యమ సంస్థగా ఉన్న టిఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చిన కొద్ది రోజులకే ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు ఓ రెండు చానళ్ళను 10 కిలో మీటర్ల లోతు గొయ్యి తవ్వి పాతి పెడతానన్నారు. ఆ దెబ్బతో ఆయన పార్టీ అధికారంలో ఉన్న దాదాపు పది సంవత్సరాల్లో మీడియా చాలావరకు భయభక్తులతోటే మెలిగింది.అందుకు కారణం చాలావరకు ఉమ్మడి రాష్ట్రంలో ప్రారంభమైన మీడియా సంస్థలు, వాటి కేంద్ర కార్యాలయాలన్నీ హైదరాబాద్‌లోనే ఉండడం, దాదాపుగా అవన్నీ ఆంధ్రప్రాంతంవారి యాజమాన్యంలోనే ఉండడం కావచ్చు.

# పుట్లూరు వీరబ్రహ్మేంద్ర స్వామిగుడి దగ్గర 90వ సోమవారం అన్నదాన కార్యక్రమం





**అనంతపురం :**పుట్లూరు మండలంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి దగ్గర 90వ సోమవారం అన్న ప్రసాద కార్యక్రమం మండలంలోని ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర ఉన్నటువంటి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి దగ్గర 90వ సోమవారం అన్నదాన కార్యక్రమం చేయడం జరిగినది. ఈ కార్య క్రమం ఈ గుడిని అభివృద్ధి చేయడానికి జరుగు తున్నది. అలాగే పుట్లూరు మండల ఎమ్మార్వో ఎంపీడీవో ఆఫీస్ దగ్గరకు వచ్చు వివిధ గ్రామా ల నుంచి వచ్చు రైతులకు వ్యవసాయ కూలీల కు అన్నదానం కార్యక్రమం చాలా ఉపయోగ పడుతుందని అక్కడ చేరిన వివిధ గ్రామాల ప్రజలు తెలిపారు ఇదే సందర్భంలో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఈ కార్యక్రమంలో దాతలు ఆర్. ఓబులేసు, ఎం వి సుబ్బయ్య, వెన్నపూస నారాయణరెడ్డి, మొద్దుగాల్ల గంగాధర్ మరియు భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసుల రెడ్డి ఈ కార్యక్రమంలో భాగం కావడం జరిగింది.

# సుశాసనానికి సంకేతంగా “సుపరిపాలనలో తొలి అడుగు

### - ఎమ్మెల్సీ బీటీ.నాయుడు



**ఎమ్మిగనూరు :** కర్నూలు జిల్లా,ఎమ్మిగనూరులో తెలుగుదేశం పార్టీ “సుపరి పాలనలో తొలి అడుగు” కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం లో స్థానిక ఎమ్మెల్యే బి.వి.జయ నాగేశ్వర్ రెడ్డి గారితో పాటు ఎమ్మెల్సీ బీటీ.నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని వివిధ కాలనీల్లో ఇంటింటిని సందర్శించి,ప్రభుత్వ విభాగాల ద్వారా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలవుతున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కలిగించి,ప్రజల అభిప్రాయాలను సమస్యలను స్వయంగా తెలుసుకుని పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో వారితో పాటు టిడిపి నాయకులు,కార్యకర్తలు సైతం భారీగా పాల్గొన్నారు

# ఎంతో భక్తితో ఉత్సాహంగా దైవ భక్తులు



**అల్లూరు జిల్లా :**అడ్డతీగల మండలం, తిమ్మాపురం గ్రామంలో, తొలి ఏకాదశి సందర్భంగా రాముల వారి ఆలయం వద్ద ఎంతో గొప్పగా తొలి ఏకాదశి జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అయినటువంటి సంగం శ్రీకాంత్ మరియు ఉప సర్పంచ్ అట్ట శ్రీనివాసు మరియు ప్రధాన అర్చకులు జానకి రామ్ శర్మ ఆధ్వర్యంలో జరిగినది.

# అట్టహాసంగా ముగిసిన నామనాంకపల్లి పీర్ల పండగ





**అనంతపురం :**పెద్దపప్పూ రు మండలంలోని నామ నాంకపల్లి గ్రామంలో ఈ నెల 29 పెదపపూర్ మండలంలోని నామనాంక పల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా పీర్ల పండగ జరిపారు నిన్న రాత్రి పెద్ద సరిగెత్తి తెల్ల వాళ్ళు పిర్ల గుండం ముందర చిందులు వేసి తెల్లవారుజామున మూడు గంటల నుండి గ్రామోత్సవం జరిపి అగ్నిగుండ ప్రవేశం జరిపి మొక్కులు తీర్చుకొని పిర్ల స్వాములవారికి ఏడో తేదీన అగ్నిగుండం పూర్చి పేర్లను జలధికి తీసుకుపోయారు ఈ సందర్భంగా హిందూ ముస్లిం మైనార్టీ సోదరులు పాటలు పాడుతూ తిరిగే అగ్ని గుండం వరకు పాటలు పాడుతూ పాటలు తన బాధను ఎల్లబోసుకుంటూ పీర్లసావిడి వరకు రావడం జరిగింది జలదికి పోవ్వు సందర్భంలో చిన్న పెద్ద తారతమ్యం లేకుండా చిందులు వేస్తూ ఆనందాన్ని బాధని అక్క పరుస్తూ పేర్లను సాగనంపారు ఈ కార్యక్రమంలో నామనాంక పల్లి గ్రామస్తులు గ్రామ పెద్దలు అందరూ ఒక్కటిగా ఈ కార్యక్రమం పిర్ల పండుగను ఘనంగా జరిపారు మళ్ళీ సంవత్సరము మొహరం పండుగ సందర్భంలో తిరిగి పేర్లను అగ్ని గుండాన్ని యధావిధిగా కొనసాగిస్తారుఈ కార్యక్ర మంలో పెద్దలు నాయి బ్రాహ్మణులు డప్పు కళాకారులు కుల్లాయప్ప వెంకటనారాయణ నాగ రాజు స్వామి నాగేంద్ర లాలెప్ప పుల్లయ్య తమ డప్పు విన్యాసాలతో సూపర్లను అబ్బుర పరిచారు

# గూడెంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ



**ఏలూరు జిల్లా :** లింగపాలెం మండలం, ధర్మాజీ గూడెం లో ఎమ్మార్పీఎస్ నాయకులు అందరూ ఒక ప్రదేశంలో పాల్గొని 31 సంవత్సరాలు నిండిన అమ్మ పిఎస్ స్థాపన కోసం నాయకులు కష్టపడి ఎమ్మార్పీఎస్ వర్గాన్ని కాపాడుకుంటూ ఏ పార్టీ వచ్చిన అందరితో కలిసి మెలిసి ఉంటూ ఎమ్మార్పీఎస్ నాయకులు ఎంతో మంది ఎంపీలు ఎమ్మెల్యేలు మంత్రులు ముఖ్యమంత్రులు చేస్తూ ఉండటం గర్వకారణం అని ధర్మాజీగూడెం మాజీ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వైస్ ఎంపీపీ మట్టా సురేష్ కుమార్ మాదిగ, మాజీ లిడ్ క్యాంప్ డైరెక్టర్ సొంగ సందీప్ అన్నారుమాదిగ గ్రామ పెద్దలు మాదిగ మహిళలు ఏలూరు జిల్లా ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి తాళ్లూరి నాగేంద్రబాబు మాదిగ చింతలపూడి నియోజకవర్గ ఎం ఎస్ పి అధ్యక్షులు డోల వెంకటేశ్వరావు మాదిగ లింగపాలెం మండలం ఎం ఆర్ పి ఎస్ అధ్యక్షులు కలపల రవి కుమార్ మాదిగ..మాజీ ఎం ఆర్ పిఎస్ నాయకులు, మధు మాదిగ, చిన బాబు మాదిగ, చంద్రం మాదిగ చంటి మాదిగ మట్టం గూడెం ప్రెసిడెంట్ ప్రసాద్ మాదిగ,మొదలగు పెద్దలు అందరు పాల్గొన్నారు..

# హిందువుల పాలిటి కామధేనువు గోమాత

**(08 జూలై “గోమాత ప్రశంస దినోత్సవం” సందర్భంగా)**

నిస్వార్థ త్యాగం, సౌమ్యత, సహనానికి చిహ్నం గోమాత. హిందూ సమాజంలో గోమాతను దేవతారూపంగా కొలవడం, సంరక్షించే తల్లిగా కొలుస్తారు.హిందూ పురాణాల్లో ఆవును తల్లిగా వర్ణించ బడి ఒక దైవిక గోమాతగా ఆరాధిస్తారు. సమృద్ధికి మారు పేరు ఆవు. ఆమె శరీరంలో వివిధ దేవతలను చూపడం జరుగుతుంది. శివుడి ముందు నంది పూజలు అందుకుంటుంది. కోర్కెలు తీర్చే ఆవును కామధేనువు లేదా సురభ అని పిలుస్తాం. కామధేనువు, ఆమె కూతురు నందిలు సంపదకు, సంతానోత్పత్తి, శ్రేయస్సును ప్రసాదిస్తుందని నమ్ముతారు. జగన్నాథుడు, వారి బంధువులు ఆవులతో సంబంధాన్ని కలిగి గోకులంగా పిలువబడుతున్నది.

**గోవుల ప్రశంస దినోత్సవం-2025:**

సకల మానవాళికి ఆవులు చేస్తున్న విశిష్ట సేవలను గుర్తించి ప్రతి ఏట జూలై మాసంలోకి రెండవ మంగళవారం, అనగా 08 జూలై 2025న జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. అమెరికాలో గోరక్షణ చేయాలంటూ, మాంసం కోసం అమాయక జీవులైన ఆవులను వాడవద్దని, దానికి బదులుగా చికెన్ తినాలంటూ చేసిన ప్రచారంలో భాగంగా “గోవు ప్రశంస దినం” ప్రారంభమా నేడు పలు దేశాల్లో కూడా నిర్వహించబడుతున్నది. ఆవులు చేస్తున్న సేవలను అవగాహన పరచడం, వాటి సంరక్షణ అవసరాలను గుర్తించం, వాటిని కుటుంబ సభ్యులుగా భావించడంతో పాటు ఆవులను మాంసం కోసం వాడవద్దనే భావనలను వ్యాప్తి చేయడానికి ఈ వేదికలు ఉపయోగపడతాయి. ఆవుల లాంటి జీవులను మాంసం కోసం పెంచడం వల్ల పర్యావరణ విధ్వంసం, వాతావరణ మార్పులు, సుస్థిరత, అడవుల నరికివేత, జీవవైవిధ్య నష్టాలు లాంటివి కూడా ప్రభావితం అవుతాయని గమనించాలి.

**సౌమ్యత, సమృద్ధి, శ్రేయస్సుకు ప్రతిరూపాలు గోమాతలు:**

మానవ జీవితాలతో తమ బతుకులను పెనవేసుకున్న సౌమ్య జీవులుగా ఆవులు మానవాళికి పాలు, పాల ఉత్పత్తులు, తోలు, ఔషధాలు, సహజ ఎరువు, వ్యవసాయ రంగంలో నాగలి/బండి లాగడం లాంటి ప్రయోజనాలు కలిగిన ఆవులు పలు దేశాలు, జాతుల ప్రజలకు మాంసం కూడా అందించే నిస్వార్థ జీవులుగా మనల్ని ఆదుకుంటున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఆవుల్లో వెయ్యికి పైగా జాతులు ఉన్నాయి. వేల సంవత్సరాలుగా ఆవులు మానవ జీవితాలతో సంబంధాన్ని కలిగి ఉంటున్నాయి. పశ్చిమ భారతం లో,ముఖ్యంగా హిందూ సమాజంలో గోవును పవిత్ర ద్రవరూపం గా భావించి పూజించే సంస్కృతి ఉన్నది. అహింస, సమృద్ధికి ప్రతిరూపాలుగా ఆవాలు త్యాగజీవులుగా భావించబడుతున్నా యి. హిందువులు గోవులను రక్షించడానికి గోశాలలు కూడా నిర్వహించడం కొనసాగుతున్నది.సగటున 25 ఏండ్ల వరకు జీవించగల ఆవులు శాఖాహారులు కాబట్టి దానిని మాంసం కోసం వాడవద్దనే ప్రచారం కొనసాగుతున్నది. రోజుకు దాదాపు 10 గంటలు పడుకునే ఆవులు దాదాపు 5 – 7 కిమీ దూరం వరకు వాసన పసిగట్టగలవు. ఇలాంటి పలు ప్రయోజ నాలు కలిగిన కామధేనువులైన ఆవులను కాపాడుకోవడం, దైవ రూపం భావించడం కొనసాగిద్దాం. సమృద్ధి, శ్రేయస్సులను పొందుదాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఆగని ‘రేషన్’ దందా..

**బైక్ లపై ఇంటింటికి తిరుగుతూ సేకరణ..**
**డీలర్లు గప్‌చుప్‌గా..**
**జిల్లాలో 177851 రేషన్ కార్డులు**

**వేములవాడ:**పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అందజేస్తున్న రేషన్ బియ్యం అక్రమ దందా రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఆగడం లేదు. గతంలో దొడ్డు బియ్యం చాలామంది విని యోగించుకోకుండా అమ్ముకోవడం, మిల్లర్లు రీసైక్లింగ్ చేయడం వంటి అక్రమాలు జరిగేవి. దాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం పేదలకు సన్నబియ్యం పంపిణీ చేపట్టింది. వర్షాలు, వరదలు, ప్రకృతి విపత్కర పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభు త్వం ఈసారి జూన్‌లో ఒకేసారి మూడు నెలల బియ్యం కోటాను అందించాలని ఆదేశించింది. దాని ప్రకారం జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించి రేషన్ సన్న బియ్యం పంపిణీ విజయవంతంగా పూర్తి చేశారు.జిల్లాలో 177851 కార్డుదారు లకు 9859.786 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ చేశారు ఒక్కో లబ్ధిదారునికి ఆరు కిలోల చొప్పున మూడు నెలల కు 18 కిలోల బియ్యం ఇచ్చారు.దాదాపుగా ఒక్కో కుటుంబాలు నలుగు రు ఉంటే 72 కిలోలు, ఆరుగురు ఉంటే 108 కిలోల వరకు సన్న బియ్యం వచ్చాయి. దీంతోపాటు మే నెలలో ఇచ్చిన సన్న బియ్యం కూడా పేదల ఇళ్లల్లో మిగులుగానే ఉన్నాయి. దీంతో లబ్ధిదారులు సన్న బియ్యాన్ని కూడా దొడ్డు బియ్యం మాదిరిగానే అమ్మేస్తున్నారు.జిల్లాలో బియ్యం పంపిణీ జరుగు తుండగానే



గంభీరావుపేట, ఎల్లారెడ్డిపేట మండలాల్లో సన్న బియ్యాన్ని పట్టుకున్నారు.దీంతో సన్న బియ్యం పంపిణీ చేసిన అక్రమాలు యథావిధిగా సాగుతున్నాయనే విమర్శలు వస్తున్నాయి

**ఇంటింటికి తిరుగుతూ..**

జిల్లాలో సన్న బియ్యం పంపిణీ పూర్తికావడంతో దళారులు సిరి సిల్ల, వేములవాడ పట్టణాలతో పాటు గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ బియ్యం సేకరిస్తున్నారు. గతంలో దొడ్డు బియ్యం కిలో రూ 8 నుంచి రూ 10 వరకు చెల్లించి కొనుగోలు చేశారు. ప్రస్తు తం సన్నబియ్యం రూ 18 నుంచి రూ 20 వరకు చెల్లించి దళారు లు కొనుగోలు చేస్తున్నారు. లబ్ధిదారులతో వ్యాపారులు బేరసారా లు ఆడుతూ కొనుగోల్లు సాగిసున్నారు. సన్న బియ్యం అమ్మ కాలపై నిఘా పెట్టి దళారులను టాస్క్‌ఫోర్స్ సిబ్బంది పట్టుకుం టున్న జిల్లాలో అక్రమ దందా మాత్రం ఆపలేకపోతున్నారు.

**డీలర్లు గప్‌చుప్‌గా..**

జిల్లాలో కొందరు రేషన్ డీలర్లు సన్న బియ్యం వ్యాపారం గప్‌చుప్‌గా నడిపించారని తెలుస్తోంది. కార్డుదారులు వేలిముద్ర వేస్తే బియ్యంకు బదులుగా నగదు బదిలీ చేశారని ఆరోపణలు ఉన్నాయి. రేషన్ డీలర్లు వేలిముద్ర వేసిన లబ్ధిదారులకు కిలో రూ 18 వరకు చెల్లించారు. సన్న బియ్యం కూడా మళ్లీ పొరుగు రాష్ట్రాలకు రవాణా చేస్తున్నారు. కొందరు వ్యాపారులు మిల్లర్ల ద్వారా రేషన్ బియ్యం సేకరించి తిరిగి ప్రభుత్వానికి అమ్మకానికి సిద్ధమయ్యారు. బహిరంగ మార్కెట్లో సన్న బియ్యం రూ 40 నుంచి రూ 50 వరకు ధర పలుకుతోంది. రేషన్ బియ్యం కొనుగోలు అక్రమార్కులకు లాభదాయకంగా మారిందని చెప్పుకుంటున్నారు.

**జిల్లాలో 177851 రేషన్ కార్డులు**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో 345 రేషన్ దుకాణాలు ఉండగా, 177851 రేషన్ కార్డులు, 535920 మంది లబ్ధిదారులు ఉన్నారు. ఇందులో అంత్యోదయ కార్డులు 13748, ఆహార భద్రత కార్డులు 163900, అంత్యోదయ అన్నయోజన కార్డులు 203 ఉన్నాయి. వీటి పరిధిలో లబ్ధిదారులు 535920 మంది ఉన్నారు. ఇందులో అంత్యోదయ లబ్ధిదారులు 37389 మంది, ఆహార భద్రత లబ్ధిదారులు 498324 మంది, అంత్యోదయ అన్నయోజన లబ్ధిదారులు 207మంది ఉన్నారు. వీరికి మూడు నెలల కోటా 9859.786 మెట్రిక్ టన్నులు పంపిణీ చేశారు.

# జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

**రాష్ట్ర ప్రభుత్వం పని గంటలు పెంచుతూ తీసుకొచ్చిన జీవో నెంబర్ 282 ను వెంటనే ఉపసంహరించుకోవాలి**

**సిఐటియు రాజన్న సిరిసిల్లజిల్లా కార్యదర్శి కోడం రమణ**

**వేములవాడ** రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో హాస్పిటల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం పని గంటలు పెంచుతూ తీసుకొచ్చిన జీవో నెంబర్ 282 ని ఉపసంహరించుకోవాలని నిరసన కార్యక్రమం సోమవారం చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణగారు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మిక హక్కులను హరించే విధంగా , కార్మికులను కట్టు బానిసలు చేసే విధంగా తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కార్డులను రద్దు చేయాలని కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు అందించాలని తదితర డిమాండ్లతో జూలై 9న చేపట్టనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో హాస్పిటల్లో పనిచేస్తున్న శానిటేషన్ , పేషంట్ కేర్ సెక్యూరిటీ గార్డ్ కార్మికులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేయడంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని గంటలు పెంచుతూ తీసుకొచ్చిన జీవో నెంబర్ 282 ని వెంటనే ఉపసంహరించుకోవాలని లేకుంటే కార్మికుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. జూలై 9వ తేదీన సిరిసిల్ల ఎమ్మార్వో ఆఫీస్ నుండి అంబేద్కర్ చౌక్ వరకు వేలాది మంది కార్మికులతో ర్యాలీ ప్రదర్శన చేపట్టి అంబేద్కర్ చౌక్ వద్ద మహా



ధర్నా చేపట్టడం జరుగుతుందని ఇట్టి కార్యక్రమంలో హాస్పిటల్లో పనిచేస్తున్న శానిటేషన్ , పేషెంట్ కేర్ , కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సుజాత , నాగమణి , పద్మ , రజిత , దేవలక్ష్మి , రాజవ్వ,లక్ష్మి, శ్రీను , తిరుపతి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ,ఎస్సీ,ఎస్టీ మైనార్టీలకు అండగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం

**రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**
**ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్**

**వేములవాడ:**రాష్ట్రంలోని బీసీ ఎస్టీ ఎస్సీ మైనార్టీ పేద ప్రజలకు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు..సోమవారం వేములవాడ నియోజకవర్గ కేంద్రంలో చెక్కపల్లి బస్టాండ్ వద్ద ఎమ్మార్పీఎస్ వేములవాడ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎమ్మార్పీఎస్ ఆవిర్భవ దినోత్సవ, మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది



శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరైనారు.. ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేశారు.వారు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ జరగాలని 31 సంవత్సరాలుగా పోరా టం చేశారని అన్నారు ఎమ్మార్పీఎస్ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన మరుక్షణమే భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభు త్వం ఏకగ్రీవంగా ఆమోదం తెలపడం తెలిపి,డా బిఆర్ అంబే ద్కర్ జయంతి సందర్భంగా వర్గీకరణ అమలు చేయడం జరిగిం దన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతత్వంలోని కాంగ్రెస్ ప్రభు త్వం బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ పేద వర్గాల చిరకాల సమస్యలను తీర్చడం జరిగిందన్నారు.. ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ, మందకృష్ణ మాదిగకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు..

# 9వ తేదీ జరుగు కార్మిక సంఘాల జాతీయ సమ్మెను జయప్రదం చేయండి.

## సిఐటియు ఎఐటియుసి ఐఎఫ్టియు కార్మిక సంఘాల పిలుపు

**ఆదోని :** స్థానిక మున్సిపల్ గ్రౌండ్ నుండి సిఐటియు ఏఐటియుసి ఐఎఫ్టియు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో స్కూటర్ ర్యాలీ కొత్త బస్టాండ్, బీమా సర్కిల్ దగ్గర ముగించడం జరిగింది. స్కూటర్ ర్యాలీ ముగింపు సభలో సిఐటియు కార్యదర్శి పి .ఎస్. గోపాల్ ఏఐటియుసి కార్యదర్శి వెంకన్న గారి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి ఈరన్న,ఏఐటీ యూసీ జిల్లా అధ్యక్షులు కే అజయ్ బాబు, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి జి వెంకప్ప మాట్లాడుతూ దేశవ్యాప్తం గా కార్మిక సంఘాల్లో ఉద్యోగ సంఘాలు రైతు సంఘాలు కలిసి జాతీయ సార్వత్రిక సమ్మెకు పిలుపునివ్వడం జరిగింది. ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేయబోతున్న లేబర్ కోట్లను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయబోతున్న 10 విధానాన్ని రద్దు చేయాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయా లని అంగన్వాడీ ఆశ మున్సిపాలిటీ తదితర రంగాలలో కనీస వేతన చట్టం అమలు చేయాలని, అసంఘటిత రంగం హమాలీ ఆటో భవనం వారికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్లపై దేశవ్యాప్త సార్వత్రిక ఈనెల తొమ్మిదవ తేదీ జరుగు సమ్మెను విజయ వంతం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్ర



మంలో సిఐటియు నాయకులు డి లక్ష్మన్న కృష్ణమూర్తి నాగరాజు వెంకటేష్, ఏఐటియుసి నాయకులు ఓబి నాగరాజు భీమేష్, షేక్షా వలి ఉసేని రాజు, ఐఎఫ్టియు రైతు కూలీ సంఘం నాయకులు మల్లికార్జున ,మణెమ్మ, నారాయణ తదితరులు పాల్గొన్నారు

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# తెలుగుదేశం సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించిన తెలుగుదేశం నాయకులు





**యాడికి జూలై 7** :మండల కేంద్రమైన యాడికిలో సుపరిపాలన లో భాగంగా తాడిపత్రి శాసన సభ్యులు జె.సి. అస్మిత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు 68,69 బూతుల నందు ఆంత్రాల వీధి బ్యాంకు వీధి, అంకాలమ్మ వీధి నందు తొలి రోజు గడప,గడపకు తిరిగి వారి సమస్యలు అడిగి తెలుసుకుని పార్టీ ప్రవేశపెట్టిన అటువంటి పథకాలను వివరిస్తూ సుపరిపాలన ఏవిధంగా ఉంది ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల గురించి వివరించడం జరిగింది.ఈ ప్రచారంలో భాగంగా ప్రతి మహిళ ప్రతి కుటుంబ సభ్యులతో మమేకమై వారి సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది ఈ పరిపాలనపై ప్రజలు చాలా ఆనందం వ్యక్తం చేయడం జరిగింది తల్లికి వందన మైతేనేమి, 4000 రూపాయలు పించన్, అయితేనేమి, ఉచిత సిలిండర్, చెప్పిన పథకాలు అమలు జరిగాయని యాడికి పట్టణంలో ముఖ్యంగా త్రాగునీరు సమస్య గతంలో ఉండటంతో ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి గారి ఆదేశాలతో నీటి సమస్య లేకుండా ప్రజలకు ప్రతిరోజు నీరు అందడంతో చాలా ఆనందంగా ఉన్నారు ఈ కార్యక్రమంలో 68వ బూత్ కన్వీనర్ మధురాజు. 69వ బూత్ కన్వీనర్ నాగ శేఖర్, పామిశెట్టి గోపి, ఫైబర్ చందు నంద్యాల రంగస్వామి, సెల్ పాయింట్ చాంద్ భాషా తెల్లాకుల కేశవ, బోయపాండు, సురేష్ పొట్టి రవి, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త పోలింగ్ స్టేషన్ ల ఏర్పాటు పై సమావేశం నిర్వహించిన జాయింట్ కలెక్టర్

**కర్నూలు జిల్లా :** రేషనలైజేషన్ లో భాగంగా క్రోత్త పోలింగ్ స్టేషన్ ల ఏర్పాటు పై సమావేశం నిర్వహించి వివరా లు తెలుపుతున్న పాణ్యం నియోజకవర్గ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి , జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య మరియు సమావేశంలో పాల్గొన్న పాణ్యం శాసన సభ్యులు చరిత రెడ్డి




# అర్జీల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వండి

**కర్నూలు నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు**
**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 19 అర్జీలు**



**కర్నూలు :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చే అర్జీల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్రబాబు అధికారులకు సూచించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో పీజీఆర్ఎస్ నిర్వహించారు. అర్జీదారుల నుండి 19 ఫిర్యాదులు రాగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇంచార్జీ ఎస్ఈ శేషసాయి, ఆర్ఓ జునైద్, ఎంఈ లీల ప్రసాద్, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

వచ్చిన అర్జీల్లో కొన్ని..

1. స్టాంటన్‌పురం ఏ టు జెడ్ ఫంక్షన్ హాలు వెనుక ప్రాంతంలో డ్రైనేజీ కాలువ నిర్మించాలని స్థానికుడు పవన్ కుమార్ కోరాడు.
2. బాబా బృందావన్ నగర్ నందు తాగునీటి సరఫరా మెరుగుపరచాలని, పిచ్చి మొక్కలు తొలగించాలని స్థానికులు కే.వి. క్రిష్ణరెడ్డి, టి.జయప్రకాశ్, తదితరులు విన్నవించారు.
3. విఠల్ నగర్ సవరమ్మ గుడి వద్ద రహదారులు, మురుగు కాలువలు నిర్మించాలని స్థానికులు పి.వెంకటేశ్వరావు, మద్దిలేటి, బాలాజీ, రాముడు, తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణి అర్జీలు సకాలంలో పరిష్కరించాలి

**రాజన్న సిరిసిల్ల జిల్లాకలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**151 దరఖాస్తులు రాక**







**వేములవాడ:** ప్రజా వాణిలో వచ్చే అర్జీలను సకాలంలో పరిష్కరించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 151 దరఖాస్తులు కలెక్టర్ స్వీకరించి.. వాటిని పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.రెవెన్యూ శాఖకు 48, హౌసింగ్ కు 36, డీ ఆర్ డి ఓ కు 23, డీ పీ ఓ కు 10, జిల్లా విద్యాధికారికి 8, జిల్లా ఉపాధి కల్పనాధికారికి 5, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్, జిల్లా సంక్షేమ అధికారికి మూడు చొప్పున, ఎస్ డీ సీ కి 2, ఎస్పీ, హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్, ఈ ఈ ఇరిగేషన్, ఎండి సెస్, ఎల్ డి ఎం, ఈ ఈ పి ఆర్, ఈఓ ఎస్ ఆర్ ఆర్ టెంపుల్ వేములవాడ, జిల్లా పౌరసరఫరాల అధికారి, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, ఏడీ ఎస్ ఎల్ ఆర్, జిల్లా వైద్యాధికారి, ఈ డీ ఎస్సీ కార్పొరేషన్, ఈ డీ ఎం కు ఒకటి చొప్పున దరఖాస్తులు వచ్చాయి.కార్యక్రమంలో జడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ మెరుగైన పునరావసంతో పాటు ఉపాధి కల్పించలి పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సహకరిస్తున్న నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలి

**రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్**

**ఏలూరు జిల్లా :** మండలాన్ని యూనిట్ గా తీసుకొని ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, మెరుగైన పునరావాసంతో పాటు ఉపాధి కల్పించాలని సిపిఐ ఏలూరు జిల్లా ద్వితీయ మహాసభ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ తీర్మానం చేసినట్లు సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు తెలిపారు సిపిఐ ఏలూరు జిల్లా ద్వితీయ మహాసభలు చింతలపూడి, యర్ర గుంటపల్లి రాధా గార్డెన్స్ లో జులై 5, 6, 7 తేదీలలో జరిగిన సభలలో ఆమోదించిన తీర్మానాలను సోమవారం నాడు వారు చింతలపూడి విలేకరులకు తెలిపారు.చింతలపూడిలో సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన మన్నవ కృష్ణ చైతన్య, సహాయ కార్యదర్శిగా ఎన్నికైన బండి వెంకటేశ్వరరావు మహాసభలో చేసిన తీర్మానాలను మీడియాకు రిలీజ్ చేశారు.మహాసభ 45 మంది జిల్లా సమితి సభ్యులను, 12 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నది.జిల్లా కార్యవర్గ సభ్యులుగా మన్నవ కృష్ణ చైతన్య, బండి వెంకటేశ్వరరావు, ఎండి మున్నీర్, కారం దారయ్య, బాడిశ రాము, జెవి రమణ రాజు, యు హేమ శంకర్, ఆర్ఎస్ డాంగే, వరక శ్యామల, నిమ్మగడ్డ నరసింహ, కొన్నే లక్ష్మయ్య, తొర్లపాటి బాబు(ఆహ్వానితులు) ఎన్నికయ్యారు పోలవరం ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర విభజన సందర్భంగా ప్రకటించిన 45. 72 మీటర్ల ఎత్తులోనే నిర్మించాలని మహాసభ తీర్మానించింది.ఏజెన్సీ ఏరియాలో దశాబ్దాల తరబడి పోడు వ్యవసాయం చేస్తున్న గిరిజనులు గిరిజన ఇతర పేదలకు పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మహాసభ తీర్మానించింది.ఏలూరు జిల్లా చింతలపూడి నూజివీడు నియోజక వర్గాల తో పాటు ఎన్టీఆర్ జిల్లాకు సాగు నీరు త్రాగునీరుకు ఉపయోగపడే చింతలపూడి ఎత్తిపోతల పథకం పేజ్ 1 మరియు పేజ్ 2 నిర్మాణ పనులు చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ మహాసభ తీర్మానం చేసింది.కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను హరిస్తూ కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడాన్ని నిరసిస్తూ కేంద్ర కార్మిక సంఘాలు జులై 9న దేశవ్యాప్తంగా చేస్తున్న సార్వత్రిక సమ్మెకు సిపిఐ సంపూర్ణ మద్దతు తెలుపుతూ మహాసభ తీర్మానించింది. చింతలపూడి లో బొగ్గు నిల్వలను వెలికి తీయాలని తద్వారా నిరుద్యోగ యువతకి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాలను కోరుతూ మహాసభ తీర్మానించింది.జిల్లాలో వన సంరక్షణ సమితులకు కేటాయించిన భూములను సమితులలో పనిచేస్తున్న సభ్యులకు వ్యక్తిగత చెట్టు పట్టాలు ఇచ్చి పర్యావరణాన్ని రక్షిస్తూ మరియు పేద ప్రజల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని సిపిఐ ఏలూరు జిల్లా ద్వితీయ మహాసభలు తీర్మానం చేసింది.పెదవేగి లో ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న పామ్ ఆయిల్ ఫ్యాక్టరీని ప్రైవేటీకరణ చేసే నిర్ణయాన్ని ప్రభుత్వం విడనాడాలని మహాసభ తీర్మానించింది.జిల్లాలో నూజివీడు నియోజకవర్గ మరియు ఇతర మండలాల లో పేదల సాగులో ఉన్న ప్రభుత్వ భూములకు, అటవి బంజరుల కు పట్టాలు ఇవ్వాలని. రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సిపిఐ మహాసభ తీర్మానం చేసింది.రాష్ట్రంలో, ఏలూరు జిల్లాలో మహిళల పట్ల బాలికల పట్ల జరుగుతున్న దాడులను, అకృత్యాలను, వేధింపులను అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని మహాసభ డిమాండ్ చేసింది ఐంపు మండలాల లో వలస గిరిజనులను ఎస్టీలుగా గుర్తించి వారందరికీ ఎస్టి కుల ధ్రువీకరణ పత్రాలు ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతూ మహాసభ తీర్మానించింది.చింతలపూడి మరియు జంగారెడ్డి గూడెం మీదుగా వెళుతున్న గ్రీన్ ఫీల్డ్ హైవే రహదారికి రైతులు ప్రజలకు ఉపయోగపడే విధంగా సర్వీస్ రోడ్లను నిర్మించాలని మహాసభ ప్రభుత్వాలను కోరుతూ తీర్మానం చేసింది.చింతలపూడిలో ఆర్టీసీ బస్ డిపో ని ఏర్పాటు చేయాలని, జిల్లా సమగ్ర అభివృద్ధికి వ్యవసాయ ఆధార పరిశ్రమలను జిల్లాలో పెట్టుటకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని తద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని, జిల్లాలో రైతులు పండించిన వరి, పామాయిల్, కోకో, పత్తి, మిర్చి, తదితర వాణిజ్య పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని ప్రభుత్వంను కోరుతూ సిపిఐ జిల్లా మహాసభ డిమాండ్ చేసింది.జిల్లాలో మిగులు భూములు, బంజర్లు, అటవీ బంజర్లు భూములేని నిరుపేదలకు కుటుంబానికి హెక్టార్ చొప్పున భూమిని పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మహాసభ తీర్మానం చేసింది. జిల్లాలో అన్యాక్రాంతమైన అసైన్డ్ భూములను ప్రభుత్వం




స్వాధీనం చేసుకుని వాస్తవ లబ్ధిదారులకు అప్పగించాలని మహాసభ డిమాండ్ చేస్తూ తీర్మానించింది రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా పట్టణాలలో రెండు సెంట్లు గ్రామాలలో మూడు సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ప్రభుత్వమే కేటాయించాలని మహాసభ డిమాండ్ చేసింది. జిల్లాలో 80% పూర్తయిన ఏలూరు నూజివీడు జంగారెడ్డిగూడెం పట్టణాలలో ఉన్న టిడ్కో ఇండ్లను డీడీలు కట్టిన లబ్ధిదారులకు తక్షణమే అప్పగించాలని కోరుతూ మహాసభ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ చేసింది.రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించి న సూపర్ సిక్స్ పథకాలు అమలకు తక్షణమే పూనుకోవాలని సిపిఐ ఏలూరు జిల్లా ద్వితీయ మహాసభలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ తీర్మానం చేసింది.సిపిఐ ఏలూరు జిల్లా ద్వితీయ మహాసభలు చింతలపూడిలో జయప్రదంగా నిర్వహించడానికి కృషి చేసిన ఆహ్వాన సంఘం వారికి, సిపిఐ మండల సమితి వారికి, మహాసభ జయప్రదానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.బహిరంగ సభ నిర్వహణకు గ్రౌండ్ ఇచ్చిన చెలికాని రామారావు గారి తనయుడు నరసింహారావు గారికి, ఎర్రగుంటపల్లి లో ప్రతినిధుల సభ జరపటానికి రాధా గార్డెన్స్ ని ఇచ్చిన కారుమూడి రమేష్ గారికి అభినందనలు తెలిపారు. చింతలపూడిలో ప్రదర్శన మరియు బహిరంగ సభ శాంతియుతంగా జరగటానికి సహకరించిన పోలీస్ శాఖ వారికి మహాసభల ప్రాముఖ్యతని ప్రజలకు చేరవేసిన ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు తొర్లపాటి బాబు జిల్లా సమితి సభ్యులు కంచర్ల గురవయ్య, దొంతా కృష్ణ, తొర్లపాటి రాజు ముళ్ళగిరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సూది రెడ్డి పల్లె హత్య కేసులో నలుగురు ముద్దాయిలు అరెస్టు

**కర్నూల్ డిఎస్పి జె.బాబు ప్రసాద్**
**కర్నూల్ డిఎస్పీ ఆఫీస్ లో నిందితుల వివరాలను మీడియాకి వెల్లడించిన డీఎస్పీ.**
**నేరానికి ఉపయోగించిన కత్తులు , బైకులు స్వాధీనం.**

**కర్నూలు :** సూదిరెడ్డి పల్లె గ్రామములో 01.07.2025 వ తేదీన రాత్రి సుమారు 7.45 నిమిషాలకు కురువ శేషన్న అనే వ్యక్తి తనకూతురు శకుంతల ఇంటిలోని బెడ్ రూమ్ లో పడుకొని ఉండగా, అదే గ్రామానికి చెందిన పరుశురాముడు మరియు అతని మిగిలిన ముగ్గురు అన్నతమ్ములు కలిసి ఇంటిలోనికి అక్రమంగా ప్రవేశించి ఫిర్యాదు తండ్రి పడుకొని ఉండగా, పై నలుగురు వ్యక్తులు కురువ శేషన్నను చంపాలనే ఉద్దేశ్యంతో అతని పై దాడి చేయగా, ఆ దాడిలో అతడు చనిపోగా, అతని యొక్క కుడి కాలును (మోకాలు క్రింది భాగామును) వేరు చేసి బైక్ లో తీసుకొని వెళ్ళినారనే దానిపై చనిపోయిన శేషన్న కూతురు శకుంతల ఫిర్యాదు మేరకు కర్నూల్ తాలూకా పోలీస్ వారు Cr.No.257/2025 U/sec 329(4),126(2),127(2), 118(2), 103(1) r/w 3(5) BNS 2023 గా నమోదు చేసినారు. ముద్దాయిల కోసం కర్నూల్ డి. ఎస్. పి గారి ఆధ్వర్యంలో, కర్నూల్ తాలూకా CI శ్రీధర్, SI చంద్రశేఖర్ రెడ్డి మరియు సిబ్బందిని బృందాలుగా నియమించి గాలింపు చర్యలను చేపట్టడం జరిగింది. తదుపరి రాబడిన సమాచారం మేరకు తాలూకా CI గారు, 06.07.2025 వ తేదీన సాయంత్రం 5.00 గంటల కాలమప్పుడు వెంగన్న బావి దగ్గర లో గల శివాలయం వెనుక వైపు 1.కురువ పరుశరాముడు, వయస్సు 29 సం రాలు, తండ్రి: లేట్ కురువ ఎల్లయ్య ఏ తెల్లన్న, ఇంటి నెంబర్: 1- సూదిరెడ్డి పల్లి గ్రామం, కర్నూలు మండలం మరియు జిల్లా. 2.కురువ విజయ కుమార్ ఏ కుమార్, వయస్సు 34 సం రాలు, తండ్రి: లేట్ కురువ ఎల్లయ్య ఏ తెల్లన్న, ఇంటి నెంబర్: 1-2,సూదిరెడ్డి పల్లి గ్రామం, కర్నూలు మండలం మరియు జిల్లా, 3.కురువ గోవిందు ఏ చౌదరి, వయస్సు 37 సం రాలు, తండ్రి: లేట్ కురువ ఎల్లయ్య ఏ తెల్లన్న, ఇంటి నెంబర్: 2-105,సూదిరెడ్డి పల్లి గ్రామం, కర్నూలు మండలం మరియు జిల్లా. 4.కురువ బీసన్న, వయస్సు



49 సం రాలు తండ్రి: లేట్ కురువ ఎల్లయ్య ఏ తెల్లన్న, ఇంటి నెంబర్: 1-1, సూదిరెడ్డి పల్లి గ్రామం, కర్నూలు మండలం మరియు జిల్లా.అను పై తెలిపిన ముద్దాయి లను అరెస్ట్ చేసి వారి దగ్గర నుండి నేరానికి ఉపయోగించిన కత్తులను మరియు మోటార్ సైకల్ ను స్వాదినము చేసుకున్నారు.కేసులను సత్వరం ఛేదించిన కర్నూల్ సబ్ డివిజన్ డి. ఎస్.పి, జె. బాబు ప్రసాద్ గారిని మరియు వారి సిబ్బందిని జిల్లా SP శ్రీ విక్రాంత్ పాటిల్ IPS అభినందించినారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

**కర్నూలు :** కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు,, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 85 ఫిర్యాదులు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన ... జిల్లా ఎస్పీ.లి apk ఫైల్స్ ను గాని, తెలియని లింకులు గాని మొబైల్ కు వస్తే క్లిక్ చేయకూడదు. డౌన్ లోడ్ చేయాకూడదు.ఎపికె ఫైల్స్ ను క్లిక్ చేసినట్లయితే సైబర్ నేరగాళ్ళు మీ మొబైల్ ను హ్యాక్ చేస్తారు. మీ బ్యాంకు ఖాతాలలోని డబ్బులను దోచేస్తారు , మోసపోతారని ప్రజలకు విజ్ఞప్తి చేసిన .. జిల్లా ఎస్పీ. కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ గారి క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ గారు మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 85 ఫిర్యాదులు వచ్చాయి.వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ... 1) పిఎమ్ కిసాన్ పేరుతో APK file నా మొబైల్ కి రావడం తో తెలియక నేను దానిని క్లిక్ చేశాను. నాకు తెలియకుండా



నా మొబైల్ నెంబర్ ఉన్న గ్రూపులలోకి కూడా APK file వెళ్ళింది. తర్వాత నా ఎస్ బి ఐ ఖాతా నుండి రూ. 1 లక్ష 96 వేలు పోయాయని న్యాయం చేయాలని కర్నూలు , కల్లూరు మండలం కు చెందిన బాధితుడు ఫిర్యాదు చేశారు. 2) కర్నూలులోని ఎదో ఒక స్కూల్ లో బయోలజి టీచర్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి కర్నూలుకు చెందిన లక్ష్మమయ్య రూ. 6 లక్షలు తీసుకొని మోసం చేశాడని కర్నూలు , తిలక్ నగర్ కు చెందిన యువరాజు ఫిర్యాదు చేశారు. 3) బెంగుళూరు ఆరిజనో ఇన్ఫో టెక్నాలజీ లో సాఫ్ట్ వేర్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి అనంతపురంకు చెందిన బాబు మాకు శిక్షణ ఇప్పించి, ప్రాజెక్ట్ వర్క్ పేరుతో రూ. 2 లక్షలు తీసుకొని, వర్క్ ఫ్రమ్ హెూమ్ పేరుతో 6 నెలలపాటు పని చేయించుకుని ఒక నెల మాత్రమే జీతం డబ్బులు ఇచ్చి మోసం చేశారని కర్నూలు, ముజఫర్ నగర్ కు చెందిన అభిలాష్ ఫిర్యాదు చేశారు. 4) వడ్డేగేరి కి చెందిన ఖాజా ఖాన్ గ్లాస్ వర్క్ పని చేస్తున్నాడు. ఇన్ స్ట్రా గ్రామ్ లో నా భర్త పేరుతో ఫేక్ ఐడి సృష్టించి ప్రముఖులను దుర్భాషలాడుతూ, బెదిరింపులకు పాల్పడుతున్నారని న్యాయం చేయాలని కర్నూలు కు చెందిన ఫసియా ఫిర్యాదు చేశారు. 5) ఒక ఎకర 20 సెంట్ల నా పొలాన్ని జిల్లా సర్వేయర్ కొలతలు వేసినా కూడా ఉగాది జయన్న దౌర్జన్యంగా నా పొలాన్ని ఆక్రమించుకున్నారని కర్నూలు, ప్యాలకుర్తి కు చెందిన పెరుగు నగేష్ ఫిర్యాదు చేశారు. 6) నంద్యాల , ఆటో నగర్ కు చెందిన కుర్వ ఈరన్న ధరణి ఆటో గ్యారేజిలో పని చేస్తూ మా శక్తి మాన్ ట్రాక్టర్ ఇంజిన్ కు నెలకు రూ. 20 వేలు బాడుగకు ఇస్తానని తీసుకెళ్ళి 8 నెలలు అయిన కూడా ట్రాక్టర్ తో పాటు ఎక్కడికి వెళ్ళి పోయాడో ఇంతవరకు తెలియదని , ఫైనాన్స్ ఆఫీసు వాళ్ళు కంతులు కట్టాలని ఒత్తిడి చేస్తున్నారనిఆదోని, ఇస్వి గ్రామానికి చెందిన రామాంజినేయులు, మల్లప్ప లు ఫిర్యాదు చేశారు. 7) నకిలి డెత్ సర్టిఫికెట్లు సృష్టించి , దొంగ రిజిస్ట్రేషన్ తో ఆస్తి మొత్తాన్ని కాజేయడానికి ప్రయత్నిస్తున్న వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని కర్నూలు, కుమ్మరి స్ట్రీట్ కు చెందిన రాకేష్ ఫిర్యాదు చేశారుప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు హామీ ఇచ్చారు.ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ శ్రీ హుస్సేన్ పీరా , సీఐ లు పాల్గొన్నారు


# ఎమ్మార్పీఎస్ నూతన జెండా ఆవిష్కరణ చేసిన డాక్టర్ పార్థసారధి

**ఆదోని :** ఆదోని పట్టణంలోని విజయనగర్ కాలనీలో ఎమ్మార్పీఎస్ (మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి) వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ గారి పుట్టినరోజు మరియు ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకుని ఘనంగా నూతన జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆదోని శాసనసభ్యులు డాక్టర్ పార్థసారధి గారు, ఎమ్మార్పీఎస్ పోరాట చరిత్రను ప్రజలముందు ప్రస్తావిస్తూ, నిమ్న వర్గాలకు సామాజిక న్యాయం, రాజకీయ హక్కుల కోసం మందకృష్ణ మాదిగ గారు చేపట్టిన ఉద్యమాలు చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తాయని పేర్కొన్నారు. సామాజిక న్యాయం కోసం ఎమ్మార్పీఎస్ చేయనున్న ఉద్యమా లకు ఇది మరో నూతన ఆరంభంగా నిలుస్తుందని కార్యక్రమం ముగింపు సందర్భంగా నాయకులు అభిప్రాయపడ్డారు



# విద్యార్థిని పై ఆటో డ్రైవర్ చేసిన అత్యాచారాన్ని ఖండించండి

**:అత్యాచారాలకు కారణం అవుతున్న విష సంస్కృతికి వ్యతిరేకంగా పోరాడుదాం పిడిఎస్ఓ**




**ఆదోని :** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంస్థ ఆధ్వర్యంలో అత్యాచారానికి గురైన విద్యార్థినికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.! ఈ సందర్భంగా పిడిఎస్ఓ నాయకురాలు నికిత మాట్లాడుతూ " బెలగల్ మండలానికి చెందిన ఓ విద్యార్థిని పత్తికొండలో ఓ హాస్టల్లో ఉండి చదువుతోంది. అనారోగ్యం పాలవటంతో తన తల్లితో కలిసి ఎమ్మిగనూరులో చికిత్స పొంది తిరిగి ఒంటరిగా హాస్టల్ కి వస్తున్న సమయంలో, ఒక ఆటో డ్రైవర్ ఆటో ఎక్కించుకొని, మాయమాటలు చెప్పి ఆమెని అడవిలోకి తీసుకెళ్లి అత్యాచారం చేయడం జరిగింది. ఈ అత్యాచారానికి పాల్పడిన ఆటో డ్రైవర్ను కఠినంగా శిక్షించాలని సబ్ కలెక్టర్ ని కోరడం జరిగింది. ఇటీవల కాలంలో రాష్ట్రంలో అత్యాచార ఘటనల పరంపర కొనసాగుతోంది. నెలల పిల్లల నుంచి ముసలి వాళ్ళ వరకు మహిళలపై జరుగుతున్న లైంగిక దాడులకు అడ్డు అదుపు లేకుండాపోతోంది. ఇలాంటి ఘటనలు జరిగిన ప్రతిసారి నింది తులు సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వారైతే కఠినంగా శిక్షిస్తామని, కఠినమైన చట్టాలు తీసుకొస్తామని పాలకులు అంటున్నారు. కానీ ఈ అత్యాచారాలకు, లైంగిక దాడులకు మూల కారణమైన మద్యం, మత్తు పదార్థాలు, అశ్లీల సినిమాలు, వీడియోలను నిషేధించడానికి ఎటువంటి ప్రయత్నాలు చేయడం లేదు సరికదా, దగ్గరుండి మరీ పెంచి పోషిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంస్థ (పిడిఎస్ఓ) గా కళాశాల విద్యార్థిని పై జరిగన అత్యాచారాన్ని ఖండిస్తున్నామని" తెలిపారు.పిడిఎస్ఓ సభ్యులు శ్రావణి మాట్లాడుతూ నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో నివేదిక ప్రకారం ఒక రోజుకి ఈ దేశంలో 86 మంది మహిళలపై అత్యాచారాలు జరుగుతు న్నాయి. ఇది కేవలం నమోదవుతున్న కేసుల సంఖ్య మాత్రమే. ఇంకా బయటకు రాని ఘటనలు అనేకం. ఇటువంటి ఘటనలన్నింటిలో కూడా మనం పరిశీలిస్తే నిందితులంతా ఈ దారుణానికి ఒడిగట్టే ముందు అశ్లీల సినిమాలు, వీడియోలు చూసి ఉండటం లేకపోతే మద్యం, మత్తుపదార్థాలు సేవించి ఉండడము జరుగు తుంది. ఈ హత్యలు అత్యాచా రాలకు మూల కారణాలైన ఈ మద్యం మత్తుపదార్థాలు, అశ్లీల సినిమాలను నిషేధించనంత కాలం ఈ అత్యాచారాలు నిర్మూలించబడవు. ' ప్రభుత్వాలు చేయవలసింది కఠినమైన చట్టాలను తీసుకురావటం మాత్రమే కాదు.వీటికి మూల కారణాలైన వీటన్నింటినీ ముందు గా నిషేధించాలని, పిడిఎస్ఓగా డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రావంతి తదితరులు పాల్గొన్నారు

# అక్బరుద్దీన్ కు హైడ్రా మినహాయింపు ఇచ్చిందా?

**రేవంత్ రెడ్డి ప్రభుత్వం సమాధానం చెప్పాలి**
**మీడియా సంస్థలపై దాడులకు తెగబడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోంది?**
**కాంగ్రెస్ పాలనలో చట్టం కేసీఆర్ చుట్టంగా మారిందా?**
**రేవంత్ రెడ్డి.... నిన్ను అకారణంగా జైల్లో వేసిన సంగతి మర్చిపోయావా?**
**సీఎంగారు... మీలో పౌరుషం చచ్చిపోయిందా?**
**బీఆర్ఎస్ తో కుమ్మక్కైపోయారా?**
**లేకుంటే కాళేశ్వరంసహా అన్ని స్కాంలు చేసిన ఆ కుటుంబాన్ని ఎందుకు అరెస్ట్ చేయడం లేదు?**
**తెలంగాణ కేసీఆర్, కేటీఆర్ జాగీర్ కాదు**
**ఖబడ్దార్...ఇష్టమొచ్చినట్లు చేస్తే మిమ్ముల్ని రోడ్లపై తిరగనీయం**
**మీడియాపై దాడులు చేస్తే మీ అంతు చూస్తాం**
**ఏబీఎన్, ఆంధ్రజ్యోతిపై దాడి చేసిన 2 గంటల్లోనే మా కార్యకర్తలు టీ న్యూస్ ఛానల్ సంగతి చూస్తారు**
**నిప్పులు చెరిగిన కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**



**జగిత్యాల :** ఆక్రమ నిర్మాణాల పేరుతో పేదల ఇండ్లను కూల్చివేసు న్న హైడ్రా అధికారులు చెరువులు, కుంటల్లో భవంతులు నిర్మించి కాలేజీలు, వ్యాపారాలు చేసుకుంటున్న అక్బరుద్దీన్ ఒవైసీ కుటుంబానికి మినహాయింపు ఇచ్చారా? అని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. అక్బరుద్దీన్ కాలేజీలో 10 వేల మంది విద్యార్థులు చదువుకుంటున్నందున అక్రమ నిర్మాణాలైనా వాటిని కూల్చలేమని చెబుతున్న హైడ్రా అధికారులు... ఏ జీవనాధారం, గూడు లేక మూసీ పరివాహక ప్రాంతాల్లో కట్టుకున్న గుడిసెల్లో, చిన్న చిన్న ఇండ్లను ఎందుకు కూల్చివేశారని నిలదీశారు. "అక్బరుద్దీన్ కుటుంబానికే విలువ ఉంటుందా? పేదల ప్రాణాలకు, జీవితాలకు విలువ లేదా? వాళ్లు మనుషులు కాదా? ఎంఐఎం నాయకులు పోలీసులను కొడితే చర్యలు తీసుకోరు. కరెంట్ బిల్లులు కట్టకుంటే వత్తాసు పలుకుతారా? ప్రభుత్వ, ప్రైవేట్ భూములను కబ్జా చేస్తే వత్తాసు పలుకుతారు? ఆఖరికి తీవ్రవాదులతో సంబంధాలున్న వాళ్లకు ఉద్యోగాలిచ్చి పోషిస్తుంటే పట్టించుకోరు? ఇదేం పద్దతి.."అంటూ మండిపడ్డారు. బీఆర్ఎస్ కు వ్యతిరేకంగా కథనాలు రాసిందనే కారణంతో ఏబీఎన్, ఆంధ్రజ్యోతి కార్యాలయాలపై ఆ పార్టీ నాయకులు దాడి చేసేందుకు సిద్ధమవడంపైనా కేంద్ర మంత్రి నిప్పులు చెరిగారు. మీడియాపై దాడులు చేస్తుంటే ముఖ్యమంత్రి, ప్రభుత్వం ఏం చేస్తోందని మండిపడ్డారు. "రేవంత్ రెడ్డిగారు.. మీకు పౌరుషం లేదా? మిమ్ముల్ని ఆకారణంగా జైల్లో వేసి బెయిల్ రాకుండా చేశారు కదా? అవన్నీ మర్చిపోయి వాళ్లతో కుమ్మక్కైపోయారా? కాళేశ్వరం, ఈఫార్ములాసహా అనేక స్కాంలు చేసిన కేసీఆర్ కుటుంబాన్ని ఎందుకు అరెస్ట్ చేసి బొక్కలో వేయడం లేదు"అని నిలదీశారు. మహా టీవీపై దాడి చేసినప్పుడే కఠినంగా వ్యవహరించి ఉంటే ఈ పరిస్థితి ఉత్పన్నమయ్యేది కాదు కదా? అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యాన్ని, మీడియా స్వేచ్ఛను కాపాడే విషయంలో బీజేపీ ముందుంటుందని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన బీఆర్ఎస్ నాయకులకు సవాల్ విసిరారు "మీకు దమ్ముంటే ఏబీఎన్, ఆంధ్రజ్యోతిపై దాడులు చేసి చూడండి. మీరు దాడి చేసిన రెండే రెండు గంటల్లోనే మీ బీఆర్ఎస్ ఆఫీస్ ను, అందులోని టీవీ ఛానల్ సంగతి మా బీజేవైఎం నాయకులు చూస్తరు." అని స్పష్టం చేశారు

జగిత్యాల జిల్లా మేడిపల్లి, భీమారం మండలాల్లో పర్యటించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు కేంద్ర ప్రభుత్వ నిధులతో అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. వెంకట్రావుపల్లెలో పీఎంశ్రీ పథకం కింద ఎంపికైన వేంకట్రావుపల్లె స్కూల్ ను సందర్శించారు. అనంతరం అక్కడే మీడియాతో మాట్లాడుతూ తీవ్రంగా స్పందించారు. ఏమన్నారంటే....జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు ఇక్కడికి రావడం సంతోషంగా ఉంది. అందులో భాగంగా మేడిపల్లి మండలంలోని దమ్మన్నపేట నుండి కాచారం వయా కల్వకోట, రంగాపూర్ గ్రామాల వరకు ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం కింద 2 కోట్ల 47 లక్షల రూపాయల వ్యయంతో రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టడం ఆనందంగా ఉంది. ఈ రహదారిలోనే 1 కోట్ల 80 లక్షల రూపాయలు వ్యయంతో బ్రిడ్జి నిర్మాణం చేపట్టడం సంతోషంగా ఉంది. అందులో భాగంగా మేడిపల్లి మండలంలో 1 కోటి 58 లక్షల రూపాయల జాతీయ ఉపాధి నిధులతో 9 అంతర్గత రోడ్లను నిర్మించినం.వీటితోపాటు భీమారం మండల కేంద్రంలో జాతీయ ఉపాధి హామీ నిధుల కింద ఒక్క ఏడాదే(2024-25) 55 లక్షల రూపాయల సీసీ రోడ్లను నిర్మించినం. ఒక్క భీమారం మండలంలోనే మొత్తం 2 కోట్ల 29 లక్షల రూపాయలతో 8 సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టినం. వీటితోపాటు ఎంపీ లాడ్స్ కింద 36 లక్షల రూపాయల వ్యయంతో మేడిపల్లి, భీమారం మండలాల్లోని 11 గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద దాదాపు అన్ని గ్రామాల్లో రోడ్లు వేసినం. నేను ఎంపీగా గెలిచినప్పటి నుండి 291 కోట్ల రూపాయల సీఆర్ఐఎఫ్ నిధుల తో రోడ్లు నిర్మించినం. కరీంనగర్ జగిత్యాల 2156 కోట్లతో పనులు ప్రారంభం.త్వరలో టెండర్ ప్రాసెస్ పూర్తి చేయబోతున్నాం. అట్లాగే CRIF నిధుల కింద 291 కోట్ల రూపాయలను ఖర్చు చేసి 1341 కిలోమీటర్ల మేరకు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో రోడ్లను నిర్మించినం. అట్లాగే జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఏటా సగటున 30 కోట్లకు పైగా నిధులు వెచ్చిస్తూ రోడ్లను నిర్మిస్తున్నం. మొత్తంగా జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఇప్పటి వరకు దాదాపు 650 కోట్ల రూపాయల నిధులను మన పార్లమెంట్ పరిధిలో ఖర్చు చేసినం. ఇగ వివిధ అభివృద్ధి పనుల్లో భాగంగా కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం గత ఆరేళ్లలో మొత్తంగా 20 వేల కోట్ల రూపాయలకు పైగా నిధులు తీసుకొచ్చిన. ఎందుకంటే ఎన్నికల వరకే రాజకీయాలు. ఎన్నికల తరువాత అభివృద్ధి, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడమే మా ధ్యేయం. అభివృద్ధి, ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తిగా సహకరించేందుకు సిద్దంగా ఉన్నాం. అందులో భాగంగానే స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్నా. అందరం కలిసి సమిష్టిగా పనిచేస్తే ప్రజలకు మరింత మేలు చేయొచ్చనే ఉద్దేశంతోనే పార్టీలకు అతీతంగా పనిచేస్తున్నా.పాతబస్తీ సల్కం చెరువు భూమిలో అక్రమంగా నిర్మించిన అక్బరుద్దీన కాలేజీ జోలికి పోబోమని, ఒకవేళ చర్యలు తీసుకుంటే అన్యాయం జరుగుతుందని హైడ్రా కమిషనర్ చెప్పడం మూర?త్వం. ఇది రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయమా? సంబంధిత అధికారి నిర్ణయమా? స్పష్టం చేయాలి. అక్బరుద్దీన్ ఒవైసీకి కొమ్ములున్నాయా? ఎందుకు మినహాయింపు ఇవ్వాలి? అట్లయితే మూసీ పరివాహక ప్రాంతంలో గుడిసెలు, చిన్న చిన్న ఇండ్లు కట్టుకుని జీవిస్తున్న వేలాది మంది పేదల ఇండ్లను కూల్చేశారు కదా? వాళ్లు మనుషులు కాదా? వాళ్ల ప్రాణాలకు విలువ లేదా? అక్బరుద్దీన్ కాలేజీ భవనంపై యాజమాన్యానికి నోటీసులెందుకు ఇవ్వలేదు. వెంటనే ఖాళీ చేయాలని నోటీసులిచ్చి విద్యా సంవత్సరం ముగిశాక కూల్చేస్తామంటే సరిపోయేది కదా? ఆ పని ఎందుకు చేయలేదు? ఒక్క అక్బరుద్దీన్ కుటుంబానికే విలువ ఉందా? పేదలకు విలువ లేదా?కానిస్టేబుళ్లపై దాడి చేసే ఒవైసీ మనుషులకు వాళ్లకు వత్తాసు పలుకుతారు. ప్రభుత్వ, ప్రైవేట్ భూములను కబ్జా చేస్తే వత్తాసు పలుకుతారు. తీవ్రవాదులతో సంబంధాలున్న వాళ్లకు ఉద్యోగాలిస్తుంటే వత్తాసు పలుకుతారు. ఇదేం పద్దతి? ఒవైసీ ఆస్తులకు, అరాచకాలకు హైడ్రా మినహాయింపు ఇచ్చిందా? వాళ్లు ఏమైనా కబ్జాలు చేయొచ్చా? అరాచకాలు చేయవచ్చా? తక్షణమే సీఎం సమాధానమివ్వాలి.మొన్న మహా టీవీ పై దాడి చేసిన బీఆర్ఎస్ నాయకులు ఆంధ్రజ్యోతిలో వాళ్లకు వ్యతిరేకంగా ఎడిటోరియల్ రాస్తే ఆ పేపర్, టీవీపై కూడా దాడి చేసేందుకు సిద్ధమవుతున్న పోలీసుల నుండి సమాచారం వచ్చింది. ఇదేం పద్దతి? మహా టీవీపై దాడి చేసినప్పుడు వాళ్లను అరెస్ట్ చేసి కఠినంగా వ్యవహరిస్తే ఈరోజు ఈ పరిస్థితి వచ్చేది కాదు కదా? మీరు ఏబీఎన్ మీద దాడి చేసి చూపించండి. మా అధ్యక్షులు రామచంద్రరావు ఆదేశాల మేరకు యువ మోర్చా కార్యకర్తలు బీఆర్ఎస్ నాయకులకు చుక్కలు చూపిస్తారు. తెలంగాణలో ఇక బీఆర్ఎస్, కేటీఆర్ జాగీర్ కాదు. వాడు వీడు అని మాట్లాడితే రోడ్ల మీద నీ కాన్వాయ్ కూడా తిరగదు. రాధాక్రిష్ణ అన్నట్లుగా 'తెలంగాణకు ముందు మీ బతుకేంది? ఆనాడు రబ్బర్ చెప్పులు, ముడతల చెప్పులు వేసుకున్న బతుకు నీది. ఇయాళ వేల కోట్ల ఆస్తులు ఎక్కడి నుండి వచ్చాయి? తెలంగాణ ఉద్యమంలో మీరెన్నడైనా లాఠీదెబ్బలు తిన్నారా? జైలుకు వెళ్లారా? ఇయాళ వేల కోట్లు సంపాదించి దుబాయి, మస్కట్ లో వ్యాపారాలు చేస్తోంది నిజం కాదా? తెలంగాణకు ముందు ఫైనాన్స్ పైసలు కట్టలేకపోతే కేసీఆర్ కారును కూడా గుంజుకు పోయింది నిజం కాదా? నా కొడుకు కొత్త షర్ట్ వేసుకుంటే కేసీఆర్ కొడుకు ఇష్టమొచ్చినట్లు ట్రోలింగ్ చేశారు. నా కొడుకుతో కొట్లాడే స్థాయి కేటీఆర్ ది. నేను మొన్ననే చిన్న పాత ఇల్లు కట్టుకున్నా. నాకు వేల కోట్ల ఆస్తులున్నయని ప్రచారం చేస్తున్నారు. కేసీఆర్ ను సవాల్ చేస్తున్నా... ఎవరికి ఎన్ని ఆస్తులున్నాయో, ఎవరికి వేల కోట్ల బినామీ ఆస్తులున్నాయో తేల్చుకుందాం. దేవుడి వద్దకు వెళ్లి ప్రమాణం చేద్దాం.. దమ్ముంటే రావాలి.ఆనాడు తెలంగాణ కోసం మాతోపాటు ఏబీఎన్, ఆంధ్రజ్యోతి మద్దతిస్తూ... కేసీఆర్ కుటుంబం ఎన్ని తప్పులు చేసినా ఆయనకు బాహాటంగా మద్దతిచ్చింది. ఆయనను హీరో చేసింది. ఇయాళ అదే పేపర్, టీవీ మీరు చేసిన తప్పులను ఎత్తి చూపితే మాత్రం తెలంగాణ వ్యతిరేక టీవీ, పత్రికని దాడులు చేయాలనుకుంటున్నారా? అసలు రేవంత్ రెడ్డి ఏం చేస్తున్నడు? దాడి చేస్తామని అన్న వెంటనే లోపలేసి బొక్కలే వేయకుండా మీనమేషాలు వేస్తోంది. టెన్త్ హిందీ పేపర్ లీక్ పేరుతో నన్ను, డ్రోన్ ఎగరేశారనే సాకుతో రేవంత్ రెడ్డి జైల్లో వేసి బెయిల్ రాకుండా చేసింది. మరి రేవంత్ కు ఆ పౌరుషం ఎటు పోయింది? వాళ్లను ఎందుకు జైల్లో వేస్తలేవు? వాళ్లతో ఎందుకు కుమ్మక్కైనట్లు? నేనడుగుతున్నా.. కాళేశ్వరంలో లక్ష కోట్లు దోచుకుంది నిజం కాదా? ఫోన్ ట్యాపింగ్ పేరుతో అందరి జీవితాలను నాశనం చేసింది వాస్తవం కాదా? ఈ ఫార్ములా కేసులో విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కోర్టు చెప్పినా ఇంతవరకు ఎందుకు అరెస్ట్ చేయడం లేదు? డ్రగ్స్ కేసులో, ఫాంహౌజ్ కేసులో, గొర్రెల స్కాం, విద్యుత్ కొనుగోళ్ల స్కాంలో కేసీఆర్ కుటుంబ పాత్ర ఉన్నది నిజమా? కాదా? అయినా ఇంతవరకు ఎందుకు అరెస్ట్ చేయలేదు? కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా చట్టం కేసీఆర్ చుట్టంగా మారింది. ఏబీఎన్, ఆంధ్రజ్యోతి కార్యాలయంపై దాడి చేసిన 2 గంటల్లోపే టీ ఛానల్ పై దాడి తప్పదు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఇప్పటికే బీజేవైఎం కార్యకర్తలను ఆదేశించారు. అంతే తప్ప మీ ఊకదంపుడు హెచ్చరికలకు, దాడులకు తెలంగాణ ప్రజలు భయపడరు. అసలు ఇట్లాంటి వాటిని సమర్ధించే వాళ్లకు సిగ్గుండాలి. అట్లాంటోళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడటం వారి అసమర్ధతకు నిదర్శనం. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు, మీడియాకు బాసటగా నిలిచేందుకు బీజేపీ సిద్ధం.

## ఖరీఫ్ పంటలకు సంబంధించి నీటి విడుదలకు సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్




**కర్నూలు జిల్లా :** కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో ఖరీఫ్ (2025-26) పంటలకు నీటి విడుదలకు సంబంధించి జిల్లా నీటి పారుదల సలహా మండలి సమావేశం నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సమావేశం లో పాల్గొన్న ఎమ్మెల్సీ బిటి నాయుడు, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

## వర్షాకాలంలో రోజూ తేనెను తప్పనిసరిగా తీసుకోవాల్సిందే.. ఎందుకంటే..?



ప్రకృతి మనకు అందించిన అనేక సహజసిద్ధమైన ఆహారాల్లో తేనె కూడా ఒకటి. ఆయుర్వేదంలో తేనెకు ఎంతో ప్రాధాన్యతను కల్పించారు. అనేక రకాల వ్యాధులను నయం చేసేందుకు ఔషధంగా తేనెను ఉపయోగిస్తారు. ఇతర మూలికలతో దీన్ని కలిపి తీసుకుంటారు. తేనెలో అద్భుతమైన ఔషధ గుణాలు ఉంటాయి. అయితే వర్షాకాలంలో రోజూ తేనె తీసుకోవాలని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. తేనెలో ఉండే యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్, యాంటీ మైక్రోబియల్ గుణాలు ఈ సీజన్లో మనకు కలిగే వ్యాధులను తగ్గించడంలో సహాయం చేస్తాయని అంటున్నారు. తేనెను రోజూ ఉదయం పరగడుపున ఒక టీస్పూన్ మోతాదులో తీసుకోవచ్చు. లేదా ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కలిపి తాగవచ్చు. రాత్రి పూట ఒక గ్లాస్ గోరు వెచ్చని పాలలో కలిపి కూడా తేనెను తీసుకోవచ్చు. దీంతో అనేక లాభాలు కలుగుతాయి.రోగ నిరోధక శక్తికి..తేనెలో యాంటీ ఆక్సిడెంట్లు, అనేక రకాల బి విటమిన్లు, విటమిన్ సి, క్యాల్షియం, కాపర్, ఐరన్, మెగ్నిషియం, మాంగనీస్, ఫాస్ఫరస్, పొటాషియం, జింక్ వంటి మినరల్స్ సమృద్ధిగా లభిస్తాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. రోజూ ఉదయం పరగడుపునే తేనె తీసుకోవడం వల్ల శరీరం వ్యాధి నిరోధకశ శక్తిని పెంచుకుని రోగాలు, ఇన్ఫెక్షన్లపై పోరాటం చేస్తుంది. శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. తేనె దగ్గుకు సహజసిద్ధమైన ఔషధంగా పనిచేస్తుంది. ఈ సీజన్లో చాలా మంది దగ్గు సమస్యతో బాధపడుతుంటారు. అలాంటి వారు పూటకు ఒక టీస్పూన్ చొప్పున తేనెను తీసుకుంటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. అలాగే జలుబు, గొంతులో గరగర, మంట, గొంతు నొప్పి వంటి సమస్యల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది.జీర్ణ సమస్యలకు.. వర్షాకాలంలో కలుషిత ఆహారం, నీరు వంటివి తీసుకోవడం వల్ల ఫుడ్ పాయిజనింగ్ అవుతుంది. విరేచనాలు తలెత్తుతాయి. అయితే తేనె వీటికి చక్కని పరిష్కారంగా పనిచేస్తుంది. తేనెను తీసుకుంటే జీర్ణ వ్యవస్థలో ఉండే క్రిములు నశిస్తాయి. దీంతో ఫుడ్ పాయిజనింగ్ నుంచి కోలుకుంటారు. జీర్ణ వ్యవస్థ సైతం ఆరోగ్యంగా ఉంటుంది. జీర్ణాశయంలో మంచి బ్యాక్టీరియా పెరుగుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. వర్షాకాలంలో వచ్చే జీర్ణ సమస్యల నుంచి సురక్షితంగా ఉండవచ్చు. తేనె మన శరీరానికి సహజసిద్ధంగా శక్తిని అందిస్తుంది. ఉదయం తేనెను తీసుకోవడం వల్ల శరీరం ఉత్సాహంగా మారుతుంది. చురుగ్గా ఉంటారు. యాక్టివ్‌గా పనిచేస్తారు. రోజంతా శక్తి స్థాయిలు అలాగే ఉంటాయి. నీరసం, అలసట తగ్గుతాయి. రోజంతా తిరిగే వారు లేదా శారీరక శ్రమ చేసేవారు ఉదయం తేనె తీసుకుంటే నీరసం, అలసట రాకుండా చూసుకోవచ్చు.శ్వాసకోశ సమస్యలకు..తేనెలో సహజసిద్ధమైన యాంటీ మైక్రోబియల్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. అందువల్ల శరీరంలో ఉండే బ్యాక్టీరియా, ఫంగస్ నశిస్తాయి. ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షణ లభిస్తుంది. గాయాలు, పుండ్లు త్వరగా మానిపోతాయి. చర్మ సమస్యలు, ఇన్‌ఫెక్షన్ల నుంచి బయట పడవచ్చు. వర్షాకాలం సీజన్లో చాలా మందికి చర్మ సమస్యలు వస్తుంటాయి. కానీ తేనె తీసుకుంటే చర్మానికి రక్షణ లభిస్తుంది. శ్వాసకోశ సమస్యలను తగ్గించడంలో తేనె అద్భుతంగా పనిచేస్తుంది. తేనెను తీసుకుంటే దగ్గు, జలుబు తగ్గిపోతాయి. గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం పోతుంది. శ్వాస నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. గాలి సరిగ్గా లభిస్తుంది. ఈ విధంగా ఈ సీజన్లో తేనెను తీసుకోవడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

## ఎరుపు రంగులో ఉండే ఆహారాలను రోజూ తినాల్సిందే.. ఎందుకంటే..?

ప్రకృతిలో మనకు అనేక రకాల ఆహారాలు అందుబాటులో ఉన్నాయి. కొన్నింటిని మనం తయారు చేసుకుని తింటాం. కొన్ని సహజసిద్ధంగా లభిస్తాయి. పండ్లు, కూరగాయల వంటివి ఈ కోవకు చెందుతాయి. అయితే భిన్న రకాల రంగుల్లో ఉండే ఆహారాలను తరచూ తినాలని పోషకాహార నిపుణులు చెబుతుంటారు. అలా తింటే పోషకాహార లోపం రాకుండా ఉంటుంది. అలాగే వ్యాధులు సైతం తగ్గిపోతాయి. ఈ క్రమంలోనే ఎరుపు రంగులో ఉన్న ఆహారాలకు చాలా ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంటుందని వారు చెబుతున్నారు. ఎరుపు రంగులో ఉండే ఆహారాలను తింటే అనేక లాభాలు కలుగుతాయని వారు అంటున్నారు. టమాటాలు, యాపిల్స్, స్ట్రాబెర్రీలు, రాస్ప్ బెర్రీలు, చెర్రీలు, ఎరుపు రంగు క్యాప్సికం.. ఇలా ఎరుపు రంగులో ఉండే ఆహారాలను తరచూ తినాలని వారు సూచిస్తున్నారు.గుండె ఆరోగ్యానికి..ఎరుపు రంగులో ఉండే ఆహారాల్లో లైకోప్ అనే యాంటీ ఆక్సిడెంట్ సమృద్ధిగా ఉంటుంది. అలాగే ఆంథో సయనిన్స్, ఎల్లాజిక్ యాసిడ్, బీటాలెయిన్స్, క్వర్సెటిన్, హెస్పెరిడిన్, విటమిన్ ఎ, సి అధికంగా ఉంటాయి. ఎరుపు రంగులో ఉండే ఆహారాలను తింటే ఈ పోషకాలు అన్నీ మనకు లభిస్తాయి. ఇవన్నీ మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఎరుపు రంగు ఆహారాల్లో ఉండే శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ల కారణంగా మన శరీరంలో ఉత్పత్తి అయ్యే ఫ్రీ ర్యాడికల్స్ నిర్మూలించబడతాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. వాపులు తగ్గుతాయి. గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. ఈ ఆహారాల్లో అధికంగా ఉండే లైకోపీన్ గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. దీని వల్ల రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా సురక్షితంగా ఉంటారు.క్యాన్సర్ల నుంచి రక్షణ..ఎరుపు రంగులో ఉండే ఆహారాల్లో యాంటీ ఆక్సిడెంట్లతోపాటు ఫైటో కెమికల్స్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి క్యాన్సర్ కణాలను నాశనం చేస్తాయి. దీంతో క్యాన్సర్ల బారిన పడకుండా సురక్షితంగా ఉంటారు. ముఖ్యంగా ప్రోస్టేట్, బ్రెస్ట్, లంగ్స్ వంటి క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు. ఈ ఆహారాల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది కనుక వీటిని తింటే శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దీని వల్ల సీజనల్ వ్యాధులు, ఇన్ ఫెక్షన్లు తగ్గుతాయి. దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు. ఈ ఆహారాల్లో ఉండే లైకోపీన్, బీటా కెరోటిన్‌లు కళ్లను సంరక్షిస్తాయి. కంటి చూపు మెరుగు పడేలా చేస్తాయి. దీంతో కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. కంటి సమస్యలు ఉన్నవారు ఎరుపు రంగులో ఉన్న ఆహారాలను తరచూ తింటుంటే ఎంతగానో మేలు జరుగుతుంది.చర్మ ఆరోగ్యానికి..ఎరుపు రంగు ఆహారాల్లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. అందువల్ల ఈ ఆహారాలను తింటే శరీరంలోని వాపులు, నొప్పులు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ ఆహారాల్లో ఉండే బీటాలెయిన్స్ వల్ల వీటిని తింటే శరీరంలోని వ్యర్థాలు సులభంగా బయటకు పోతాయి. శరీరం సహజసిద్ధంగా డిటాక్స్ అవుతుంది. అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది. ఈ ఆహారాల్లో ఉండే విటమిన్ సి, లైకోపీన్ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. చర్మ కణాలు డ్యామేజ్ అవకుండా రక్షిస్తాయి. దీంతో చర్మం కాంతివంతంగా మారుతుంది. యవ్వనంగా కనిపిస్తారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# 14న కరెంటోళ్ల నిరవధిక సమ్మెను విజయవంతం చేయండి



**మెదక్,జూలై07 :** విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులను కన్వర్షియన్ చేయాలని కోరుతూ టివిఏసి-జెఏసి ఆధ్వర్యంలో ఈనెల14న(సోమవారం) ఉదయం 06.00గం.నుండి తలపెట్టిన నిరవధిక సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం రోజు ఆర్టిజన్ కార్మికులు మెదక్ విద్యుత్ డిఈ కార్యాలయం ముందు గోడపత్రికను విడుదల చేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం మాకు ఇచ్చింది ఆర్టిజన్ అనే బిరుదని,అంటే అటు కాంట్రాక్టు కార్మికులం కాదు ఇటు పర్మనెంట్ కార్మికులం కాకుండా త్రిశంకు సర్గంలో నెట్టి వెళ్లారని దుయ్యబట్టారు. కన్వర్షియన్ చేయటం వల్ల ప్రభుత్వంపైగాని,యాజమాన్యంపై పెద్దగా ఆర్థిక భారం పడదని పేర్కొన్నారు.రైతుల కోసం, వినియోగదారుల కోసం,సంస్థకోసం ప్రాణాలను పణంగా పెట్టి సేవచేస్తున్న ఆర్టిజన్ కార్మికులను విద్యార్హతలప్రకారం కన్వర్షియన్ చేయాలన్నారు.2017 జూలై నాటికి ఆర్టిజన్ కార్మికుల సంఖ్య 23,667ఉండగా,ప్రస్తుతం 19,446కు చేరిందన్నారు. దాదాపు 4221మంది ఆర్టిజన్ కార్మికులు రిటైర్మెంట్,ఆయా ప్రమాదాలలో మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. 7సం.కాలంలో 55-60లక్షల విద్యుత్ సర్వీసులు పెరిగాయని ,సబ్ స్టేషన్లు పెరిగాయని,విద్యుత్ లైన్లు,స్తంభాలు పెరిగాయని దీనితో కార్మికులపై భారం పెరిగిందన్నారు. గతంలో విద్యుత్ సబ్ స్టేషన్లలో4 పనిచేసే చోట ప్రస్తుతం 3 గురు,2 ఇద్దరు మాత్రమే పనిచేస్తున్నా రని పేర్కొన్నారు. తల్లిదండ్రులకు,భార్య పిల్లలకు ఏదైనా అనారోగ్య సమస్య వచ్చినా కనీసం లీవు దొరకని పరిస్థితి నెలకొందని దుయ్యబట్టారు. విద్యుత్ కార్మికులు ప్రమాదాలకు గురై కాళ్ళు,చేతులు తీసేసే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో టివిఏసి జెఏసి చైర్మన్ స్వామీ,కన్వీనర్ దుర్గేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.చంద్రబానప్ప,ప్రదీప్ గౌడ్, సురేష్, పృధ్వీరాజ్, సోషల్ మీడియా కన్వీనర్ వెంకటేశం, నాగరాజు, జాకీర్,జ్యోతి,నాగమణి, సుమలత,స్వప్న తదితరులు ఉన్నారు.

# బైరవకొండ గ్రామంలో ఘనంగా జరుపుకున్న మొహరం పండగ



**నారాయణ పేట జిల్లా:**,బైరం కొండ గ్రామంలో మొహరం ఉత్సవాల్లో పాల్గొన్న,మాజీ సర్పంచ్, రామకృష్ణ, మాజీ ఎంపిటిసి సాబన్న,మాజీ ఉపసర్పంచ్,వడ్డే, బాలరాజ్, సిద్దు,రాంరెడ్డి,,కురువ వెంకటప్ప,, చాపల రామచందర,చెట్ల అశోక్,,గ్రామ పెద్దలు యువకులు మహిళలు పాల్గొన్నారు

# జాతీయ మానవ హక్కుల మరియు నేర నియంత్రణ సంస్థ

**రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు లక్కాకుల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పాఠశాలలు విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ స్లేట్స్ & వాటర్ బాటిల్ పంపిణీ**



**షాద్ నగర్ జులై07:** రంగారెడ్డి జిల్లా జిల్లెడ్ చౌదరిగూడెం మండలం వీరన్నపేట గ్రామ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, స్లేట్స్ , వాటర్ బాటిల్స్ అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఆర్ సి సి బి జిల్లా అధ్యక్షుడు లక్కాకుల అనిల్ కుమార్, జనరల్ సెక్రటరీ గడ్డమీది శ్రీహరి పాఠశాల హెడ్ మాస్టర్ వీరేష్ లీగల్ అడ్వైజర్ ఏ నర్సింగ్ ప్రోగ్రాం ఆర్గనైజర్ చిర్ర సందీప్ పాఠశాల చైర్మన్ సంతోష ,మాజీ సర్పంచ్ సలీ లక్కాకుల బద్రయ్య లక్కాకుల ప్రవీణ్ పాఠశాల సిబ్బంది మరియు గ్రామ పెద్దలు తదితరలు పాల్గొన్నారు.

# నరేందర్ నాయక్ పై దేశద్రోహం కేసు పెట్టి విధుల నుంచి తొలగించాలి :బీజేవైఎం మెదక్ జిల్లా అధ్యక్షులు సతీష్ పటేల్



**మెదక్,జూలై07 :** మెదక్ జిల్లా,హవేలీ ఘనపుర్ మండల్ బూరుగుపల్లి గ్రామం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యాబోధనలు చేస్తున్న ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు నరేందర్ నాయక్ పాఠశాల ప్రాంగణంలో సరస్వతి మాత విగ్రహం ఉండకూడదని ప్రార్థన అనంతరం జైహింద్ అనే నినాదం ఇవ్వకూడదని పాఠశాలలో జాతీయవాదుల,స్వతంత్ర సమరయోధుల విగ్రహాలు చిత్రపటాలు ఉండకూడదని ఆంక్షలు విధిస్తూ తీసివేయడం జరిగిందని బీజెవైఎం మెదక్ జిల్లా అధ్యక్షులు సతీష్ పటేల్ ఆరోపించారు. ఈసందర్భంగా సోమవారం రోజు తహశీల్దార్ కు వినతిపత్రాన్ని సమర్పించారు.ముందుగా బూర్గుపల్లి పాఠశాలకు చేరుకుని ఆయనను నిలదీశారు.గత నాలుగు నెలల నుంచి విద్యార్థులను దేశద్రోహులుగా,దేశ వ్యతిరేక శక్తులుగా తయారు చేయడానికి ప్రయత్నిస్తున్నాడని,భరత జాతిపిత మహాత్మా గాంధీకి భరతమాత వారి మధ్య సంబంధం ఏమిటని తప్పుగా మాట్లాడుతూ విద్యార్థుల ముందు మమ్మల్ని ప్రశ్నించాడని పేర్కొన్నారు. విద్యాబుద్ధులు నేర్పించాల్సిన గురువే దేశ వ్యతిరేక శక్తులుగా తయారు చేస్తున్నాడని, ఇలాంటి దేశ ద్రోహిని వెంటనే డిఇఓ సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. నరేందర్ నాయక్ పై ఎక్కడికి వెళ్లినా పిల్లలకి విషాన్నే నూరి పోస్తూ భారతదేశానికి ద్రోహం చేసే వ్యక్తులను తయారు చేసే అవకాశముందని ఇలాంటి వ్యక్తి ఎక్కడ విద్యాబోధన చేయకుండా విధుల నుంచి తొలగించాలని కలెక్టర్ ని కోరుతున్నామన్నారు. నాలుగు నెలల నుంచి జైహింద్ అనకూడదని విగ్రహాలు, చిత్రపటాలు,తీసివేసిన పాఠశాల హెడ్మాస్టర్ స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. వారి పైన కూడా చర్యలు తీసుకోవాలని కోరారు. నరేందర్ నాయక్ కు సహకరిస్తున్న టీచర్ల పై కూడా చర్యలు తీసుకోవాలన్నారు.పాఠశాలలో విద్యా బోధనలు ధర్మానికి సంబంధించిన జాతీయ వాదులకు సంబంధించిన చరిత్రలు బోధించాలి తప్ప దేశానికి హాని కలిగించే ఇలాంటి పనులు చేయకూడదని విద్యార్థి భవిష్యత్తుని మెరుగుపరచాలని టీచర్లని కోరుతున్నామన్నారు.కలెక్టర్ వెంటనే స్పందించి ఈ విషయంపై చర్య తీసుకోవాలని లేని యెడల జిల్లా వ్యాప్తంగా బిజెవైఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం ఎల్ ఎన్ రెడ్డి ,విద్యార్థి నాయకులు శ్రీనివాస్ గౌడ్ ,మండల మాజీ అధ్యక్షుడు రంజిత్ రెడ్డి,బీజేపీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ ,బీజెవైఎం అసెంబ్లీ కన్వీనర్ కంచం సాయి కుమార్,శ్రీపాల్ , సురేందర్ గౌడ్,నరేష్, చందు,బురుగుపల్లి గ్రామస్తులు, బిజెపి,బిజెవైఎం విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా విద్యుత్తు శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్గా నారాయణ నాయక్



**మెదక్,జూలై07 :** మెదక్ జిల్లా విద్యుత్తు శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఎస్ఈ)గా నారాయణ నాయక్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా విద్యుత్తు శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ గా బాధ్యతలు నిర్వహించిన శంకర్ గత నెలలో ఉద్యోగ విరమణ చేశారు.ఈ మేరకు సోమవారం మెదక్ జిల్లా విద్యుత్తు శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఎస్ఈ)గా హైదరాబాద్లో విధులు నిర్వహిస్తున్న నారాయణ నాయక్ నియమితుల య్యారు.ఈ సందర్భంగా జిల్లా కార్యాలయంలో నారాయణ నాయక్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతనంగా వచ్చిన విద్యుత్తు శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ నారాయణ నాయక్ను జిల్లాలోని విద్యుత్తు శాఖ డివిజనల్ ఇంజనీర్లు, ఏడీఈలు,ఏఈలు,అధికారులు, సిబ్బంది తదితరులు కలిశారు.ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఈ నారాయణ నాయక్ మాట్లాడుతూ... మెదక్ జిల్లాకు రావడం ఆనందంగా ఉందని...విద్యుత్తు శాఖకు సంబంధించి అధికారులు,సిబ్బంది తదితరులు ఉన్నారు.

# తిరుమల గుట్ట వెంకటేశ్వరస్వామి దేవాలయ జాతరకు హాజరైన రాజ్ కుమార్ రెడ్డి

**దారి పొడువున డప్పు వాయిద్యాలు, మేళతాళాలతో ఘన స్వాగతం**
**దేవాలయ అభివృద్ధికి కృషి**





**నారాయణపేట్ జిల్లా /** :నారాయణపేట జిల్లా కేంద్రంలోని బహార్ పేటలో ఉన్న శ్రీ తిరుమల గుట్ట వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జాతర మహోత్సవాల సందర్భంగా సోమవారం భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి ఫౌండేషన్ సభ్యులు, దేవాలయ నిర్వాహకులు, భక్తులతో కలిసి హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డికి శివాజీనగర్ నుండి బహార్ పేట వరకు డప్పు వాయిద్యాలు, మేళతాళాలతో దారి పొడువున ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వెంకటేశ్వరస్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరారు. శ్రీ తిరుమల గుట్ట వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అసంపూర్తిగా అనేక పనులు ఉన్నాయని దేవాలయ నిర్వాహకులు తన దృష్టికి తీసుకవచ్చారని, ఆయా పనులను పూర్తి చేసేందుకు త్వరలోనే ప్రణాళికలు రూపొందించి చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. అనంతరం దేవాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నదానాన్ని రాజ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డిని, ఫౌండేషన్ సభ్యులను శాలువలతో, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్వాహకులు, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మధుసూదన్ రెడ్డి, మన్నె గోపాల్, హన్మంతు ముదిరాజ్, నర్సింహనాయుడు, వై.సంతోష్, నర్సింహ, ఎం.సంతోష్, అశోక్, నందుకుమార్, నాగురావు, కృష్ణ యాదవ్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# శిశు మందిర్ పాఠశాలకు ఎల్ఈడి ప్రొజెక్టర్ను డొనేషన్ బీజేపీ మండల అధ్యక్షులు



**ఉట్కూర్ మండలం :** నారాయణపేట్ జిల్లా ఉట్కూర్ మండలం పరిధి లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలకు బీజేపీ మండల అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్ తనవంతు సాయంగా స్కూల్ కు ఎల్ఈడి ప్రొజెక్టర్ను డొనేషన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శిశు మందిర్ గౌరవాధ్యక్షులు ఎం భాస్కర్,నింగి రెడ్డి శేషప్ప రమేష్ రణవీర్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# అంటు వ్యాధులు సోకకుండా తగు నివారణ చర్యలను తక్షణమే చేపట్టాలి

**పి.ఓ.డబ్ల్యు, పి. వై.ఎల్ డిమాండ్**



**నారాయణపేట్ జిల్లా /** సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని నారాయణ పేట జిల్లా, ఊట్కూరు మండల ఎంపిడిఓ గారికి డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు ఈ సందర్భంగా పి వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు సిద్దు ప్రగతిశీల మహిళా సంఘం పి ఓ డబ్ల్యూ జిల్లా నాయకురాలు జి.సావిత్రమ్మ గార్లు మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైన తరుణంలో సీజనల్ వ్యాధులు సోకి అనేకమంది ఆసుపత్రుల పాలవుతున్నారు. డెంగీ మలేరియా టైఫాయిడ్ అతిసార అనేక భయంకర అంటూ వ్యాధులు చిన్న పిల్లలు వృద్ధులు, వ్యాధులు ప్రబలుతున్నాయన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టకపోవడంతో సక్రమంగా డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో మురుగు నీరు చేరి దోమలు, ఈగలు ఇతర విష సర్పాల సైతం కాటు వేస్తున్నాయి. ఇదే ఆదను గా రోగాల బారిన పడిన ప్రజలు తో ప్రైవేటు ఆసుపత్రులు వేలాదిగా ఫీజులు వసూలు చేస్తూ ఉన్నారు ప్రజల సౌకర్యార్థం ఊట్కూరు పులిమామిడి పీహెచ్సీ, బిజ్వార్, చిన్న పొర్ల పెద్ద జట్రం పగిడిమారి మల్లెపల్లి,సబ్ సెంటర్లలో సబ్ సెంటర్లు ప్రభుత్వ ఆసుపత్రులు ప్రైమరీ మెడికల్ హెల్త్ సెంటర్ సబ్ సెంటర్లు వైద్య సిబ్బందిని తగినన్ని అన్ని రోగాలకు మందులు వైద్య పరికరాలను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు నిర్వహించి డ్రైనేజీ వ్యవస్థను శుభ్రపరచాలన్నారు ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్ సున్నం ఫినాయిల్ పిచాకారి చేయించాలన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సినటువంటి ప్రభుత్వాలు ముందస్తుగా నివారణకు చర్యలను చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో లింగప్ప అంజమ్మ చెన్నప్ప లు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి : కలెక్టర్





**నారాయణపేట్ జిల్లా /**
ప్రజా సమస్యల సత్వర కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ వెంటదివెంట పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 30 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటి కప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. స్పెషల్ ఆఫీసర్ లు మండలం లో మధ్యన భోజనం తనకి చేయాలని సూచించారు. మండలం లో రివ్యూ నిర్వహించలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పరిశుభ్రత అందరి బాధ్యత:ఎంపీడీవో మంగ కుమారి

**పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి**
**స్వచ్ఛతపై కార్మికులకు ప్రజలు సహకరించాలి**
**వర్షాకాలం వ్యాధులు కాలంగా గుర్తించి జాగ్రత్తలు పాటించాలి**
**స్వచ్ఛాంధ్ర దిశగా ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు ప్రజలు భాగస్వామ్యం కావాలి**



**పోదూరు, జులై -7 :** పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని, గ్రామాల్లో చెత్త సేకరణకు పారిశుధ్య కార్మికులకు ప్రజలు సహకరించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారిని (ఎంపీడీవో) బిఎస్ఎల్ మంగాకుమారి సూచించారు. ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం మంగ కుమారి నమస్తే భారత్ పాత్రికేయునితో మండలంలో పారిశుద్ధ్య పనుల నిర్వహణపై ప్రభుత్వం, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చేపడుతున్న చర్యలను వివరించారు. పోదూరు మండల వ్యాప్తంగా 16 గ్రామాల్లో పారిశుద్ధ్యం నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా పూర్తిస్థాయిలో పారిశుధ్యం పనులు చేపట్టాలని ఇప్పటికే పంచాయితీ కార్యదర్శులకు తెలియజేశామని అన్నారు. వర్షాకాలం వ్యాధుల కాలంగా గుర్తించి ప్రజలు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి ప్రాణాంతకమైన రోగాల బారిన పడకుండా ఎప్పటికప్పుడు పారిశుధ్యం పనులు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించామన్నారు. వర్షాల కారణంగా పరిసరాలు తడిగా ఉండకుండా పొడిగా ఉండేలా చూడాలని ఆదేశించామన్నారు. దోమల వ్యాప్తి నివారణకు దోమల మందు పిచికారి, బ్లీచింగ్ చల్లడం వంటి దోమల నివారణ చర్యలు పాటించేలా చర్యలు తీసుకున్నామన్నారు. గ్రామాల్లో ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందేలా చూడాలని కార్యదర్శులకు ఇప్పటికే సూచించామన్నారు. స్వచ్ఛాంధ్ర దిశగా ప్రభుత్వం కార్యక్రమాలకు ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. ఎవరికి వారు తమ ఇంటి పరిసరాల్లో చెత్త వేయరాదని, వర్షపునీరు, మురుగు నిల్వ ఉండకుండా స్వచ్ఛందంగా ఎవరికి జాగ్రత్తలు పాటించాలని కోరారు.గ్రామాలను పూర్తిస్థాయి ప్లాస్టిక్ నిర్మూలన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామని దానికి అనుగుణంగా గ్రామాల్లో ఏ దుకాణం లోనూ ప్లాస్టిక్ కవర్లు అమ్మకుండా పంచాయతీ కార్యదర్శులు ద్వారా చర్యలు చేపడుతున్నామని అన్నారు.ముఖ్యంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అదేశాలను మేరకు తడిచెత్త, పొడిచెత్తను వేరువేరుగా సేకరించి చెత్తనుండి సంపద సృష్టికి పాటుపడుతున్నామని తెలిపారు. ఇటీవల ప్రభుత్వం ఆదేశాల ప్రకారం చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల వ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శులు,సచివాలయం సిబ్బంది ప్రజలతో యోగా చేసేవారిని గుర్తించడం వలన యోగాంధ్ర కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని అన్నారు. మునుముందు ప్రభుత్వ అదేశాలకు లోబడి ఎటువంటి కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రకటించిన కార్యక్రమంలో విజయం సాధించగలుగుతామని తెలిపారు. అలాగే గ్రామాల్లోని ప్రజలు కూడా ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా, ఇంటి పరిసర ప్రాంతాల్లో నీటి కుంటలు నిలవ లేకుండా చూసుకుని ఎవరికి వారు తమ అరోగ్యాలను రక్షించుకోవాలని అలాగే పంచాయతీ వారికి ప్రజలు సహకరించాలని మండల వ్యాప్తంగా గ్రామ ప్రజలను కోరుతున్నామని అన్నారు.

# అప్పుడు ఒకలా.. ఇప్పుడు మరోలా



ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌కు ముందు టీమిండియా హెడ్ కోచ్ గౌతం గంభీర్, కొత్త కెప్టెన్ శుబ్‌మన్ గిల్‌పై పెద్ద పెట్టున విమర్శలు వచ్చాయి. సుదీర్ఘ ఫార్మాట్‌కు గంభీర్ కోచ్‌గా పనికిరాడని.. అతడి కోచింగ్‌లో టెస్టుల్లో అపజయాలే తప్ప సాధించిందేమీ లేదనే కామెంట్స్ వినిపించాయి. యువ సారథి శుబ్‌మన్ గిల్ టీమ్‌ను సమర్థంగా నడిపించలేడని.. అతడి స్థానంలో మరో సీనియర్ ఆటగాడికి కెప్టెన్సీ ఇవ్వాలనే డిమాండ్స్ వచ్చాయి. అయితే వీటన్నింటికీ ఒకే ఒక్క మ్యాచ్‌తో సాలిడ్ ఆన్సర్స్ దొరికాయి. ఒక్క విజయంతో విమర్శించిన నోళ్లు అన్నీ మూగనుకుపోయాయి. రెండింటా తిరుగులేదు..రెండో టెస్ట్‌లో కెప్టెన్ గిల్ చెలరేగి ఆడాడు. తొలి ఇన్నింగ్స్‌లో 269 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో 161 పరుగుల ధనాధన్ నాక్స్‌తో అదరగొట్టాడు. ఓవర్సీస్‌లో పరుగులు చేయలేడనే అపవాదుకు రెండు టెస్టులతో స్ట్రాంగ్ రిప్లయ్ ఇచ్చాడు గిల్. అలాగే కెప్టెన్సీ ఒత్తిడిని బ్యాటింగ్‌లో చూపించనని పెర్ఫార్మెన్స్ ద్వారా క్లియర్ స్టేట్‌మెంట్ ఇచ్చేశాడు. బౌలర్లకు ఎప్పటికప్పుడు సూచనలు ఇస్తూ, వారికి నచ్చినట్లు ఫీల్డింగ్ సెట్ చేస్తూ కావాల్సిన ఫలితం రాబట్టాడు. తద్వారా కెప్టెన్‌గానూ తనకు తిరుగులేదని అతడు నిరూపించుకున్నాడు.పక్కా ప్లానింగ్‌తో..గంభీర్ కూడా కోచింగ్‌లో తాను తక్కువ కాదని.. ఇతర ఫార్మాట్లలాగే టెస్టుల్లోనూ తాను సక్సెస్ అవుతానని చెప్పకనే చెప్పేశాడు. కెప్టెన్ గిల్‌తో కలసి అతడు పన్నిన వ్యూహాలు అన్నీ విజయవంతం అయ్యాయి. ప్లేయింగ్ ఎలెవన్ ఎంపిక దగ్గర నుంచి బౌలింగ్ చేంజెస్, ఫీల్డింగ్ పొజిషన్స్, బ్యాటింగ్ ఆర్డర్.. ఇలా ప్రతి దాంట్లో గిల్‌తో కలసి అతడు చేసిన ప్లానింగ్, ఎగ్జిక్యూషన్ అన్నీ అదిరిపోయాయి. దీంతో ఇన్నాళ్లూ వీళ్లను తిట్టిన విమర్శకులు ఇప్పుడు ఎటు పోయారని నెటిజన్స్ ప్రశ్నిస్తున్నారు. ఓడినప్పుడు తిట్టారని.. ఇప్పుడు గెలిచారు కాబట్టి ప్రశంసించాల్సిందేనని కామెంట్స్ చేస్తున్నారు.

# మళ్లీ పెరగనున్న రీఛార్జ్ ధరలు ఈసారి ఎంతో తెలుసా

మొబైల్ యూజర్లకు మళ్లీ షాకింగ్ న్యూస్. ఈ ఏడాది చివరి నాటికి మొబైల్ రీఛార్జ్ ధరలు 10 నుంచి 12 శాతం పెరిగే అవకాశం ఉందని నివేదికలు చెబుతున్నాయి. గత జులై 2024లో ఇప్పటికే టెలికాం కంపెనీలు ధరలను 11 నుంచి 23 శాతం వరకు పెంచాయి. ఇప్పుడు మరోసారి రీఛార్జ్ ప్లాన్‌ల ధరలు పెంచే అవకాశం ఉందని తెలుస్తోంది. దీంతో రీఛార్జ్ ప్లాన్స్ మరింత ఖరీదైనవిగా మారనున్నాయి. అయితే, ఈసారి కంపెనీలు కొత్త విధానాన్ని అనుసరించనున్నట్లు సమాచారం. మధ్య స్థాయి, ఖరీదైన రీఛార్జ్ ప్లాన్‌లను ఎంచుకునే వినియోగదారులపై ఈ ధరల పెంపు ఎక్కువగా ఉంటుందని తెలిసింది.మళ్లీ పెంపు ఎందుకుభారతీ ఎయిర్‌టెల్, రిలయన్స్ జియో, వొడాఫోన్ ఐడియా వంటి ప్రముఖ టెలికాం సంస్థలు ఈ ధరల పెంపును అమలు చేయనున్నాయని ఓ నివేదిక తెలిపింది. గత ధరల పెంపు తర్వాత కేవలం 18 నెలల్లోనే మరోసారి ధరలు పెరగడం వినియోగదారులకు నిజంగా ఆందోళన కలిగించే విషయమని చెప్పవచ్చు. అయితే, ఈ ధరల పెంపునకు ప్రధాన కారణం మే నెలలో యాక్టివ్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య గణనీయంగా పెరగడమని అంటున్నారు. దీంతో భారత టెలికాం రంగంలో మొత్తం యాక్టివ్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య 108 కోట్లకు చేరింది. వీరి అవసరాలకు సంబంధించి సెకండరీ సిమ్‌లు మళ్లీ వినియోగంలోకి రావడం కూడా ఒక కారణమని చెబుతున్నారు




.తక్కువ ధర ప్లాన్స్ మాత్రం..తక్కువ ప్లాన్‌ల ధరలను పెంచితే, వినియోగదారులు ఇతర టెలికాం కంపెనీలకు మారే అవకాశం ఉందని కంపెనీలు భావిస్తున్నాయి. అందుకే, తక్కువ ధరల ప్లాన్‌లను అలాగే ఉంచి, ఎక్కువ ధరల ప్లాన్‌ల ధరలను పెంచాలని చూస్తున్నాయి. ఈ ధరల పెంపు విధానంలో కంపెనీలు డేటా వినియోగం, డేటా స్పీడ్, ఎక్కువ డేటా వినియోగం ఆధారంగా వినియోగదారులను విభజించే అవకాశం ఉందని సమాచారం. లాభాలను పెంచుకోవడానికి..ఈ విధానం ద్వారా కంపెనీలు తమ వినియోగదారులను ఇతర నెట్‌వర్క్‌లకు కోల్పోకుండా, ఆదాయాన్ని పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. మొత్తంగా ఈ ధరల పెంపు మాత్రం వినియోగదారులకు అదనపు భారం కావొచ్చు. అయినప్పటికీ టెలికాం కంపెనీలు తమ వ్యాపార లాభాలను పెంచుకో వడానికి ఈ నిర్ణయం తీసుకుంటున్నాయి. ఈ మార్పులు ఎలా అమలవుతాయి. వినియోగ దారులు దీనిని ఎలా స్వీకరిస్తారనేది చూడాలి మరి.

# ముంబైకి టాటా. దేశవాళీలో కొత్త జట్టుతో చేరిన షా



భారత క్రికెటర్ పృథ్వీ షా ఈసారి దేశవాళీ క్రికెట్‌లో కొత్త జట్టుకు ఆడనున్నాడు. ఈమధ్యే నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ అందుకున్న షా ముంబైతో సుదీర్ఘ అనుబంధాన్ని తెంచుకున్న షా సోమవారం మహారాష్ట్ర టీమ్‌లో చేరాడు. షా రాకను స్వాగతించిన మహారాష్ట్ర క్రికెట్ సంఘం ఎక్స్‌లో ఒక పోస్ట్ పెట్టింది. ఈ చిచ్చర పిడుగుకు 100 నంబర్ జెర్సీని కేటాయించింది ఎంసీఏ. ఫస్ట్ క్లాస్‌లో, ఐపీఎల్‌లో షా అనుభవం తమ జట్టుకు ఎంతో ఉపకరిస్తుందని ఎంసీఏ అధ్యక్షుడు రోహిత్ పవార్ వెల్లడించాడు. త్వరలో ఆరంభం కానున్న దులీప్ ట్రోఫీ, రంజీ ట్రోఫీలో మహారాష్ట్ర తరఫున షా బరిలోకి దిగనున్నాడు. రుతురాజ్ గైక్వాడ్ సారథ్యంలో చెలరేగి ఆడేందుకు సిద్ధమవుతున్నాడీ హిట్టర్.దేశవాళీలో తన ఆటకు సానబెట్టుకోవడంలో ఎంతో సాయపడిన ముంబై జట్టుకు షా కృతజ్ఞతలు తెలిపాడు. 'గత ఏడాది కాలంగా ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొన్నా. ప్రస్తుతం నా కెరియర్ దృష్ట్యా మహారాష్ట్ర జట్టుతో చేరడం నిజంగా నాకు ఎంతో ఉపయోగపడుతుందని భావిస్తున్నా. క్రికెటర్‌గా నేను మరింత మెరుగవుతాననే నమ్మకం ఉంది. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో నాకు పలు అవకాశాలు కల్పించిన ముంబై క్రికెట్ సంఘానికి ధన్యవాదాలు' అని షా తెలిపాడు .క్రమశిక్షణ కొరవడడంతో. .దేశవాళీలో రికార్డు స్కోర్లతో అలరించిన షా అంతర్జాతీయంగా రాణించలేకపోయాడు. 58 ఫస్ట్ క్లాస్ మ్యాచుల్లో 4,556 రన్స్ కొట్టిన ఈ డాషింగ్ బ్యాటర్ భవిష్యత్ స్టార్‌గా ఎదుగుతాడనుకుంటే ఫిట్‌నెస్ లేమితో, క్రమశిక్షణ కొరవడడంతో జట్టులో చోటు కోల్పోయాడు. దేశవాళీలో గొప్ప ప్రదర్శనతో పునరాగమనం చేయాలనుకున్నా సాధ్యం కాలేదు. పదిహేడో సీజన్ ఐపీఎల్‌లో దారుణంగా విఫలమైన అతడు పలుమార్లు వివాదాల్లో నిలిచాడు. ఇషాన్ కిషన్, శుభ్‌మన్ గిల్, యశస్వీ జైస్వాల్ ఓపెనర్లుగా అవతరించడంతో షాకు దారులు మూసుకుపోయాయి. పైగా ఫామ్ కూడా లేకపోవడంతో సెలెక్టర్లు అతడిని పక్కన పెట్టేశారు. నిరుడు ఫిట్‌నెస్ సమస్యతో అతడు ముంబై తరఫున రంజీ ట్రోఫీలో ఆడలేకపోయాడు. దాంతో, తన కెరీర్ ప్రశ్నార్థకం అవుతుందని గ్రహించిన షా.. దేశవాళీలో కొత్త జట్టుకు ఆడాలని నిర్ణయించుకున్నాడు. ఇదే విషయాన్ని ముంబై క్రికెట్ అసోసియేషన్‌కు విన్నవిస్తూ ఎన్‌ఓసీ ఇవ్వాల్సిందిగా కోరాడు. జూన్ నెలాఖర్లో షాకు ఎన్‌వోసీ వచ్చింది. ఇంకేమాత్రం ఆలస్యం చేయకుండా మహారాష్ట్ర జట్టుతో కలిశాడు షా.

# ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు




దేశీయ స్టాక్ మార్కెట్లు వారంలో తొలిరోజు ఫ్లాట్‌గా ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల ప్రభావం దేశీయ మార్కెట్లపై పడింది. అమెరికా వ్యతిరేక విధానాలకు మద్దతు తెలిపే ఏ దేశానికైనా అదనంగా పదిశాతం టారిఫ్ విధించనున్నట్లు ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. దాంతో రూపాయి విలువ పతనమైంది. సోమవారం డాలర్‌తో పోలిస్తే రూపాయి 47 పైసలు తగ్గి 85.86 వద్ద ముగిసింది. ఈ క్రమంలో మార్కెట్లు ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే బెంచ్ మార్క్ సూచీలు సోమవారం ఉదయం 83,398.08 స్వల్ప నష్టాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 83,262.23 పాయింట్ల కనిష్టానికి చేరిన సెన్సెక్స్.. అత్యధికంగా 83,516.82 పాయింట్లకు చేరింది.చివరకు 9.61 పాయింట్లు పెరిగి 83,442.50 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 0.30 పాయింట్లు పెరిగి 25,461.30 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు 1,617 షేర్లు లాభపడగా.. 2,294 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.27 శాతం, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 0.4 శాతం క్షీణించింది. ఎఫ్ఎంసీజీ ఇండెక్స్ 1.6శాతం పెరిగింది. ఆయిల్ అండ్ గ్యాస్ ఇండెక్స్ 0.4శాతం లాభపడింది. మీడియా ఇండెక్స్ ఒకశాతం, ఐటీ, మెటల్ ఇండెక్స్ 0.7శాతం తగ్గాయి. టెక్ మహీంద్రా, భారత్ ఎలక్ట్రానిక్స్, అల్ట్రాటెక్ సిమెంట్, ఓఎన్‌జీసీ, ఎటర్నల్ నష్టపోగా.. హెచ్‌యూఎల్, టాటా కన్స్యూమర్, నెస్లే ఇండియా, జియో ఫైనాన్షియల్, ఐషర్ మోటార్స్ లాభపడ్డాయి.

# ఏది నిజం.. క్రెడిట్ కార్డులపై ఈ అపోహలు వద్దు



నగదు అవసరాల్లో క్రెడిట్ కార్డులు కొంత వెసులుబాటును, మరికొంత సౌకర్యాన్నిస్తాయి. అయితే వీటిపై నెలకొన్న కొన్ని అపోహలు.. వినియోగదారులను తప్పుదోవ పట్టిస్తున్నాయి. ఫలితంగా అవి వారి ఆర్థిక సామర్థ్యాన్నీ దెబ్బతీస్తున్నాయి. నిజానికి డిజిటల్ ఫైనాన్స్ నానాటికీ విస్తృతంగా విస్తరిస్తున్న నేపథ్యంలో క్రెడిట్ కార్డులపై పేరుకుపోయిన అపోహలను తొలగించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. మరి నిపుణులు ఏం చెప్తున్నారు?మినిమం పేమెంట్స్‌పై క్రెడిట్ కార్డుపైనున్న బకాయిని పూర్తిగా చెల్లించకుండా మినిమం పేమెంట్స్ లేదా దానిపై వడ్డీలు చెల్లిస్తూపోతే క్రెడిట్ స్కోర్ పెరుగుతుందని చాలామంది అనుకుంటున్నారు. కానీ ఇది అపోహే. ప్రతి నెలా మీ బకాయిలను పూర్తిగా చెల్లించడమే మంచిది. అప్పుడే క్రెడిట్ స్కోర్ పెరగడానికి వీలుంటుంది. కాబట్టి నెలనెలా మీ పూర్తిస్థాయి బకాయి వాయిదాలను చెల్లిస్తూ వడ్డీ చార్జీలకు దూరంగా ఉండండి. దీనివల్ల రుణదాత (బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలు)లకు మీ ఆర్థిక క్రమశిక్షణ నచ్చుతుంది. అది అంతిమంగా మీ క్రెడిట్ స్కోర్ పురోగతికి దోహదపడగలదు.పాత కార్డులపై వాడని పాత క్రెడిట్ కార్డులను క్లోజ్ చేసుకోవాలన్నది మంచి ఆలోచనే. అయితే అది మీ క్రెడిట్ స్కోర్‌ని దెబ్బతీసే అవకాశమున్నది. ఎందుకంటే పాత కార్డులను తీసేస్తే మీకు అందుబాటులో ఉండే మొత్తం రుణ పరిమితి తగ్గిపోతుంది. కాబట్టి మీ పాత కార్డులనూ ఉంచుకోండి. ప్రధానంగా వార్షిక చార్జీలు లేకపోతే అస్సలు వాటిని వదులుకోవద్దు.ఒక్కటే కార్డు..అసలు ఒక్క క్రెడిట్ కార్డూ లేకపోవడం కంటే ఒకటైనా ఉండటం ఉత్తమం. అయితే ఒకటికి మించి క్రెడిట్ కార్డులు ఉండటం వల్ల మీ రుణ పరపతికి అవి అద్దం పడుతాయి. రివార్డు పాయింట్లు పెరిగి మీ క్రెడిట్ స్కోర్, అందుబాటులో ఉండే రుణ లభ్యత కూడా పెరుగుతుంది. కనుక రోజువారీ అవసరాలకు, ప్రయాణాలు లేదా రివార్డులకు, తక్కువ అధిక రుణాల కోసం ఇలా వేర్వేరు అవసరాలకు 2-3 క్రెడిట్ కార్డులను మెయింటేన్ చేయండి.రుణ అప్పుడే క్రెడిట్ స్కోర్ పెరగడానికి వీలుంటు భారంక్రెడిట్ కార్డులను దుర్వినియోగం చేస్తేనే రుణ భారం పెరుగుతుంది. నిజానికి సరిగ్గా వాడితే ఇవి శక్తివంతమైన ఆర్థిక సాధనాలే. వడ్డీరహిత రుణాలు, రివార్డులు తదితర ప్రయోజనాలను పొందవచ్చు.కొత్త కార్డులుక్రెడిట్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకోవడం వల్ల క్రెడిట్ స్కోర్ దెబ్బతింటుంది అన్నది కూడా పూర్తిగా నిజం కాదు. అయితే అతిగా క్రెడిట్ కార్డుల కోసం ఆరా తీయడం, దరఖాస్తులు చేసుకోవడం మాత్రం ఇబ్బందికరమే. కానీ ఏటా ఒకటి లేదా రెండు విచారణలు క్రెడిట్ కార్డుల కోసం చేయడం వల్ల క్రెడిట్ స్కోర్‌కు దీర్ఘకాలంలో వచ్చే ప్రమాదమేమీ లేదు. పైగా కొత్త కార్డుతో క్రెడిట్ స్కోర్ పెరిగేందుకే ఎక్కువగా అవకాశాలున్నాయి.డెబిట్ కార్డులే ఉత్తమం?క్రెడిట్ కార్డుల కంటే డెబిట్ కార్డులే ఉత్తమమన్న అభిప్రాయం చాలామందిలో ఉన్నది. అయితే మీ ఖాతాలో నగదు నిల్వలున్నప్పుడే డెబిట్ కార్డులకు విలువ. కానీ క్రెడిట్ కార్డులతో చేతిలో నగదు లేకున్నా.. కనీస అవసరాలను తీర్చుకునే వెసులుబాటు ఉంటుంది. షాపింగ్‌లు, ఇతర కొనుగోళ్లలో నగదు రాయితీలు, ప్రోత్సాహకాలనూ పొందవచ్చు. అయితే మితిమీరిన ఖర్చులు చేస్తే మాత్రం అప్పుల ఊబిలో కూరుకుపోవడం ఖాయం. కాబట్టి వివేకంతో వ్యవహరించాలి.

# బర్మింగ్‌హామ్ టెస్ట్‌లో భారీ ఓటమి.



బర్మింగ్‌హామ్ టెస్ట్‌లో ఇంగ్లండ్ ఘోర పరాజయం పాలైంది. 336 పరుగుల తేడాతో ఓటమిని చవిచూసింది. ఐదు టెస్టుల సిరీస్‌ను భారత్ 1-1తో సమం చేసింది. ఈ నెల 10 నుంచి మూడో టెస్ట్ జరుగనున్నది. తొలి టెస్ట్‌లో గెలిచిన ఇంగ్లండ్ జట్టు.. రెండోటెస్టులో ఎలాంటి మార్పులు చేయలేదు. ఘోర పరాజయంతో లార్డ్స్ వేదికగా జరిగే ఈ మ్యాచ్ కోసం ఆతిథ్య జట్టు కీలక మార్పులు చేసింది. రెండో టెస్టులో బౌలర్లు పెద్దగా రాణించకపోవడంతో టీమ్ మేనేజ్‌మెంట్ ఈ నిర్ణయం తీసుకున్నది. బ్రైడాన్ కార్స్, జోష్ టంగ్, క్రిస్ వోక్స్ త్రయం అద్భుతం చేయలేకపోయింది. ఈ క్రమంలో ప్లేయింగ్-11లో పేసర్ గస్ అట్కిన్సన్‌ను మూడో టెస్టుకు ఎంపిక చేసింది.ఇంగ్లండ్ జట్టు జోఫ్రా ఆర్చర్‌తో పాటు జామీ ఓవర్టన్‌కు ఛాన్స్ ఇచ్చే అవకాశం ఉన్నది. ఓవర్టన్, అట్కిన్సన్ బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్ చేసే సత్తా ఉన్నది. దాంతో జట్టు ప్రయోజనకరంగా ఉండనున్నది. లార్డ్స్ మైదానం ఫాస్ట్ బౌలర్లకు ఉపకరిస్తుంది. ఈ క్రమంలో షోయబ్ బషీర్ స్థానంలో అదనంగా ఫాస్ట్ బౌలర్‌ను ఆడించాలని భావించే అవకాశం ఉంది. ఈ పరిస్థితుల్లో క్రిస్ వోక్స్ లేదంటే కార్సేకు అవకాశం ఇవ్వొచ్చు. అదే సమయంలో ఓ బ్యాట్స్‌మన్‌కి విశ్రాంతి ఇస్తే.. జాకబ్ బెథెల్‌ను తుదిజట్టులోకి తీసుకునే అవకాశం ఉంది.బెథెల్ స్పిన్ బౌలింగ్ కూడా చేయగలడు. రెండోటెస్టులో ఐదురోజు వర్షం కారణంగా ఆట ఆలస్యంగా మొదలైంది. ఆ తర్వాత టీమిండియా ఫాస్ట్ బౌలర్ ఆకాశ్ దీప్ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. ఇంగ్లండ్‌ను 336 పరుగుల తేడాతో భారత్ ఓడించి చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. బర్మింగ్‌హామ్ టెస్టులో ఆకాశ్ 186 పరుగులు ఇచ్చి పది వికెట్ల కూల్చాడు. స్టార్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా గైర్హాజరీలో ఆకాశ్ దీప్ అద్భుత బౌలింగ్‌తో టీమిండియాకు విజయాన్ని అందించాడు. తొలి ఇన్నింగ్స్‌లో ఇన్నింగ్స్‌లో 88 పరుగులు ఇచ్చి నాలుగు వికెట్లు తీయగా.. ఇక రెండో ఇన్నింగ్స్‌లో 99 పరుగులు ఇచ్చి ఆరు వికెట్ల తీశాడు. 608 పరుగుల అసాధ్యమైన లక్ష్య చేధనలో ఆతిథ్య జట్టు 271 పరుగులకు ఆలౌట్ అయ్యింది.

# ఐసీసీ కొత్త సీఈవోగా సంజోగ్ గుప్తా నియామకం




దుబాయ్: అంతర్జాతీయ క్రికెట్ మండలి కొత్త సీఈవోగా మీడియా మొఘల్ సంజోగ్ గుప్తా(ను నియమించారు. చాలా సుదీర్ఘమైన రీతిలో రిక్రూట్మెంట్ ప్రక్రియ జరిగింది. మార్చిలో కొత్త సీఈవో రిక్రూట్మెంట్ ప్రాసెస్ మొదలైంది. జియోస్టార్‌లో స్పోర్ట్స్ అండ్ లైవ్ ఎక్స్‌పీరియన్సెస్ సీఈవోగా చేశారాయన. ఐసీసీ సీఈవోగా తక్షణమే గుప్తా బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుతం ఐసీసీ చైర్మెన్‌గా జేషా కొనసాగుతున్న విషయం తెలిసిందే. సీఈవో పోస్టు కోసం సుమారు 25 దేశాల నుంచి 2500 అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. చేశారు. క్రీడా పరిపాలనా సంఘాలు, సీనియర్ కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్‌లు కూడా ఐసీసీ సీఈవో పోస్టు కోసం పోటీపడ్డారు. అయితే నామినేషన్స్ కమిటీకి ప్రతిపాదిత పేర్లను ఫార్వర్డ్ చేశారు. ఆ కమిటీ గుప్తాను కొత్త సీఈవోగా ఎన్నుకున్నది. ఐసీసీ కమిటీలో డిప్యూటీ చైర్మెన్ ఇమ్రాన్ ఖవాజా, ఈసీబీ చైర్మెన్ రిచర్డ్ థాంప్సన్, ఎస్-ఎల్‌సీ ప్రెసిడెంట్ షమ్మి సిల్వా, బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా ఉన్నారు.కమిటీ ప్రతిపాదించిన పేరును చైర్మెన్ జేషా అప్రూవ్ చేశారు. ఆ తర్వాత ఐసీసీ బోర్డుకు చేరవేశారు. సీఈవోగా నియమితుడైన తర్వాత సంజోగ్ గుప్తా ప్రకటన రిలీజ్ చేశారు. క్రికెట్ అభివృద్ధికి సహకరించనున్నట్లు చెప్పారు. ఐసీసీ బోర్డు సభ్యులతో కలిసి పనిచేయనున్నట్లు వెల్లడించారు. జర్నలిస్టుగా గుప్తా తన కెరీర్‌ను మొదలు పెట్టాడు. 2010లో అతను స్టార్ ఇండియాలో చేరాడు. కాంటెంట్, ప్రోగ్రామింగ్, స్ట్రాటజీ అంశాల్లో ఆయన కీలకంగా వ్యవహరించారు. డిస్నీ, స్టార్ ఇండియా స్పోర్ట్స్ చీఫ్‌గా ఉన్నారు. జియోస్టార్ స్పోర్ట్స్ సీఈవోగా నవంబర్ 2024లో నియమితుడయ్యారు.

# అమ్మకాల ఒత్తిడికి అవకాశం

దేశీయ స్టాక్ మార్కెట్లు గత వారం మళ్లీ నష్టాల్లోకి జారుకున్నాయి. మదుపరులు లాభాల స్వీకరణకు పెద్దపీట వేశారు. ఆయా రంగాల షేర్లను దూరం పెడుతూ కొనుగోళ్లకు అంతగా ఆసక్తి కనబర్చలేదు. విదేశీ ఇన్వెస్టర్లు సైతం పెట్టుబడులను వెనక్కి తీసుకున్నారు. ఈ క్రమంలోనే అంతకుముందు వారం ముగింపుతో చూస్తే గత వారం బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 626.01 పాయింట్లు లేదా 0.74 శాతం కోల్పోయి 83,432.89 వద్ద నిలిచింది. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 176.80 పాయింట్లు లేదా 0.68 శాతం పడిపోయి 25,461 దగ్గర స్థిరపడింది. అయితే రుతు పవనాలు ఇంకా దేశవ్యాప్తంగా విస్తరించకపోవడంతో వ్యవసాయంపై గుబులు పట్టుకుంటున్నది.అలాగే పశ్చిమాసియాలో ఇజ్రాయెల్ దాడులు ఇప్పటికీ కొనసాగుతుండటం కొంత ఆందోళనకరంగానే ఉన్నదని చెప్పవచ్చు. దీంతో ఇన్వెస్టర్లు ఈ వారం అమ్మకాల ఒత్తిడిలోనే ఉండవచ్చన్న అంచనాలైతే ఉన్నాయి. ఇక ఎప్పట్లాగే డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ, గ్లోబల్ స్టాక్ మార్కెట్ల తీరుతెన్నులు, విదేశీ సంస్థాగతకొంత ఆందోళనకరంగానే ఉన్నదని చెప్పవచ్చు. దీంతో ఇన్వెస్టర్లు ఈ వారం అమ్మకాల ఒత్తిడిలోనే ఉండవచ్చన్న అంచనాలైతే ఉన్నాయ మదుపరుల (ఎఫ్ఐఐ) మార్కెట్లను నిర్దేశించనున్నాయి. అమ్మకాల ఒత్తిడి కనిపిస్తే నిఫ్టీకి 25,100 పాయింట్ల స్థాయి కీలకమైనద నుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 24,900 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. కానీ సూచీలు పరుగందుకుంటే ఈ వారం నిఫ్టీ 25,700-25,900 స్థాయికి వెళ్లవచ్చని కూడా చెప్తున్నారు.




Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861